# వైకాపా ఉన్మాద, పిరికిపంద పార్టీ : నర్రెడ్డి తులసిరెడ్డి



**వేంపల్లె మేజర్ న్యూస్:** వైకాపా ఒక ఉన్మాద, పిరికిపంద పార్టీ అని ఏపిసిసి మీడియా ఛైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి అన్నారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఏపిసిసి అధ్యక్షురాలు షర్మిలారెడ్డి కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యాలపై, రాష్ట్ర సమస్యలపై నిర్మాణాత్మక విమర్శలు చేస్తుంటే వైకాపా నేతలు వీటికి చెప్పకుండా షర్మిలారెడ్డి మీద వ్యక్తిగత విమర్శలు చేయడం శోచనీయమన్నారు. పరోక్షంగా షర్మిలమ్మ తల్లి విజయమ్మపై కూడా విమర్శలు చేస్తున్నారన్నారు. తల్లిని, చెల్లిని వైకాపాకు చెందిన కొందరు ఉన్మాదులు జుగుప్సాకరంగా, అసభ్యకరంగా విమర్శిస్తుంటే ముఖ్యమంత్రి జగన్ నిమ్మకు నీరెత్తినట్లు ఉండటం గర్హనీయమన్నారు. జగన్ కు తెలియకుండా జరిగింటే వారిపై కేసులు పెట్టి చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు. తెలిసుంటే అమానవీయమన్నారు. వైకాపాకు వినాశకాలం దాపురించిందని,

మిగతా 2లో


సూర్య దినపత్రిక

17 వ వసంతంలోకి

వైయస్సార్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా

సోమవారం 5 ఫిబ్రవరి 2024 : పేజీలు 9


## నిరుద్యోగ యువతను దగా చేసిన జగన్



4

## పేదవారి ఇళ్లను కూలుస్తున్న అధికారులు



## రానున్న ఎన్నికలలో వైసిపికి ఓటమి తప్పదు - భూపేష్ రెడ్డి



8

# పేదల సంక్షేమ సారథి సిఎం జగన్

- కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి
- వందలాది కుటుంబాలు టిడిపి నుంచి వైఎస్సార్‌సీపీలో చేరిక
- సిఎం అమలు చేస్తున్న పథకాలు దేశానికి ఆదర్శం

**వేంపల్లె మేజర్ న్యూస్:** పేదల పక్షాన నిలబడి వారి సంక్షేమాభివృద్ధికీ కృషి చేస్తున్న సారథి సిఎం జగన్ అని కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి అన్నారు. ఆదివారం స్థానిక ఎస్సీ కాలనీ, రాజీవ్ నగర్ కాలనీకి చెందిన వందలాది కుటుంబాలు జడ్పీటీసీ ఎమ్.రవికుమార్ రెడ్డి, మండల కన్వీనర్ కె.చంద్రఓబుల్ రెడ్డి, జేసిఎస్ కన్వీనర్ ఆర్.శ్రీనివాసులు, ఎంపిపి ఎన్.లక్ష్మిగాయిత్రీల సమక్షంలో ఎస్సీ మండల కన్వీనర్ ఎన్. జయరాములు, వార్డు సభ్యుడు షామీర్ ఆధ్వర్యంలో టిడిపి నుంచి వైఎస్సార్‌సీపీలో చేరారు. కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి, పార్టీ కండువా కప్పి వారిని పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆ కుటుంబాలు మాట్లాడుతూ గతటిడిపి ప్రభుత్వంలో అనేక హామీలను ప్రకటించి వాటి అమలును విస్మరించారని, వైకాపా ప్రభుత్వం వచ్చాక మేనిఫెస్టోలో చెప్పిన హామీలే కాకుండా చెప్పని అనేక హామీలను సిఎం జగన్ పారదర్శకంగా అమలు చేస్తున్నారన్నారు. అలాగే రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులమై పార్టీలో చేరినట్లు తెలిపారు. అనంతరం ఎంపి అవినాష్ మాట్లాడుతూ పేద, మధ్య, అట్టడుగు వర్గాల అభ్యున్నతి కోసం సిఎం జగన్ నిరంతరం కృషి చేస్తున్నాం న్నారు. గత పాలక ప్రభుత్వాలు పేదల సంక్షేమ పట్ల నిర్లక్ష్యం వహించి..వారిని అట్టడుగు స్థాయికి దిగజార్చాయని, కానీ వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ఏర్పడ్డాక చిత్తశుద్ధితో వారి సంక్షేమాభివృద్ధికీ శ్రీకారం చుట్టిందన్నారు. వివిధ కార్పొరేషన్ల ద్వారా ఆర్థిక బలోపేతానికి కృషి చేసిందన్నారు. ప్రతి పేదవాడికి సొంతింటి కలను సాకారం చేసేందుకు అర్హులందరికీ ఇళ్లు మంజూరుచేసి, వాటి నిర్మాణానికి నిధులు మంజూరు చేసిందన్నారు. అమ్మఒడి పథకం ద్వారా ప్రతి పేదవాడి కుటుంబం ఉన్నత చదువు చదివేందుకు అవకాశం కల్పించిందన్నారు. నాడు-నేడు పథకం ద్వారా



కార్పొరేట్ తరహా పాఠశాలలు మెరుగుపడ్డాయని..మౌలిక సదుపాయాలు, డిజిటల్ లైబ్రరీ, ఇంగ్లీషు మీడియం, బైజూస్ ట్యాబులు, జగనన్న విద్యాకానుక, గోరుముద్ద తదితర విద్య సంక్షేమ పథకాలతో విద్యకు మొదటి ప్రాధాన్యత కల్పించిందన్నారు. ప్రతి గ్రామీణ విద్యార్థి ఉన్నత చదువులు చదివేందుకు జూనియర్, డిగ్రీ కళాశాలలు ఏర్పాటు చేసిందన్నారు. వైద్యం కోసం దూరప్రాంతాలకు వెళ్లకుండా

మిగతా 2లో

# ఆర్యవైశ్యుల అభివృద్ధికి కృషి చేస్తా

-జిల్లా ఆర్యవైశ్య సంఘం నూతన అధ్యక్షుడు కొత్త రవికుమార్

-అభినందనలు తెలిపిన జిల్లా ఎంపీ అవినాష్ రెడ్డి



**పులివెందుల మేజర్ న్యూస్:** ఆర్యవైశ్యుల అభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని జిల్లా ఆర్యవైశ్య సంఘ నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన కొత్త రవికుమార్ పేర్కొన్నారు. పులివెందుల పట్టణ పరిధిలోని వాసవి ఫంక్షన్ హాల్ నందు ఆదివారం ఆర్యవైశ్య సంఘ అధ్యక్షుడు కొత్త రవి ప్రమాణ స్వీకారం నిర్వహించగా ముఖ్యఅతిథిగా జిల్లా ఎంపీ అవినాష్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపీ అవినాష్‌రెడ్డి మాట్లాడుతూ ఆర్యవైశ్య అభివృద్ధికి, వారి ఎదుర్కొంటున్నటువంటి సమస్యల పరిష్కారానికి ముందుంటానని పులివెందులలో

మిగతా 2లో

# అపరిశుభ్రతకు నిలయం ఎంపీడీవో కార్యాలయం

**చిట్వేలి మేజర్ న్యూస్:** అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయ లోపలిభాగం అపరిశుభ్రత ఏస్థాయిలో ఉందో ప్రత్యక్షంగా చూడవచ్చు మండలంలో పరిశుభ్రతకు చర్యలు తీసుకోవలసిన అధికారులు ఉన్న ఈ ప్రదేశం లోపలభాగం ఈ విధంగా ఉంటే కార్యాలయంలో ఉన్నటువంటి అధికారులు ఏస్థాయిలో పరిశుభ్రతకు ప్రాముఖ్యం ఇస్తారో అర్థం చేసుకోవచ్చు ఎంపీడీవో కార్యాలయ అధికారులపై వారి చర్యలపై తీవ్రస్థాయిలో విమర్శలు వస్తున్నాయి గ్రామ సచివాలయాల్లో సమాచార హక్కు చట్టం బోర్డులు ఏర్పాటు చేయవలసిన అవసరం ఉన్నప్పటికీ ఎక్కువ భాగం సచివాలయాలలో ఆ బోర్డులు కనపడకపోవడం మండల అధికారులు వివరణ అడిగితే కచ్చితంగా వాటి ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని తెలియజేయడం జరుగుతుంది పక్కనే ఉన్న తాసిల్దార్ కార్యాలయ

మిగతా 2లో



# వైయస్సార్సీపి పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేసిన ఎంపిటిసి



**పోరుమామిళ్ల మేజర్ న్యూస్:** పోరుమామిళ్ల మండలం రంగసముద్రం పంచాయతీకి చెందిన రంగసముద్రం 1 ఎంపిటిసి కల్వకురి రమణ వైఎస్ఆర్సిపి పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన సొంత పనుల విషయమై వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి తగిన న్యాయం చేయడం లేదని భావించి వైయస్సార్ రాష్ట్ర విద్యార్థి విభాగపు ప్రధాన కార్యదర్శి పదవికి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నట్లు ఎంపిటిసి రమణ విలేకరుల సమావేశంలో తెలిపారు.

# పోలీస్ డిపార్ట్మెంట్‌కి కొత్త బొలెరో వాహనం



**వేముల మేజర్ న్యూస్:** వేముల మండలం లోని తుమ్మల పల్లి వద్ద ఉన్నటువంటి యురోనియం ప్రాజెక్ట్ పరిధిలోని ఎస్ఎంఎస్ కంపెనీ ఆర్థిక సౌజన్యంతో ఆదివారం ఉదయం పోలీస్ డిపార్ట్మెంట్ (ఆర్కేవ్యాలీ సీఐకి)13 లక్షల రూపాయలు తో కొత్త బొలెరో వాహనం ను కడప పార్లమెంట్ సభ్యులు వైఎస్ అవినాష్ రెడ్డి చేతుల మీదుగా ఎస్ఎంఎస్ కంపెనీ సివిఓ ఖలీల్ సౌదాగర్ అందజేశారు.కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి,పాడ ఓఎస్డీ అనిల్ కుమార్ రెడ్డి ఆదేశాలతో పోలీస్ డిపార్ట్మెంట్ (ఆర్కే వ్యాలీ సీఐకి) కొత్త బొలెరో వాహనంను ఎస్ఎంఎస్ కంపెనీ అధ్వర్యంలో అందజేసినట్లు ఎస్ఎంఎస్ కంపెనీ సివిఓ ఖలీల్ సౌదాగర్ పేర్కొన్నారు.గతంలో ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి ఆదేశాలతో సిఎస్ఆర్ నిధులతో అనేక అభివృద్ధి పనులు చేపట్టాం అని అలాగే రాబోయే కాలంలో మరిఇన్ని మంచి కార్యక్రమాలు చేస్తాం అని అన్నారు.పోలీస్ డిపార్ట్మెంట్ (ఆర్కే వ్యాలీ సీఐకి) కొత్త వాహనం అందజేసిన కార్యక్రమంలో వైఎస్ అభిషేక్ రెడ్డి,వేముల మండలం మాజీ వైస్ ఎంపీపీ మండల పరిశీలకులు లింగాల రామలింగ రెడ్డి,మార్కెట్ యార్డ్ ఛైర్మెన్ గోటూరు చిన్నప్ప ఉన్నారు.

# విద్యార్థుల భవిష్యత్తుకు దిక్సూచి కెరీర్ గైడెన్స్ పుస్తకం



**కలసపాడు మేజర్ న్యూస్ :** కలసపాడు మండలం లోని పెండ్లి మరి దగ్గర ఉన్న కస్తూరి గాంధీ పాఠశాల పదో తరగతి విద్యార్థుల భవిష్యత్తుకు కెరీర్ గైడెన్స్ పుస్తకము దిక్సూచి లాగా ఉపయోగప డుతుందని వివేకానంద ఫౌండేషన్ సంస్థ వ్యవస్థాపకులు పాపిజెన్ని రామకృష్ణారెడ్డి పేర్కొన్నా రు. ఆదివారం మండల పరిధిలోని పెండ్లిమర్రి గ్రామం వద్ద ఉన్న కస్తూర్బా గాంధీ పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు కెరీర్ గైడెన్స్ పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ పదో తరగతి పూర్తయిన తర్వాత విద్యార్థులు ఎలాంటి కోర్సుల్లో చేరాలి, ఎలాంటి విద్య ఉద్యోగ అవకాశాలు ఉంటాయి అనే అంశాల మీద అవగాహన కలిగి ఉండాలన్నారు. విద్యార్థులు తమ ఆసక్తితో పాటు సామర్థ్యాన్ని గుర్తెరిగి తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల మార్గనిర్దేశనంలో కోర్సులు ఎంచుకుంటే భవిష్యత్తు బంగారు బాట అవుతుందని విద్యార్థినులకు సూచించారు. పదో తరగతి జీవితానికి తొలిమెట్టు వంటిదని, అన్ని పై చదువులకు, ఉద్యోగాలకు ఈ మార్కులను కొలమానంగా తీసుకుంటారని పేర్కొన్నారు. విద్యార్థి దశ చాలా ముఖ్యమైనదని, సమయాన్ని వృధా చేసుకోకుండా శ్రద్ధగా చదువుకోవాలని సూచించారు. ప్రణాళిక బద్ధంగా చదువుకుని ఉన్నత లక్ష్యాలను సాధించాలన్నారు. అనంతరం పదో తరగతి చదువుతున్న 37 మంది బాలికలకు కెరీర్ గైడెన్స్ పుస్తకాలను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు కె. ప్రభావతి, సిబ్బంది బాలికలు పాల్గొన్నారు.

# నేడు కలెక్టరేట్లో "జగనన్నకు చెబుదాం - స్పందన" కార్యక్రమం

## -జిల్లా కలెక్టర్ అభిషిక్త్ కిషోర్



**అన్నమయ్య బ్యూరో, మేజర్ న్యూస్:** ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించి వాటిని పరిష్కరించేందుకు ఈ నెల 05న సోమవారం ఉదయం 10.00గం.ల నుండి "జగనన్నకు చెబుదాం - స్పందన" అర్జీల స్వీకరణ కార్యక్రమాన్ని రాయచోటి అన్నమయ్య జిల్లా కేంద్రంతో పాటు గ్రామ, మండల, డివిజన్ స్థాయిలో కూడా యధావిధిగా నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ అభిషిక్త్ కిషోర్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్జీదారులు తమ విజ్ఞప్తులను సంబంధిత గ్రామ, మండల, డివిజన్లలో అధికారులకు ఇవ్వాలని ఆయన సూచించారు. ముఖ్యంగా.. మండల, డివిజన్ స్థాయిలో సమస్యలు పరిష్కారం కాని అర్జీదారులే జిల్లా కేంద్రంలో జరిగే స్పందనకు రాగలరని తెలిపారు. అలాగే స్పందన కార్యక్రమం ప్రారంభానికి ముందు సోమవారం ఉదయం 9.45 గంటలకు అధికారులతో స్పందన పెండింగ్ దరఖాస్తులపై సమీక్ష సమావేశం నిర్వహిస్తామన్నారు. స్పందనకు సంబంధించి ఎస్ఎల్ఎ పరిధి దాటిన దరఖాస్తులు అన్నింటిని వెంటనే పరిష్కరించి పూర్తి సమాచారంతో సమావేశానికి హాజరుకావాలని అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. అలాగే స్థిరమైన అభివృద్ధి లక్ష్యాలపై కూడా సమీక్షిస్తామన్నారు. అధికారులతో సహా స్పందనలో పాల్గొనే ప్రతి ఒక్కరూ కొవిడ్ ప్రోటోకాల్ తప్పనిసరిగా పాటించాలని జిల్లా కలెక్టర్ ఓ ప్రకటనలో తెలిపారు.

# ఆర్యవైశ్యుల అభివృద్ధికి కృషి చేస్తా





**(మొదటి పేజీ తరువాయి)** వైకాపా పార్టీకి ఆర్యవైశ్యుల అండదండలు కలవని అదేవిధంగా రానున్న కాలంలో కూడా జగనన్నను మరోసారి ముఖ్యమంత్రి స్థానంలో నిలిచేందుకు ఆర్యవైశ్యులు తమ సహాయ సహకారాలు అందించాలని, ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైనటువంటి అధ్యక్షునికి మరియు కార్యవర్గ సభ్యులకు శు భాకాంక్షలు తెలియజేశారు. ఆర్యవైశ్య నూతన జిల్లా అధ్యక్షుడు రవికుమార్ మాట్లాడుతూ ఆర్యవైశ్యంగా అధ్యక్షుడిగా ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్క ఆర్య సోదర సోదరీమణులకు పేరుపేరునా ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ అభివృద్ధికి తోడ్పాటు అందించడంలో ధనవంతు సహాయ సహకారాలు అందించేందుకు ముందడుగు వేస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి ఏపీ సివిల్ సప్లై డైరెక్టర్ గంగాధర్ రెడ్డి, వైకాపా నాయకులు కరుణాకర్ , కౌన్సిలర్ కోడి రమణ, జే సి ఎస్ ఇంచార్జ్ పార్నపల్లి కిషోర్, లక్ష్మి భార్గవి, రాజేశ్వరి, గుల్జార్ బేగం, ప్రధాన కార్యదర్శి మిట్ట వెంకట శ్రీహరి, కోశాధికారి గంగాధర్, కరుణాకర్ మరియు ఆయా జిల్లా మరియు తాలూకా ఆర్యవైశ్య అధ్యక్షులు, ఆర్యవైశ్య సంఘ అనుబంధ సంస్థ సభ్యులు పాల్గొన్నారు



# పేదల సంక్షేమ సారథి సిఎం జగన్

**(మొదటి పేజీ తరువాయి)**సమీప గ్రామాల్లోనే వైద్య సేవలు అందేలా వైఎస్ఆర్ హెల్త్ క్లీనిక్ ఏర్పాటు చేసిందన్నారు. అలాగే ఆడుదాం-ఆంధ్ర క్రీడలతో గ్రామీణ ప్రాంతాల్లోని క్రీడాకారులను గుర్తించి వారిలో దాగి ఉన్న క్రీడా నైపుణ్యాన్ని వెలికితీసేందుకు కృషి చేసిందన్నారు. ఇవే కాకుండా ఆసరా, చేయూత, డ్వాక్రా రుణాలు, సున్నావడ్డీ, చేదోడు, పాలవెల్లువ వివిధ సంక్షేమ పథకాలు అమలు చేస్తూ ప్రతి పేదవాడి కళ్ళల్లో ఆనందం చూడటమే లక్ష్యంగా పాలన అందిస్తున్నట్లు వివరించారు. మనందరం సిఎం జగన్ ను ఆశీర్వదించి తిరిగి ముఖ్యమంత్రిగా చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

**ములకలచెరువు,మేజర్ న్యూస్:** ములకలచెరువు మండలం, సెంట్రల్ స్కూల్ పంచాయతీ, నల్లచెరువుపల్లికి చెందిన నరేందర్ రెడ్డి (25) వ్యవసాయం చేసుకుంటే జీవనం సాగిస్తున్నాడు. సెంట్రల్ స్కూల్ నుంచి ఇంటికి వెళుతుండగా మార్గ మధ్యలో మోరవపల్లి వద్ద ద్విచక్రర వాహనంను గుర్తు తెలియని వాహనం ఢీకోంది.ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన బాధితున్ని 108లో మదనపల్లి జిల్లా ఆస్పత్రికి తరలిస్తుండగా మృతి చెందాడు. ఘటనపై ఎస్సై సిటీ స్వామి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు తెలిపారు.

# అపరిశుభ్రతకు నిలయం ఎంపీడీవో కార్యాలయం

**(మొదటి పేజీ తరువాయి)**ఆవరణం రాత్రిపూట మందుబాబులకు నిలయంగా మారితే అక్కడ పనిచేసే అధికారులు కనీసం కార్యాలయ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవలసిన విషయాన్ని మరిచిపోవడం బాధాకరమని మండల ప్రజలు చర్చించుకుంటున్నారు ఇటీవల కురిసిన వర్షాలలో చిట్వేలి చెర్లోపల్లి లాంటి కొన్ని పంచాయతీల మినహా ఎక్కువ భాగం పంచాయతీలలో పరిశుభ్రతపై తీసుకోవలసిన కనీస చర్యలు కూడా తీసుకోవడం లేదని బ్లీచింగ్ చల్లడం స్ప్రే చేయడము లాంటివి పూర్తిగా మండలంలో మర్చిపోయినట్లు ఉందని ప్రజలు చర్చించుకుంటున్నారు తమ కార్యాలయ లోపలి భాగంలోనే ఈ విధంగా ఉంటే వారి పరిశు భ్రత పట్ల ఏ స్థాయిలో పనిచేస్తున్నారో అర్థమవుతుందని ప్రజలు చర్చించుకుంటున్నారు

# వైకాపా ఉన్మాద, పిరికిపంద పార్టీ

**(మొదటి పేజీ తరువాయి)**అందుకే షర్మిలపై వ్యక్తిగత విమర్శలు చేస్తుందని, సెల్ఫ్ గోల్ కొట్టుకుంటుందన్నారు. నేను 124 సార్లు బటన్ నొక్కినానని, మీరు కూడా రెండు సార్లు బటన్ నోక్కండని అని జగన్ ప్రజలను అడగడం విడ్డూరమన్నారు.15 మంది అధికార రాష్ట్ర ప్రతినిధులను డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి ప్రకటించారు. అలాగే అధికార ప్రతినిధులందరినీ తులసిరెడ్డి అభినందించారు. పార్టీ పటిష్టతకు అంకితభావంతో కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ధృవకుమార్ రెడ్డి, రామకృష్ణ, నరసింహారెడ్డి, అమర్నాథరెడ్డి, ఉత్తన్న, బాబు, సుబ్బరాయుడు, శివ, రవి, వినయ్, బద్రీ, రాఘవయ్య, వెంకటేష్, మహబూబ్ బాషా తదితర కాంగ్రెస్ శ్రేణులు పాల్గొన్నారు.

# వడ్డే ఓబన్న విగ్రహ ఆవిష్కరణకు తరలిరండి

**చిట్వేలి మేజర్ న్యూస్:** అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలం కోడూరు నియోజక వర్గంలోని వడ్డే కులస్తులు ఉన్నటువంటి ప్రతి ఒక్కరూ తమ కులములో ఉన్న గొప్ప యోధుడు స్వాతంత్ర సమరయోధుడిగా కీర్తించబడ్డ ఉయ్యాలవాడ నరసింహారెడ్డికి సైన్యాధ్యక్షుడిగా వడ్డీ ఓబన్న బ్రిటీష్ వారి పాలిట సింహస్వప్నమై మీరు మా దేశంలో ఉండడానికి వీలులేదని చీల్చి చెండాడిన గొప్ప యోధుడు. అలాంటి గొప్ప యోధుని మరిచిపోవడం చాలా దారుణమని వడ్డెర సోదరులు వారి అభిప్రాయాన్ని తెలియజేశా రు. కాబట్టి కోడూరు నియోజకవర్గంలో గవర్నమెంట్ హాస్పిటల్ ఎదురుగా ఫిబ్రవరి 15వ తేదీన ఉదయం 9 గంటలకు విగ్రహ ఆవిష్కరణ ఉంటుందని ఖచ్చితంగా వడ్డెర సోదరులు అందరూ విగ్రహ ఆవిష్కరణలో పాల్గొని విజయవంతం చేయవలసిందిగా వారు కోరారు. ఆయన 1807 జనవరి 11వ తేదీన జన్మించడం జరిగింది. 1846వ సంవత్సరంలోనే ఆయన బ్రిటిష్ వారిపై వీరోచితంగా పోరాడుతూ మరణించడం జరిగింది కేవలం 43 సంవత్సరాల వయ సులో వీరమరణం చెంది స్వాతంత్ర సమర యోధుల జాబితాలో ఆయన చోటు సంపాదించుకున్నాడు విగ్రహావిష్కరణ చేసి ఆయనకు ఘన నివాళి అర్పించడం జరుగుతుందని వారు తెలియజేశారు. వడ్డెర కులంలోని కొంతమంది ముఖ్య నాయకులు అన్ని వడ్డెర కులస్తులు ఉన్న గ్రామాలను పర్యటించి వారిలో చైతన్యం తీసుకువచ్చి వడ్డెర ఓబన్నవిగ్రహాన్ని నెలకొల్పి భావితరాలకు మనం తెలియజేయవలసిన ఆవశ్యకత ఉందని చైతన్య పరుస్తూ ప్రతి ఒక్కరూ విగ్రహ ఆవిష్కరణలో పాల్గొనాలని తెలియజేస్తున్నారు.

# పక్కా గృహాల రిజిస్ట్రేషన్ల ప్రక్రియ వేగవంతం

**సిద్దవటం మేజర్ న్యూస్:** సిద్దవటం మండలంలో ఆదివారం పక్కా గృహాల రిజిస్ట్రేషన్ల ప్రక్రియ వేగవంతంగా జరుగుతుంది. రాష్ట్ర ప్రభుత్వం జగనన్న లే ఔట్ కాలనీలలో లబ్ధిదారులు ఇచ్చిన నివేశనా స్థలాలకు సంబందించిన రిజిస్ట్రేషన్లను ప్రక్రియను ప్రతిష్టాత్మకంగా చేపట్టింది. ఈ మేరకు సిద్దవటం, పెద్దపల్లి గ్రామ సచివాలయాల్లో పంచాయతీ కార్యదర్శి ప్రసాద్ రెడ్డి, వీఆర్వో లు చెన్నకేశవులు, నాని లు లబ్ధిదారుల పక్కా గృహాల రిజిస్ట్రేషన్లను చేయించారు.

## రెవెన్యూ అక్రమార్కుల నుండి కాపాడండి

**పోరుమామిళ్ల మేజర్ న్యూస్:**కడప జిల్లా పోరుమామిళ్ల మండలం రంగసముద్రం గ్రామపంచాయతీ పరిధిలోని సర్వే నెంబర్ 1185/1 పోరుమామిళ్ల మండలం ఎన్ హెచ్ 167–బి రోడ్డు విస్తరణలో భాగంగా బాధితులకు అందే నష్టపరిహార డబ్బు కొరకు మండల సర్వేయర్ జానీ అక్రమార్కులకు ఇచ్చే తప్పుడు పత్రాలకు ముగింపు లభించింది. లంచాలకు అలవాటు పడి భారీ మొత్తంలో డబ్బులు తీసుకున్నట్లు వాపోయిన బాధితులకు ఆర్డీఓ పరిశీలించి తగు న్యాయం చేసి , అక్రమాలకు పాల్పడిన సర్వేయర్ జానీ ,గతంలో ఆర్ ఐ గా పనిచేసిన యానాదయ్య , వీఆర్వో రామలక్ష్మి లపై చర్యలు తీసుకునే విధంగా ఉన్నత అధికారులకు రిపోర్ట్ చేస్తూ నష్టపరిహారానికి సంబంధించిన డబ్బులకై అక్రమాలకు పాల్పడిన వీరపోగు బాల గురవయ్య, సగిలి విజయ్ కుమార్, వీరి తేరేసమ్మలపై క్రిమినల్ కేసులకు ఆర్డీఓ ఆదేశాలు జారీ చేశారు. ఈ అక్రమార్కులపై అధికారులు చర్యలు తీసుకుంటారో లేదో అనేది వేచి చూడాలి.

## దివ్యాంగులకు నిత్యావసరాల వితరణ



**పులివెందుల అర్బన్ మేజర్ న్యూస్:** ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షులుగా ఇటీవల ఎన్నికైన పులివెందుల ఆర్యవైశ్యసంఘం నాయకులు కొత్త రవికుమార్ నూతనంగా పదవీబాధ్యతల స్వీకరణ సందర్భంగా కొంతమంది దివ్యాంగులకు నిత్యవసర సరుకులు వితరణగా అందించి తన ఔదార్యాన్ని చాటుకున్నారు. స్థానిక రోటరీపురంలోని వాసవీ కళ్యాణమండపంలో నేడు ఆర్యవైశ్యసంఘం జిల్లాఅధ్యక్ష పదవీబాధ్యతలు స్వీకరించిన సందర్భాన్ని పురస్కరించుకుని, కొత్త రవికుమార్ 20మంది నిరుపేద వికలాంగులకు బియ్యం,నిత్యావసర సరుకులను ఆర్యవైశ్యసంఘం రాష్ట్ర నాయకుల చేతులమీదుగా పంపిణీ చేశారు. అంతకుమునుపు ప్రమాణ స్వీకారం అనంతరం వికలాంగుల నెట్ వర్క్ నాయకులు రవికుమార్ ను దుశ్శాలువాతో ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు. తన పదవీ స్వీకార ప్రమాణోత్సవం రోజే దివ్యాంగులకు ఒక మంచి సేవా కార్యక్రమాన్ని చేపట్టి, చేయూతనందించిన రవికుమార్ కు వికలాంగుల నెట్ వర్క్ రాష్ట్ర అధ్యక్షులు ఇరికిరెడ్డి రఘునాథరెడ్డి ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్యసంఘం రాష్ట్ర, జిల్లా స్థాయి నాయకులు వికలాంగుల నెట్ వర్క్ రాష్ట్ర అధ్యక్షులు ఇరికిరెడ్డి రఘునాథరెడ్డి, కార్యవర్గ సభ్యులు సునీల్ ,హరికృష్ణ ఎర్రిపల్లె సర్పంచ్ మల్లేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జనసేన పార్టీలో భారీ చేరికలు



**రాజంపేట ప్రతినిధి మేజర్ న్యూస్ :** రాజంపేట నియోజకవర్గ ఒంటిమిట్ట మండలం కోనరాజు పల్లి లోని గ్రామ పెద్దలు చిన్నసుబ్బయ్య, కదిరయ్య, గురువయ్య, మహిళలు నాగలక్ష్మి, కదిరమ్మ, సుప్రజ, యువత వెంకటసుబ్బయ్య, సతీష్, గిరి, గంగాధర్, మరియు 75 కుటుంబాలు దాదాపు 250 మంది గ్రామస్తులు మరియు మహిళలు రాజంపేట జనసేన పార్టీ సమన్వయకర్త అతికారి దినేష్ ఆధ్వర్యంలో జనసేన పార్టీలో చేరారు ఈ సందర్భంగా వారికి ఆయన జనసేన పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు మొదట గ్రామస్తులు అందరూ అతికారి దినేష్ గారికి బ్యాండ్ బాజాలతో సాధర స్వాగతం పలికి శాలువ గజమాలతో సత్కరించారు అనంతరం గ్రామ ప్రజలందరికీ భోజనం సదుపాయం కల్పించారు ఈ సందర్భంగా అతికారి దినేష్ మాట్లాడుతూ ఈరోజు కోనరాజు పల్లె గ్రామస్తులంతా జనసేన పార్టీ సిద్ధాంతాలు పవన్ కళ్యాణ్ గారి ఆశయాలు నచ్చి జనసేన పార్టీలో చేరడం చాలా సంతోషంగా ఉందని ఇది వైసీపీ పార్టీ పతనానికి నాంది అని బడుగు బలహీన వర్గాలకు ఈ వైసీపీ చేసింది ఏమీ లేదు అని ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు దారి మళ్లించి వారికి తీవ్ర అన్యాయం చేశారని మా ఎస్సీలు మా ఎస్టీలు మా బీసీలు అంటూ బస్సు యాత్రలు చేసిన ఈ వైసీపీ పెద్దలు దళితుల పైన పదివేల దాడులు చేసి అక్రమ కేసులు బనాయిచ్చి అనేకమంది దళిత సోదరులను హత్యలు చేయించి డోర్ డెలివరీ చేశారని ఇలాంటి అరాచక పాలన చేస్తున్న ఈ ప్రభుత్వాన్ని గద్ద దించే రోజుల దగ్గరలోనే ఉన్నాయని పార్టీలో చేరిన ప్రతి ఒక్క కార్యకర్త ఒక సైనికుడిలా పని చేసి జనసేన టిడిపి పార్టీలను బలపరిచి ప్రభుత్వ స్థాపనకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఒంటిమిట్ట మండల వీర మహిళ శ్రీమతి వరలక్ష్మి, జనసేన నాయకులు కొట్టే శ్రీహరి, పోలిశెట్టి శ్రీనివాసులు, గుగ్గిళ్ళ నాగార్జున, ఉపేంద్ర, మస్తాన్ రాయల్, నేతి వెంకటేష్, రత్నం, గుగ్గిల వెంకటేష్, సుబ్బయ్య, రమణ, సతీష్, వినయ్, తదితరులు పాల్గొన్నారు.

## చిన్న సింగన పల్లెలో గంగమ్మ తల్లికి బోనాలు

**దువ్వూరు, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని చిన్న సింగన పల్లె గ్రామంలో గంగమ్మ తల్లికి బోనాలు సమర్పించారు. ఆదివారం చిన్న సింగన పల్లె బెస్త సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున మహిళలు ఉదయం బోనాలను తల మీద పెట్టుకొని చిన్న సింగన పల్లె సమీపంలోని తెలుగంగ దగ్గర వెలసియున్న గంగమ్మ తల్లికి బోనాలను సమర్పించారు. ఈ బోనాలను సందర్భంగా గ్రామానికి చెందిన మహిళలు కోలాటం నిర్వహించారు. గంగమ్మ దేవాలయం దగ్గరికి పెద్ద ఎత్తున భక్తులు తరలి వెళ్లారు. వచ్చిన భక్తులందరికీ తీర్థ ప్రసాదాలు అందజేసినట్లు బెస్త సంఘం సభ్యులు తెలిపారు.



## పట్టణంలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి చొరవ చూపండి

**- కాంగ్రెస్ స్టేట్ ఓబీసీ అధికార ప్రతినిధి వేల్పుల శ్రీధర్ విజ్ఞప్తి**



**మదనపల్లె,మేజర్ న్యూస్ :** అన్నమయ్య జిల్లా,మదనపల్లి పట్టణంలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి ప్రజా ప్రతినిధులు,అధికారులు ప్రత్యేక చొరవ చూపాలని కాంగ్రెస్ పార్టీ స్టేట్ ఓబీసీ అధికార ప్రతినిధి వేల్పుల శ్రీధర్ విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఆదివారం ఆయన మాట్లాడుతూ మదనపల్లె పట్టణం శరవేగంగా అభివృద్ధి చెందుతోందని,దీనికితోడు జనాభా సైతం రెండింతల పెరిగింద న్నారు. అయితే అదేస్థాయిలో సమస్యలు సైతం పెరిగిపోయా యన్నారు. ముఖ్యంగా తాగునీటి సమస్య,ట్రాఫిక్ సమస్య,రోడ్లు గుంతలమయంగా మారడం తదితర సమస్యలు పట్టి పీడుస్తున్నా యన్నారు. ఈ సమస్యలపై అధికారులకు ప్రజలు ఎన్నిసార్లు విన్నవించినా స్పందించకపోవడం బాధాకరమన్నారు. ఇకపోతే సిల్క్ టౌనుగా ప్రసిద్ధిగాంచిన నీరుగట్టువారి పల్లెలో చేనేత రంగంపై ఆధారపడి ఎంతోమంది జీవిస్తున్నారని,వారు అనేక సమస్యలతో సతమతమవుతున్నారన్నారు. ముఖ్యంగా వారికి ఇళ్ల స్థలాలు మంజూరు చేయకపోవడం,మగ్గాలు ఏర్పాటు చేసుకునేందుకు లోన్లు మంజూరు చేయకపోవడంతో వారు అప్పుల ఊబిలో కూరుకుపోయి ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆసియాలోనే అతిపెద్ద మదనపల్లె టమోటా మార్కెట్ యార్డుకు టమోటోలను తీసుకొచ్చే రైతులకు విశ్రాంతి భవనాలు,మౌలిక సదుపాయాలను కల్పించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. ఇక పట్టణ శివారు ప్రాంతాలలో ఉన్న కాలనీలో సమస్యలు విలయతాండవం చేస్తున్నాయన్నారు. వర్షాకాలం వస్తే కాలనీలు బురదమయంగా మారడం,సరైన డ్రైనేజీ వ్యవస్థ లేనందువలన మురుగునీరు రోడ్డుపైనే ప్రవహిస్తుండడంతో ప్రజల రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఏర్పడుతున్నాయన్నారు. అంతేకాకుండా వీధిలైట్లు లేకపోవడంతో పిచ్చి మొక్కలు,ముళ్లపొదలు ఏపుగా పెరిగి పాములు,విష పురుగుల బెడదతో ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు. ఇప్పటికైనా పట్టణ ప్రజల శ్రేయస్సును దృష్టిలో ఉంచుకొని ఈ సమస్యలను ప్రజా ప్రతినిధులు,సంబంధిత అధికారులు వెంటనే పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు.

## పేదవారి ఇళ్లను కూలుస్తున్న అధికారులు

**బద్వేల్ మేజర్ న్యూస్ :** బద్వేల్ పట్టణంలోని క్రొత్తగా నిర్మిస్తున్నటువంటి ఆర్డిఓ ఆఫీస్ ప్రక్కన గత 20, 30 సంవత్సర నుంచి గుడిసెలు వేసుకుని రేకుల షెడ్లు వేసుకుని నివాసముంటూన్న బడుగు బలహీన వర్గాలను ముఖ్యంగా ఎస్సీ కమ్యూనిటీ వారిని భాకరాపేట ఓసి కాలనీవాసులు కొంతమంది ఈ స్థలాన్ని కబ్జా చేయాలని ఉద్దేశం తోటి ఇక్కడ ఆర్డిఓ ఆఫీస్ కొత్తగా కడుతున్నారు ఇక్కడ రేట్లు పెరుగుతాయి ఇక్కడ ఎస్సీ ఎస్టీ బీసీ వాళ్లు ఎవరు ఇక్కడ ఉండకూడదు అనే ఉద్దేశం తోటి ఈ యొక్క అగ్రకుల వ్యక్తులు అధికారులకు ఉసిగల్పుకొని 20 30 సంవత్సరాల నుంచి నివాసము ఉన్నటువంటి ఇండ్లను కూల్చివేయడం జరిగింది వారి యొక్క ఇండ్లలో ఉన్నటువంటి సామాన్లు కూడా తీసుకొనియకుండా ఇళ్లను కూల్చినటువంటి సమయం సందర్భం కనబడుతోంది ఇక్కడ ఇక్కడ నివాసం ఉంటున్నటువంటి వీరందరికీ కూడా గతంలో కొంతమందికి ఇళ్ల పట్టాలు ఇచ్చారు కొంతమందికి ఇంటి పన్ను కరెంటు బిల్లులు ఇచ్చారు అయినప్పటికీని వీరి స్థలాన్ని కాజేయాలని ఉద్దేశంతోటి వీరిపై అధికారులతో కలుసుకొని అగ్రకుల వ్యక్తులు పోలీసులతో కలిసి దాడికి దిగుతున్నారు ఈ విషయం పైన అక్కడున్నటువంటి గ్రామస్తులందరూ కలిసి ఆంధ్రప్రదేశ్ కన్స్యూమర్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరంలో ఆశ్రయించడం జరిగింది ఈ యొక్క ఫోరమ్ తరఫున ప్రజల పక్షాన అధికారులను ప్రశ్నిస్తూ అయ్యా పేదవారు గత 30 సంవత్సరాలు నుంచి ఇంటికి వెళ్ళు కరెంట్ బిల్లు ఇంటి పన్ను ఇవన్నీ పెట్టుకొని జీవిస్తున్న వారికి ఆ స్థలము చెరువు పోరంపాకు ఈ రోజు అని మీకు కనపడిందా అదేవిధంగా ఈ మధ్యకాలంలో ఇదే చెరువునాక్రమించి ఇదే చెరువులోకి వచ్చినటువంటి వంకలను పూడిచేసి మిద్దెల మీద మిద్దెలు పిల్లర్లు ఏసి కడుతున్నారు మరి వారి దగ్గరికి ఎందుకు వెళ్ళటం లేదు మీరు మరి వారి పైన ఎందుకు కేసులు పెట్టడం లేదు మీరు మరి వారికున్న చెరువు వీరికి లేదా వీరికి ఉన్న చెరువు వారికి లేదా ఎందుకు ఈ విధంగా అధికారులు అదేపనిగా పనిగట్టుకొని ఈ బడుగు బలహీన వర్గాలు ఎవరైతే ఇక్కడ నివసిస్తున్నారో వీరికి ఎటువంటి నోటీసులు ఇవ్వకుండా వీరి ఇళ్లల్లో కూల్చడమే కాకుండా



వీరిని కొట్టను తిట్టడం కూడా జరుగుతా ఉంది ఎందుకని ఈ విధంగా ఈ యొక్క అధికారులు గానీ ఈ యొక్క అగ్రకులా వ్యక్తులు గాని ఎందుకు చేస్తున్నారు మరి ఈ విధంగా ఇక్కడున్నటువంటి పేదవారు మేము వదిలి వెళ్ళిపోతాము ఇది చెరువు పోరంపాకమైతే కానీ ఇక్కడ ఉన్నటువంటి బలహీన వర్గ బలహీనవర్గాలకే ఉన్నటువంటి ఇల్లు మాత్రమే చెరువు పోరంభాగమని మీకు కనపడిందా డబ్బున్న వ్యక్తులు బలాషాలు రాజకీయ నాయకులు వీళ్ళకు ఇది చెరువు పోరంపాకు కాదా వారికి మాత్రం వేరేనా మాకు మాత్రం వేరేనా మీరు అధికారులు చెప్పినట్టు మేము పేదవారము వింటాము కానీ ఈ చెరువు పోరంపాకు ఈ కాలువలు ఆక్రమించి ఎవరైతే పెద్ద పెద్ద బిల్డింగ్ అప్పైర్ కట్టి ఉన్నారు వారి దగ్గర నుంచి మొత్తం అంత క్లీన్ చేసుకుంటారండి మేము కూడా మీకు సహకరిస్తాము అని చెప్పి ప్రజలు న్యాయం కోసం ప్రజలు తరపున మేము అధికారులను గట్టిగా ప్రశ్నిస్తున్నాము కాబట్టి ఈ విషయాన్ని ఎంత మేరకైనా తీసుకుపోయేదానికి మేము ముందుండి మా టీవీ ద్వారా న్యాయం జరిగేంతవరకు ప్రజల పక్షాన కోర్టు వెంబడి తిరిగి ఎవరైతే వీరికి అన్యాయం చేస్తున్నారో అది అధికారులు కానీ అనధికారులు గాని బలాటీలు గాని ఇతర కులస్తులు గాని వారికి శిక్ష పడే విధంగా మేము ముందుండి వెళ్తామని వారు తెలియజేశారు.




## 10 మంది జూదరులు అరెస్టు

**ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్:** ప్రొద్దుటూరు టూ టౌన్ పోలీసు స్టేషను పరిధిలో జూదమాడుతున్నారనే సమాచారంతో 10 మందిని అరెస్టు చేసి నగదు స్వాధీనం చేసుకున్నామని టూ టౌన్ సిఐ ఇబ్రహీం తెలిపారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ ప్రొద్దటూరు డిఎస్పీ ఆదేశాల మేరకు తాను, ఎస్సై తమ సిబ్బందితో కలిసి స్థానిక ఆర్టీసీ బస్టాండ్ వద్ద మంగతాయి అనే జూదం ఆడుచున్న పది మంది వ్యక్తులను అరెస్ట్ చేసి, వారి వద్ద నుండి రూ. 52, 500/– లను స్వాధీనం చేసుకున్నామని వివరించారు. ఈ సందర్భముగా ప్రొద్దటూరు డిఎస్పీ మాట్లాడుతూ అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపైన కఠిన చర్యలు తీసుకుంటామని, ప్రజలు ఎవరైనా వారికి అసాంఘిక కార్యక్రమాల నిర్వహణపై సమచారం తెలిస్తే పోలీస్ వారికి అందజేయాలని కోరారు.

## ఆర్డిఓగా పదోన్నతి పొందిన తహసిల్దార్ రాంమోహన్

**రైల్వే కోడూరు మేజర్ న్యూస్:** గత కొన్ని సంవత్సరాలుగా రైల్వే కోడూరు మండలానికి తహసిల్దార్ గా పనిచేస్తున్న రాంమోహన్, పదోన్నతి కల్పిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేశారు. ఆయనకు రెవెన్యూ డివిజనల్ అధికారిగా పదోన్నతిపై తిరుపతికి వెళ్తున్న ఆయనకు రైల్వే కోడూరు రెవెన్యూ, డిప్యూటీ తహశీల్దార్ అమరేశ్వరి పూల బుకేతొ, సిబ్బంది శాలువాతో పూలమాలతో వీడ్కోలు కార్యక్రమాన్ని నిర్వహించి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కార్యలయ సిబ్బంది రెవెన్యూ ఇన్స్పెక్టర్ లు, సర్వేయర్స్, విఆర్ఓలు, విఆర్ఎలు రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## శాకాంబరి అవతారంలో అమ్మవారు



**లక్కిరెడ్డిపల్లి మేజర్ న్యూస్:** మండలంలోని అనంతపురం గ్రామంలో వెలసిన గంగమ్మ తల్లికి ఆదివారం భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారికి ఘనంగా పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వహణ అధికారి రవీంద్ర రాజు, ఆలయ చైర్మన్ సామల నరసింహారెడ్డిలు మాట్లాడుతూ జాతర సమీపిస్తుండడంతో అమ్మవారు ప్రతి ఆదివారం ఒక ప్రత్యేక అలంకరణం లో భక్తులకు దర్శనమిస్తున్నారు అని తెలిపారు. ఆదివారం శాకాంబరీ రూపంలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. భక్తుల సంఖ్య ప్రతివారం పెరుగుతుంది కాబట్టి దీంతో ఆలయ కమిటీ అన్ని ఏర్పాట్లు చేసి ఇలాంటి అవకాశం కలగకుండా చేస్తున్నామని తెలిపారు. ప్రతి ఆదివారం ఒక ప్రత్యేక అలంకారం చేసి భక్తులకు అమ్మవారి దర్శనం కల్పిస్తున్నామన్నారు. అమ్మవారి పారవేటి తిరుణాల సమీపిస్తుంది కావున అమ్మవారికి ప్రతివారం ప్రత్యేక అలంకారాలు చేసి పూజలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, సిబ్బంది మరియు భక్తులు పాల్గొన్నారు

## పంచాయతీ కార్యదర్శులకు పని ఒత్తిడికి గురిచేయడం తగదు

**అన్నమయ్య బ్యూరో, మేజర్ న్యూస్:** అన్నమయ్య జిల్లా లోని రాయచోటి నియోజకవర్గం లో కొన్ని మండలంలో గ్రేడ్ 2 మరియు గ్రేడ్ 3 గ్రామ పంచాయతీ ఖాళీలు ఉన్న చోట గ్రేడ్ 5 పంచాయతీ సెక్రటరీ లను ఇంచార్జి లు గా పెట్టి మండలం లోని సీనియర్ పంచాయతీ సెక్రటరీ లకు డిడిఓ ఆదికారాలు పంచాయతి బిల్స్ పెట్టె ఆదికారాలు కేటాయిచ్చి పని ఒత్తిడి మొత్తం గ్రేడ్ 5 పంచాయతీ సెక్రటరీ లకు కేటాయిస్తున్నారు. ఏది ఏమైనా ఒక పంచాయతీ నందు పంచాయతీ సెక్రటరీ లేనపుడు ఆమండలం లోని సీనియర్ పంచాయతి సెక్రటరీ లకు ఇంచార్జి బాధ్యతలు కేటాంచాలి లేదా %ఇూబొ% ఇంచార్జి ఏర్పాటు ప్రకారం పంచాయతి కార్య దర్శి లేని చోట పంచాయతి సెక్రటరీ గ్రేడ్ 6 (డిజిటల్ అసిస్టెంట్ ) వారిని ఇంచార్జి గా ఉపయోగిచుకోవాలి కానీ అన్నమయ్య జిల్లా లోని కొన్ని మండల్లాలో అధికారులు ఈ రూల్స్ అన్ని పక్కన పెట్టి గ్రేడ్ 5 పంచాయతి సెక్రటరీ ని రెండు మూడు గ్రామాలకు ఇంచార్జి లు గా పెట్టి వారిని పని ఒత్తిడి కి గురి అయేలా చేస్తున్నారనీ ఆరోపణలు వస్తున్నాయి. దీనికి సంబంధిత అధికారులు గమనించి పంచాయతీ సెక్రెటరీలకు పని భారం ఒత్తిడి లేకుండా వారి పనులు వారు చేసుకునేలా తగు చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత ఎంతైనా ఉందని పలువురు కోరుతున్నారు.

## నిరుద్యోగ యువతను దగా చేసిన జగన్

### -టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి మన్నూర్ అక్బర్



**చెన్నూరు మేజర్ న్యూస్:** ప్రతి ఏటా జనవరిలో ఉద్యోగ ప్రకటన చేస్తానని ప్రగల్భాలు పలికి సీఎం జగన్ నిరుద్యోగ యువతను నిలువునా ముంచారని టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి మన్నూర్ అక్బర్ ఆరోపించారు. ఆదివారం ఆయన చెన్నూరులో విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రభుత్వం ఉద్యోగాలు కల్పన చేయలేక పోవటంతో యువతకు ఉద్యోగాలు రాక 1745 మంది బలవన్మరణాలకు పాల్పడ్డారన్నారు. దేశంలో 11 శాతం నిరుద్యోగ సమస్య ఉంటే వైసీపీ ప్రభుత్వంలో 24 శాతానికి ఏపిలో నిరుద్యోగ సమస్య పెరిగిందన్నారు. దేశంలో ఎక్కడ గంజాయి పట్టుబడిన దాని మూలాలు ఆంధ్రప్రదేశ్ లోనే ఉండటం ఈ ప్రభుత్వం అరాచక పాలనకు నిదర్శనమన్నారు. ఉపాధి అవకాశాలు లేఖ యువత గంజాయి మత్తులో మునిగి తెలుతున్నారని దీనిమూలంగా రాష్ట్రంలో క్రైమ్ పెరిగిందన్నారు. తెదేపా పాలనలో పెట్టుబడుల్లో ప్రథమ స్థానంలో ఉండే ఆంధ్రప్రదేశ్ నేడు వైకాపా పాలనలో స్మగ్గింగ్ లో ముందు వరుసలో నిలవడం సిగ్గుచేటన్నారు. ఈ సమావేశంలో టీడీపీ నాయకులు సుబ్రహ్మణ్యం, మంజూరు అహమ్మద్, ఖాదర్ సాహెబ్, లక్షుమయ్య, రోషన్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మార్పీఎస్ మండల కమిటీలు ఏర్పాటు

**యర్రగుంట్ల మేజర్ న్యూస్:** మండలంలోని వలస పల్లె గ్రామంలో ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు దండు వీరయ్య మాదిగ ఆదేశాల మేరకు కొమ్మల సహదేవుడు మాదిగ ఆధ్వర్యంలో గ్రామ కమిటీలు ఏర్పాటు చేశారు. ఈ కమిటీలలో భాగంగా అధ్యక్షులు బూచుపాటి రామాంజనేయులుమాదిగ మాట్లాడుతూ గ్రామ అధ్యక్షులుగా సుబ్బరాయుడు మాదిగ ఉపాధ్యక్షులుగా పుల్లయ్య మాదిగ, మహిళా అధ్యక్షురాలుగా సుమలత మాదిగ లను నియమించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జమ్మలమడుగు స్టూడెంట్ ఫెడరేషన్ అధ్యక్షులు కొమ్ము రఘురాముడు మాదిగ , మండల ఉపాధ్యక్షులు గుడిసె రామయ్య మాదిగ, ఉపాధ్యక్షుడు ప్రచార కార్యదర్శి చంద్ర ఓబులేసు మాదిగ , మాలపాడు గ్రామ అధ్యక్షులు నారాయణ మాదిగ , గంగరాజు మాదిగ ,మాతయ్య మాదిగ, సోమేశ్వరుడుమాదిగ , ప్రజలు మహిళలు విద్యార్థులు యువకులు పాల్గొన్నారు.



## నూతన టిడిపి కార్యాలయం ప్రారంభోత్సవం

**చిట్వేలి మేజర్ న్యూస్:** అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలంమండల పరిధిలోని స్థానిక కొత్త బస్టాండ్ నందు సోమవారం రైల్వేకోడూరు తెలుగుదేశంపార్టీ ఇన్చార్జి కస్తూరి విశ్వనాథ నాయుడు అధ్యక్షతన సోమవారం మధ్యాహ్నం 3.00 గంటలకు నూతన తెలుగుదేశంపార్టీ కార్యాలయం ప్రారంభోత్సవం జరగనుందని మండల తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు కె కె చౌదరి తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర యాదవ్, టిడిపి జిల్లా అధ్యక్షులు చమ్మర్థి జగన్ మోహన్ రాజు, తానా మాజీ అధ్యక్షులు వేమన సతీష్ గారు విచ్చేయుచున్నారు. అలాగే సాయంత్రం 5.00 గంటలకు జయహో బి.సి మీటింగ్ ఏర్పాటు చేయడం జరిగింది. కావున నియోజకవర్గ, మండల తెలుగుదేశం, జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ప్రతిఒక్కరూ పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపనిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి అనంతయ్య యాదవ్, రాజంపేట పార్లమెంట్ వాణిజ్య విభాగం కార్యనిర్వహణ కార్యదర్శి బుంగటావుల రాజశేఖర్, నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు గుండాలయ్య యాదవ్, మండల సీనియర్ నాయకులు బి. సుబ్బనాగులు, దుగ్గిన వెంకటయ్య, మాచిన సుబ్బరామయ్య, బుర్రు సుబ్రమణ్యం యాదవ్, పార్లమెంట్ తెలుగుయువత అధికార ప్రతినిధి బాలకృష్ణ యాదవ్, మండల ఎస్.సి సెల్ అధ్యక్షులు దనాసి పెంచలయ్య పాల్గొన్నారు.

## టెన్త్ ప్రజ్ఞా వికాసం పరీక్షను విజయవంతం చేయండి

**ప్రొద్దుటూరు అర్బన్ మేజర్ న్యూస్:** మంగళవారం పదో తరగతి విద్యార్థులకు నిర్వహిస్తున్న ప్రజ్ఞ వికాస్ మోడల్ టెస్టు పరీక్షలను జయప్రదం చేయాలని ఎస్ఎఫ్ఐ, యుటిఎఫ్ ఆధ్వర్యంలో స్థానిక జీవన్ జ్యోతి పాఠశాల కరస్పాండెంట్ అమర్నాథ్ రెడ్డి, ఎస్ఎఫ్ఐ మాజీ రాష్ట్ర కమిటీ సభ్యులు గుర్రం డేవిడ్ రాజ్, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు రాహుల్ కరపత్రాలను విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగ, వారు మాట్లాడుతూ విద్యార్థులలో పబ్లిక్ పరీక్షలు అంటే భయం పోగొట్టేందుకు ఎస్ఎఫ్ఐ, యుటిఎఫ్ ప్రతి సంవత్సరం ప్రజ్ఞా వికాసం పరీక్షలు నిర్వహిస్తూ ఉందని, ఈ పరీక్ష పేపర్ను ప్రముఖ విద్యావేత్త కే.ఎస్ లక్ష్మణరావు తయారు చేయడం జరుగుతుంది. ఈ పరీక్ష 100 మార్కులకు ఆబ్జెక్టివ్ పద్ధతిలో ఉంటుందని తెలుగు 10, హిందీ 10, ఇంగ్లీష్ 20, మ్యాథ్స్ 20, పిఎస్ 10, ఎన్ఎస్ 10, సోషల్ 20 లకు ఉంటుంది. ఈ పరీక్ష ఫిబ్రవరి ఆరో తేదీ 2:00 నుండి 3:30 వరకు ఉంటుంది. ఈ పరీక్షల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు మండల స్థాయిలో మొదటి మూడు బహుమతులు, జిల్లా స్థాయిలో టాప్ 10



ప్రోత్సాహక బహుమతులు ఇవ్వడం జరుగుతుంది. ఈ పరీక్షకు 20 రూపాయలు ఎంట్రీ ఫీజు ఉంటుందని, జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థలలో చదివేటువంటి విద్యార్థులంతా ఈ పరీక్షలను ఉపయోగించుకొని ఈ పరీక్షలలో పాల్గొని జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు. మరిన్ని వివరాల 9502494474, 91606 14313, 82977 62173 ఈ నెంబర్లను సంప్రదించాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కిరణ్, ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

## వైసిపి మోసపూరిత మాటలు ప్రజలు నమ్మొద్దండి : మౌనిక రెడ్డి

ప్రొద్దుటూరు అర్బన్ మేజర్ న్యూస్: వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాలుగు సంవత్సరాల 11 నెలలు మోసం చేస్తూనే పాలన సాగించిందని ఎవరు వైసీపీ నాయకులు చెబుతున్న మాటలు నమ్మొద్దని టిడిపి ఇన్చార్జి సతీమణి జి. మౌనిక రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం పట్టణం లో విజయనగరం వీధి మోటు నుంచి 35 వ వార్డులో బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ప్రకటించిన మినీ మేనిఫెస్టోలోని పథకాల గురించి వివరించారు. మరో రెండు నెలల్లో జరగబోవు శాసనసభ ఎన్నికల్లో తన భర్త టిడిపి ఇన్చార్జ్ ప్రవీణ్ కుమార్ రెడ్డికి ఓటు వేసి ఎమ్మెల్యేగా గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక ఒక్క ఇల్లు కూడా నిర్మించి పేదలకు ఇవ్వలేకపోయారని తెలిపారు. అభివృద్ధిని పక్కనపెట్టి కేవలం ఓట్ల కోసమే లక్షల కోట్లు అప్పులు తెచ్చి ప్రజల పైన పథకాల పేరుతో భారం మోపుతున్నాడని , ఈ విషయాలన్నీ ప్రజలకు తెలియక ముఖ్యమంత్రి సొంత డబ్బు ఇస్తున్నారేమోనని అనుకుంటున్నారని ఇదంతా అవాస్తమని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి ఇంచార్జ్ ప్రవీణ్ కుమార్ రెడ్డి అక్క హరితా రెడ్డి, 35వ వార్డ్ సబ్బు, 37 పొట్టి పాటి గంగాధర్, 41 వార్డ్ శూలం శివప్రసాద్, శూలం లక్ష్మీదేవి, మధుబాబు దేవాంగ రాష్ట్ర కమిటీ సభ్యులు, ఉమ్మడి నాగవేణి, మాజీ కౌన్సిలర్ భాగ్యమ్మ, రాష్ట్ర బిసి సెల్ కార్యదర్శి తాటి శ్రీనివాస్ యాదవ్, కడప పార్లమెంట్ అధికార ప్రతినిధి ఆవుల దస్తగిరయ్య, భగసింగ్ కాలనీ పట్నం మాబాష, గోపవరం గగ్గుటూరి గౌస్ మొహిద్దీన్, ద్వారకా నగర్ కిట్టు , గంగా సుధాకర్ యాదవ్, ఆచార్ల కాలనీ మార్తల ప్రతాపరెడ్డి, హొటల్ మధు, టిడిపి నాయకులు కార్యకర్తలు నందమూరి అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



## 250 మందికి ఉచిత వైద్య సేవలు

**సుండుపల్లె మేజర్ న్యూస్:** సుండుపల్లి మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి దగ్గర ఉన్న ప్రాథమిక పాఠశాలలో జేపీ మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి ఆధ్వర్యంలో 250 మందికి ఉచిత వైద్య సేవలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు ఈ సందర్భంగా బీపీ షుగర్ పరీక్షలతో పాటు డాక్టర్లు జయప్రకాశ్ రెడ్డి అబ్దుల్ ఘని పలు వ్యాధులకు చికిత్సలు అందించి పలు సూచనలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో మార్కెటింగ్ మేనేజర్ ప్రశాంత్ కుమార్ వైద్య సిబ్బంది పాల్గొన్నారు.






## పసుపు పంటను పరిశీలించిన ఏడీఏ

**సిద్దవటం మేజర్ న్యూస్:** సిద్దవటం మండలం పెద్దపల్లి రైతు భరోసా కేంద్రం పరిధిలోని నేకనాపురం గ్రామాలను ఏడీఏ నాగరాజు ఆదివారం సందర్శించారు. నమోదైన ఈ పంట వివరాలను తనిఖీ చేశారు. క్షేత్రస్థాయిలో పంట సాగు చేసిన వివరాలను ఆన్లైన్లో ఉన్న పంట వివరాలను పరిశీలించారు. పసుపు పంటను పరిశీలించి తెగుళ్ల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై రైతులకు సూచించారు. పసుపులో అధిక దిగుబడి సాధించేందుకు తీసుకోవాల్సిన చర్యలు గురించి తెలిపారు.

సూర్య
17 వ వసంతంలోకి
వైయస్సార్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా
సోమవారం 5 ఫిబ్రవరి 2024 : పేజీలు 8

## వైకాపా ఉన్మాద, పిరికిపంద పార్టీ : నర్రెడ్డి తులసిరెడ్డి



**వేంపల్లె మేజర్ న్యూస్:** వైకాపా ఒక ఉన్మాద, పిరికిపంద పార్టీ అని ఏపిసిసి మీడియా ఛైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి అన్నారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఏపిసిసి అధ్యక్షురాలు షర్మిలారెడ్డి కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యాలపై, రాష్ట్ర సమస్యలపై నిర్మాణాత్మక విమర్శలు చేస్తుంటే వైకాపా నేతలు వీటికి చెప్పకుండా షర్మిలారెడ్డి మీద వ్యక్తిగత విమర్శలు చేయడం శోచనీయమన్నారు. పరోక్షంగా షర్మిలమ్మ తల్లి విజయమ్మపై కూడా విమర్శలు చేస్తున్నారన్నారు. తల్లిని, చెల్లిని వైకాపాకు చెందిన కొందరు ఉన్మాదులు జుగుప్సాకరంగా, అసభ్యకరంగా విమర్శిస్తుంటే ముఖ్యమంత్రి జగన్ నిమ్మకు నీరెత్తినట్లు ఉండటం గర్హనీయమన్నారు. జగన్ కు తెలియకుండా జరిగింటే వారిపై కేసులు పెట్టి చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు. తెలిసుంటే అమానవీయమన్నారు. వైకాపాకు వినాశకాలం దాపురించిందని,

మిగతా 2లో

## నిరుద్యోగ యువతను దగా చేసిన జగన్




## పేదవారి ఇళ్లను కూలుస్తున్న అధికారులు



## రానున్న ఎన్నికలలో వైసిపికి ఓటమి తప్పదు - భూపేష్ రెడ్డి




# పేదల సంక్షేమ సారధి సిఎం జగన్

**- కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి**

**- వందలాది కుటుంబాలు టిడిపి నుంచి వైఎస్సార్‌సీపీలో చేరిక**

**- సిఎం అమలు చేస్తున్న పథకాలు దేశానికి ఆదర్శం**

**వేంపల్లె మేజర్ న్యూస్:** పేదల పక్షాన నిలబడి వారి సంక్షేమాభివృద్ధికీ కృషి చేస్తున్న సారధి సిఎం జగన్ అని కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి అన్నారు. ఆదివారం స్థానిక ఎస్సీ కాలనీ, రాజీవ్ నగర్ కాలనీకి చెందిన వందలాది కుటుంబాలు జడ్పీటీసీ ఎమ్.రవికుమార్ రెడ్డి, మండల కన్వీనర్ కె.చంద్రఓబుల్ రెడ్డి, జేసిఎస్ కన్వీనర్ ఆర్.శ్రీనివాసులు, ఎంపిపి ఎన్.లక్ష్మిగాయిత్రీల సమక్షంలో ఎస్సీ మండల కన్వీనర్ ఎన్. జయరాములు, వార్డు సభ్యుడు షామీర్ ఆధ్వర్యంలో టిడిపి నుంచి వైఎస్సార్‌సీపీలో చేరారు. కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి, పార్టీ కండువా కప్పి వారిని పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆ కుటుంబాలు మాట్లాడుతూ గతటిడిపి ప్రభుత్వంలో అనేక హామీలను ప్రకటించి వాటి అమలును విస్మరించారని, వైకాపా ప్రభుత్వం వచ్చాక మేనిఫెస్టోలో చెప్పిన హామీలే కాకుండా చెప్పని అనేక హామీలను సిఎం జగన్ పారదర్శకంగా అమలు చేస్తున్నారన్నారు. అలాగే రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులమై పార్టీలో చేరినట్లు తెలిపారు. అనంతరం ఎంపి అవినాష్ మాట్లాడుతూ పేద, మధ్య, అట్టడుగు వర్గాల అభ్యున్నతి కోసం సిఎం జగన్ నిరంతరం కృషి చేస్తున్నాం న్నారు. గత పాలక ప్రభుత్వాలు పేదల సంక్షేమ పట్ల నిర్లక్ష్యం వహించి..వారిని అట్టడుగు స్థాయికి దిగజార్చాయని, కానీ వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ఏర్పడ్డాక చిత్తశుద్ధితో వారి సంక్షేమాభివృద్ధికీ శ్రీకారం చుట్టిందన్నారు. వివిధ కార్పొరేషన్ల ద్వారా ఆర్థిక బలోపేతానికి కృషి చేసిందన్నారు. ప్రతి పేదవాడికి సొంతింటి కలను సాకారం చేసేందుకు అర్హులందరికీ ఇళ్లు మంజూరుచేసి, వాటి నిర్మాణానికి నిధులు మంజూరు చేసిందన్నారు. అమ్మఒడి పథకం ద్వారా ప్రతి పేదవాడి కుటుంబం ఉన్నత చదువు చదివేందుకు అవకాశం కల్పించిందన్నారు. నాడు-నేడు పథకం ద్వారా



కార్పొరేట్ తరహా పాఠశాలలు మెరుగుపడ్డాయని..మౌలిక సదుపాయాలు, డిజిటల్ లైబ్రరీ, ఇంగ్లీషు మీడియం, బైజూస్ ట్యాబులు, జగనన్న విద్యాకానుక, గోరుముద్ద తదితర విద్య సంక్షేమ పథకాలతో విద్యకు మొదటి ప్రాధాన్యత కల్పించిందన్నారు. ప్రతి గ్రామీణ విద్యార్థి ఉన్నత చదువులు చదివేందుకు జూనియర్, డిగ్రీ కళాశాలలు ఏర్పాటు చేసిందన్నారు. వైద్యం కోసం దూరప్రాంతాలకు వెళ్లకుండా

మిగతా 2లో

## ఆర్యవైశ్యుల అభివృద్ధికి కృషి చేస్తా

**-జిల్లా ఆర్యవైశ్య సంఘం నూతన అధ్యక్షుడు కొత్త రవికుమార్**

**-అభినందనలు తెలిపిన జిల్లా ఎంపీ అవినాష్ రెడ్డి**



**పులివెందుల మేజర్ న్యూస్:** ఆర్యవైశ్యుల అభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని జిల్లా ఆర్యవైశ్య సంఘ నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన కొత్త రవికుమార్ పేర్కొన్నారు. పులివెందుల పట్టణ పరిధిలోని వాసవి ఫంక్షన్ హాల్ నందు ఆదివారం ఆర్యవైశ్య సంఘ అధ్యక్షుడు కొత్త రవి ప్రమాణ స్వీకారం నిర్వహించగా ముఖ్యఅతిథిగా జిల్లా ఎంపీ అవినాష్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపీ అవినాష్‌రెడ్డి మాట్లాడుతూ ఆర్యవైశ్య అభివృద్ధికి, వారి ఎదుర్కొంటున్నటువంటి సమస్యల పరిష్కారానికి ముందుంటానని పులివెందులలో

మిగతా 2లో

## అపరిశుభ్రతకు నిలయం ఎంపీడీవో కార్యాలయం

**చిట్వేలి మేజర్ న్యూస్:** అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయ లోపలిభాగం అపరిశుభ్రత ఏస్థాయిలో ఉందో ప్రత్యక్షంగా చూడవచ్చు మండలంలో పరిశుభ్రతకు చర్యలు తీసుకోవలసిన అధికారులు ఉన్న ఈ ప్రదేశం లోపలభాగం ఈ విధంగా ఉంటే కార్యాలయంలో ఉన్నటువంటి అధికారులు ఏస్థాయిలో పరిశుభ్రతకు ప్రాముఖ్యం ఇస్తారో అర్థం చేసుకోవచ్చు ఎంపీడీవో కార్యాలయ అధికారులపై వారి చర్యలపై తీవ్రస్థాయిలో విమర్శలు వస్తున్నాయి గ్రామ సచివాలయాల్లో సమాచార హక్కు చట్టం బోర్డులు ఏర్పాటు చేయవలసిన అవసరం ఉన్నప్పటికీ ఎక్కువ భాగం సచివాలయాలలో ఆ బోర్డులు కనపడకపోవడం మండల అధికారులు వివరణ అడిగితే కచ్చితంగా వాటి ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని తెలియజేయడం జరుగుతుంది పక్కనే ఉన్న తాసిల్దార్ కార్యాలయ

మిగతా 2లో



## వైయస్సార్సీపి పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేసిన ఎంపిటిసి



**పోరుమామిళ్ల మేజర్ న్యూస్:** పోరుమామిళ్ల మండలం రంగసముద్రం పంచాయతీకి చెందిన రంగసముద్రం 1 ఎంపిటిసి కల్వకురి రమణ వైఎస్ఆర్సిపి పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన సొంత పనుల విషయమై వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి తగిన న్యాయం చేయడం లేదని భావించి వైయస్సార్ రాష్ట్ర విద్యార్థి విభాగపు ప్రధాన కార్యదర్శి పదవికి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నట్లు ఎంపిటిసి రమణ విలేకరుల సమావేశంలో తెలిపారు.

## పోలీస్ డిపార్ట్మెంట్‌కి కొత్త బొలెరో వాహనం



**వేముల మేజర్ న్యూస్:** వేముల మండలం లోని తుమ్మల పల్లి వద్ద ఉన్నటువంటి యురోనియం ప్రాజెక్ట్ పరిధిలోని ఎస్ఎంఎస్ కంపెనీ ఆర్థిక సౌజన్యంతో ఆదివారం ఉదయం పోలీస్ డిపార్ట్మెంట్ (ఆర్కేవ్యాలీ సీఐకి)13 లక్షల రూపాయలు తో కొత్త బొలెరో వాహనం ను కడప పార్లమెంట్ సభ్యులు వైఎస్ అవినాష్ రెడ్డి చేతుల మీదుగా ఎస్ఎంఎస్ కంపెనీ సివిఓ ఖలీల్ సౌదాగర్ అందజేశారు.కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి,పాడ ఓఎస్డీ అనిల్ కుమార్ రెడ్డి ఆదేశాలతో పోలీస్ డిపార్ట్మెంట్ (ఆర్కే వ్యాలీ సీఐకి) కొత్త బొలెరో వాహనంను ఎస్ఎంఎస్ కంపెనీ అధ్వర్యంలో అందజేసినట్లు ఎస్ఎంఎస్ కంపెనీ సివిఓ ఖలీల్ సౌదాగర్ పేర్కొన్నారు.గతంలో ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి ఆదేశాలతో సిఎస్ఆర్ నిధులతో అనేక అభివృద్ధి పనులు చేపట్టాం అని అలాగే రాబోయే కాలంలో మరిఇన్ని మంచి కార్యక్రమాలు చేస్తాం అని అన్నారు.పోలీస్ డిపార్ట్మెంట్ (ఆర్కే వ్యాలీ సీఐకి) కొత్త వాహనం అందజేసిన కార్యక్రమంలో వైఎస్ అభిషేక్ రెడ్డి,వేముల మండలం మాజీ వైస్ ఎంపీపీ మండల పరిశీలకులు లింగాల రామలింగ రెడ్డి,మార్కెట్ యార్డ్ ఛైర్మెన్ గోటూరు చిన్నప్ప ఉన్నారు.

## విద్యార్థుల భవిష్యత్తుకు దిక్సూచి కెరీర్ గైడెన్స్ పుస్తకం



**కలసపాడు మేజర్ న్యూస్ :** కలసపాడు మండలం లోని పెండ్లి మరి దగ్గర ఉన్న కస్తూరి గాంధీ పాఠశాల పదో తరగతి విద్యార్థుల భవిష్యత్తుకు కెరీర్ గైడెన్స్ పుస్తకము దిక్సూచి లాగా ఉపయోగపడుతుందని వివేకానంద ఫౌండేషన్ సంస్థ వ్యవస్థాపకులు పాపిజెన్ని రామకృష్ణారెడ్డి పేర్కొన్నా రు. ఆదివారం మండల పరిధిలోని పెండ్లిమర్రి గ్రామం వద్ద ఉన్న కస్తూర్బా గాంధీ పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు కెరీర్ గైడెన్స్ పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ పదో తరగతి పూర్తయిన తర్వాత విద్యార్థులు ఎలాంటి కోర్సుల్లో చేరాలి, ఎలాంటి విద్య ఉద్యోగ అవకాశాలు ఉంటాయి అనే అంశాల మీద అవగాహన కలిగి ఉండాలన్నారు. విద్యార్థులు తమ ఆసక్తితో పాటు సామర్థ్యాన్ని గుర్తెరిగి తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల మార్గనిర్దేశనంలో కోర్సులు ఎంచుకుంటే భవిష్యత్తు బంగారు బాట అవుతుందని విద్యార్థినులకు సూచించారు. పదో తరగతి జీవితానికి తొలిమెట్టు వంటిదని, అన్ని పై చదువులకు, ఉద్యోగాలకు ఈ మార్కులను కొలమానంగా తీసుకుంటారని పేర్కొన్నారు. విద్యార్థి దశ చాలా ముఖ్యమైనదని, సమయాన్ని వృధా చేసుకోకుండా శ్రద్ధగా చదువుకోవాలని సూచించారు. ప్రణాళిక బద్ధంగా చదువుకుని ఉన్నత లక్ష్యాలను సాధించాలన్నారు. అనంతరం పదో తరగతి చదువుతున్న 37 మంది బాలికలకు కెరీర్ గైడెన్స్ పుస్తకాలను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు కె. ప్రభావతి, సిబ్బంది బాలికలు పాల్గొన్నారు.

## నేడు కలెక్టరేట్లో "జగనన్నకు చెబుదాం - స్పందన" కార్యక్రమం

### -జిల్లా కలెక్టర్ అభిషిక్త్ కిషోర్



**అన్నమయ్య బ్యూరో, మేజర్ న్యూస్:** ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించి వాటిని పరిష్కరించేందుకు ఈ నెల 05న సోమవారం ఉదయం 10.00గం.ల నుండి "జగనన్నకు చెబుదాం - స్పందన" అర్జీల స్వీకరణ కార్యక్రమాన్ని రాయచోటి అన్నమయ్య జిల్లా కేంద్రంతో పాటు గ్రామ, మండల, డివిజన్ స్థాయిలో కూడా యధావిధిగా నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ అభిషిక్త్ కిషోర్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్జీదారులు తమ విజ్ఞప్తులను సంబంధిత గ్రామ, మండల, డివిజన్లలో అధికారులకు ఇవ్వాలని ఆయన సూచించారు. ముఖ్యంగా.. మండల, డివిజన్ స్థాయిలో సమస్యలు పరిష్కారం కాని అర్జీదారులే జిల్లా కేంద్రంలో జరిగే స్పందనకు రాగలరని తెలిపారు. అలాగే స్పందన కార్యక్రమం ప్రారంభానికి ముందు సోమవారం ఉదయం 9.45 గంటలకు అధికారులతో స్పందన పెండింగ్ దరఖాస్తులపై సమీక్ష సమావేశం నిర్వహిస్తామన్నారు. స్పందనకు సంబంధించి ఎస్ఎల్ఏ పరిధి దాటిన దరఖాస్తులు అన్నింటిని వెంటనే పరిష్కరించి పూర్తి సమాచారంతో సమావేశానికి హాజరుకావాలని అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. అలాగే స్థిరమైన అభివృద్ధి లక్ష్యాలపై కూడా సమీక్షిస్తామన్నారు. అధికారులతో సహా స్పందనలో పాల్గొనే ప్రతి ఒక్కరూ కొవిడ్ ప్రోటోకాల్ తప్పనిసరిగా పాటించాలని జిల్లా కలెక్టర్ ఓ ప్రకటనలో తెలిపారు.

## ఆర్యవైశ్యుల అభివృద్ధికి కృషి చేస్తా





**(మొదటి పేజీ తరువాయి)** వైకాపా పార్టీకి ఆర్యవైశ్యుల అండదండలు కలవని అదేవిధంగా రానున్న కాలంలో కూడా జగనన్నను మరోసారి ముఖ్యమంత్రి స్థానంలో నిలిచేందుకు ఆర్యవైశ్యులు తమ సహాయ సహకారాలు అందించాలని, ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైనటువంటి అధ్యక్షునికి మరియు కార్యవర్గ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఆర్యవైశ్య నూతన జిల్లా అధ్యక్షుడు రవికుమార్ మాట్లాడుతూ ఆర్యవైశ్యంగా అధ్యక్షుడిగా ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్క ఆర్య సోదర సోదరీమణులకు పేరుపేరునా ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ అభివృద్ధికి తోడ్పాటు అందించడంలో ధనవంతు సహాయ సహకారాలు అందించేందుకు ముందడుగు వేస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి ఏపీ సివిల్ సప్లై డైరెక్టర్ గంగాధర్ రెడ్డి, వైకాపా నాయకులు కరుణాకర్ , కౌన్సిలర్ కోడి రమణ, జే సి ఎస్ ఇంచార్జ్ పార్నపల్లి కిషోర్, లక్ష్మి భార్గవి, రాజేశ్వరి, గుల్జార్ బేగం, ప్రధాన కార్యదర్శి మిట్ట వెంకట శ్రీహరి, కోశాధికారి గంగాధర్, కరుణాకర్ మరియు ఆయా జిల్లా మరియు తాలూకా ఆర్యవైశ్య అధ్యక్షులు, ఆర్యవైశ్య సంఘ అనుబంధ సంస్థ సభ్యులు పాల్గొన్నారు



## పేదల సంక్షేమ సారధి సిఎం జగన్

**(మొదటి పేజీ తరువాయి)**సమీప గ్రామాల్లోనే వైద్య సేవలు అందేలా వైఎస్ఆర్ హెల్త్ క్లీనిక్ ఏర్పాటు చేసిందన్నారు. అలాగే ఆడుదాం-ఆంధ్ర క్రీడలతో గ్రామీణ ప్రాంతాల్లోని క్రీడాకారులను గుర్తించి వారిలో దాగి ఉన్న క్రీడా నైపుణ్యాన్ని వెలికితీసేందుకు కృషి చేసిందన్నారు. ఇవే కాకుండా ఆసరా, చేయూత, డ్వాక్రా రుణాలు, సున్నావడ్డీ, చేదోడు, పాలవెల్లువ వివిధ సంక్షేమ పథకాలు అమలు చేస్తూ ప్రతి పేదవాడి కళ్ళల్లో ఆనందం చూడటమే లక్ష్యంగా పాలన అందిస్తున్నట్లు వివరించారు. మనందరం సిఎం జగన్ ను ఆశీర్వదించి తిరిగి ముఖ్యమంత్రిగా చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

**ములకలచెరువు,మేజర్ న్యూస్:** ములకలచెరువు మండలం, సెంట్రల్ స్కూల్ పంచాయతీ, నల్లచెరువుపల్లికి చెందిన నరేందర్ రెడ్డి (25) వ్యవసాయం చేసుకుంటే జీవనం సాగిస్తున్నాడు. సెంట్రల్ స్కూల్ నుంచి ఇంటికి వెళుతుండగా మార్గ మధ్యలో మోరవపల్లి వద్ద ద్విచక్రర వాహనంను గుర్తు తెలియని వాహనం ఢీకోంది.ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన బాధితున్ని 108లో మదనపల్లి జిల్లా ఆస్పత్రికి తరలిస్తుండగా మృతి చెందాడు. ఘటనపై ఎస్సై సిటీ స్వామి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు తెలిపారు.

## అపరిశుభ్రతకు నిలయం ఎంపీడీవో కార్యాలయం

**(మొదటి పేజీ తరువాయి)**ఆవరణం రాత్రిపూట మందుబాబులకు నిలయంగా మారితే అక్కడ పనిచేసే అధికారులు కనీసం కార్యాలయ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవలసిన విషయాన్ని మరిచిపోవడం బాధాకరమని మండల ప్రజలు చర్చించుకుంటున్నారు ఇటీవల కురిసిన వర్షాలలో చిట్వేలి చెర్లోపల్లి లాంటి కొన్ని పంచాయతీల మినహా ఎక్కువ భాగం పంచాయతీలలో పరిశుభ్రతపై తీసుకోవలసిన కనీస చర్యలు కూడా తీసుకోవడం లేదని బ్లీచింగ్ చల్లడం స్ప్రే చేయడము లాంటివి పూర్తిగా మండలంలో మర్చిపోయినట్లు ఉందని ప్రజలు చర్చించుకుంటున్నారు తమ కార్యాలయ లోపలి భాగంలోనే ఈ విధంగా ఉంటే వారి పరిశుభ్రత పట్ల ఏ స్థాయిలో పనిచేస్తున్నారో అర్థమవుతుందని ప్రజలు చర్చించుకుంటున్నారు

## వైకాపా ఉన్మాద, పిరికిపంద పార్టీ

**(మొదటి పేజీ తరువాయి)**అందుకే షర్మిలపై వ్యక్తిగత విమర్శలు చేస్తుందని, సెల్ఫ్ గోల్ కొట్టుకుంటుందన్నారు. నేను 124 సార్లు బటన్ నొక్కినానని, మీరు కూడా రెండు సార్లు బటన్ నోక్కండని అని జగన్ ప్రజలను అడగడం విడ్డూరమన్నారు.15 మంది అధికార రాష్ట్ర ప్రతినిధులను డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి ప్రకటించారు. అలాగే అధికార ప్రతినిధులందరినీ తులసిరెడ్డి అభినందించారు. పార్టీ పటిష్టతకు అంకితభావంతో కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ధృవకుమార్ రెడ్డి, రామకృష్ణ, నరసింహారెడ్డి, అమర్నాథరెడ్డి, ఉత్తన్న, బాబు, సుబ్బరాయుడు, శివ, రవి, వినయ్, బద్రీ, రాఘవయ్య, వెంకటేష్, మహబూబ్ బాషా తదితర కాంగ్రెస్ శ్రేణులు పాల్గొన్నారు.

## వడ్డే ఓబన్న విగ్రహ ఆవిష్కరణకు తరలిరండి

**చిట్వేలి మేజర్ న్యూస్:** అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలం కోడూరు నియోజకవర్గంలోని వడ్డే కులస్తులు ఉన్నటువంటి ప్రతి ఒక్కరూ తమ కులములో ఉన్న గొప్ప యోధుడు స్వాతంత్ర సమరయోధుడిగా కీర్తించబడ్డ ఉయ్యాలవాడ నరసింహారెడ్డికి సైన్యాధ్యక్షుడిగా వడ్డీ ఓబన్న బ్రిటీష్ వారి పాలిట సింహస్వప్నమై మీరు మా దేశంలో ఉండడానికి వీలులేదని చీల్చి చెండాడిన గొప్ప యోధుడు. అలాంటి గొప్ప యోధుని మరిచిపోవడం చాలా దారుణమని వడ్డెర సోదరులు వారి అభిప్రాయాన్ని తెలియజేశా రు. కాబట్టి కోడూరు నియోజకవర్గంలో గవర్నమెంట్ హాస్పిటల్ ఎదురుగా ఫిబ్రవరి 15వ తేదీన ఉదయం 9 గంటలకు విగ్రహ ఆవిష్కరణ ఉంటుందని ఖచ్చితంగా వడ్డెర సోదరులు అందరూ విగ్రహ ఆవిష్కరణలో పాల్గొని విజయవంతం చేయవలసిందిగా వారు కోరారు. ఆయన 1807 జనవరి 11వ తేదీన జన్మించడం జరిగింది. 1846వ సంవత్సరంలోనే ఆయన బ్రిటిష్ వారిపై విరోచితంగా పోరాడుతూ మరణించడం జరిగింది కేవలం 43 సంవత్సరాల వయసులో వీరమరణం చెంది స్వాతంత్ర సమర యోధుల జాబితాలో ఆయన చోటు సంపాదించుకున్నాడు విగ్రహావిష్కరణ చేసి ఆయనకు ఘన నివాళి అర్పించడం జరుగుతుందని వారు తెలియజేశారు. వడ్డేర కులంలోని కొంతమంది ముఖ్య నాయకులు అన్ని వడ్డెర కులస్తులు ఉన్న గ్రామాలను పర్యటించి వారిలో చైతన్యం తీసుకువచ్చి వడ్డెర ఓబన్నవిగ్రహాన్ని నెలకొల్పి భావితరాలకు మనం తెలియజేయవలసిన ఆవశ్యకత ఉందని చైతన్య పరుస్తూ ప్రతి ఒక్కరూ విగ్రహ ఆవిష్కరణలో పాల్గొనాలని తెలియజేస్తున్నారు.

## పక్కా గృహాల రిజిస్ట్రేషన్ల ప్రక్రియ వేగవంతం

**సిద్దవటం మేజర్ న్యూస్:** సిద్దవటం మండలంలో ఆదివారం పక్కా గృహాల రిజిస్ట్రేషన్ల ప్రక్రియ వేగవంతంగా జరుగుతుంది. రాష్ట్ర ప్రభుత్వం జగనన్న లే ఔట్ కాలనీలలో లబ్ధిదారులు ఇచ్చిన నివేశనా స్థలాలకు సంబందించిన రిజిస్ట్రేషన్లను ప్రక్రియను ప్రతిష్టాత్మకంగా చేపట్టింది. ఈ మేరకు సిద్దవటం, పెద్దపల్లి గ్రామ సచివాలయాల్లో పంచాయతీ కార్యదర్శి ప్రసాద్ రెడ్డి, వీఆర్వో లు చెన్నకేశవులు, నాని లు లబ్ధిదారుల పక్కా గృహాల రిజిస్ట్రేషన్లను చేయించారు.

## రెవెన్యూ అక్రమార్కుల నుండి కాపాడండి

**పోరుమామిళ్ల మేజర్ న్యూస్:**కడప జిల్లా పోరుమామిళ్ల మండలం రంగసముద్రం గ్రామపంచాయతీ పరిధిలోని సర్వే నెంబర్ 1185/1 పోరుమామిళ్ల మండలం ఎన్ హెచ్ 167-బి రోడ్డు విస్తరణలో భాగంగా బాధితులకు అందే నష్టపరిహార డబ్బు కొరకు మండల సర్వేయర్ జానీ అక్రమార్కులకు ఇచ్చే తప్పుడు పత్రాలకు ముగింపు లభించింది. లంచాలకు అలవాటు పడి భారీ మొత్తంలో డబ్బులు తీసుకున్నట్లు వాపోయిన బాధితులకు ఆర్డిఓ పరిశీలించి తగు న్యాయం చేసి , అక్రమాలకు పాల్పడిన సర్వేయర్ జానీ ,గతంలో ఆర్ ఐ గా పనిచేసిన యానాదయ్య , వీఆర్వో రామలక్ష్మి లపై చర్యలు తీసుకునే విధంగా ఉన్నత అధికారులకు రిపోర్ట్ చేస్తూ నష్టపరిహారానికి సంబంధించిన డబ్బులకై అక్రమాలకు పాల్పడిన వీరపోగు బాల గురవయ్య, సగిలి విజయ్ కుమార్, వీరి తేరేసమ్మలపై క్రిమినల్ కేసులకు ఆర్డిఓ ఆదేశాలు జారీ చేశారు. ఈ అక్రమార్కులపై అధికారులు చర్యలు తీసుకుంటారో లేదో అనేది వేచి చూడాలి.

## దివ్యాంగులకు నిత్యావసరాల వితరణ



**పులివెందుల అర్బన్ మేజర్ న్యూస్:** ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షులుగా ఇటీవల ఎన్నికైన పులివెందుల ఆర్యవైశ్యసంఘం నాయకులు కొత్త రవికుమార్ నూతనంగా పదవీబాధ్యతల స్వీకరణ సందర్భంగా కొంతమంది దివ్యాంగులకు నిత్యవసర సరుకులు వితరణగా అందించి తన ఔదార్యాన్ని చాటుకున్నారు. స్థానిక రోటరీపురంలోని వాసవీ కళ్యాణమండపంలో నేడు ఆర్యవైశ్యసంఘం జిల్లాఅధ్యక్ష పదవీబాధ్యతలు స్వీకరించిన సందర్భాన్ని పురస్కరించుకుని, కొత్త రవికుమార్ 20మంది నిరుపేద వికలాంగులకు బియ్యం,నిత్యావసర సరుకులను ఆర్యవైశ్యసంఘం రాష్ట్ర నాయకుల చేతులమీదుగా పంపిణీ చేశారు. అంతకుమునుపు ప్రమాణ స్వీకారం అనంతరం వికలాంగుల నెట్ వర్క్ నాయకులు రవికుమార్ ను దుశ్శాలువాతో ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు. తన పదవీ స్వీకార ప్రమాణోత్సవం రోజే దివ్యాంగులకు ఒక మంచి సేవా కార్యక్రమాన్ని చేపట్టి, చేయూతనందించిన రవికుమార్ కు వికలాంగుల నెట్ వర్క్ రాష్ట్ర అధ్యక్షులు ఇరికిరెడ్డి రఘునాథరెడ్డి ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్యసంఘం రాష్ట్ర, జిల్లా స్థాయి నాయకులు వికలాంగుల నెట్ వర్క్ రాష్ట్ర అధ్యక్షులు ఇరికిరెడ్డి రఘునాథరెడ్డి, కార్యవర్గ సభ్యులు సునీల్ ,హరికృష్ణ ఎర్రిపల్లె సర్పంచ్ మల్లేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జనసేన పార్టీలో భారీ చేరికలు



**రాజంపేట ప్రతినిధి మేజర్ న్యూస్ :** రాజంపేట నియోజకవర్గ ఒంటిమిట్ట మండలం కోనరాజు పల్లి లోని గ్రామ పెద్దలు చిన్నసుబ్బయ్య, కదిరయ్య, గురువయ్య, మహిళలు నాగలక్ష్మి, కదిరమ్మ, సుప్రజ, యువత వెంకటసుబ్బయ్య, సతీష్, గిరి, గంగాధర్, మరియు 75 కుటుంబాలు దాదాపు 250 మంది గ్రామస్తులు మరియు మహిళలు రాజంపేట జనసేన పార్టీ సమన్వయకర్త అతికారి దినేష్ ఆధ్వర్యంలో జనసేన పార్టీలో చేరారు ఈ సందర్భంగా వారికి ఆయన జనసేన పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు మొదట గ్రామస్తులు అందరూ అతికారి దినేష్ గారికి బ్యాండ్ బాజాలతో సాధర స్వాగతం పలికి శాలువ గజమాలతో సత్కరించారు అనంతరం గ్రామ ప్రజలందరికీ భోజనం సదుపాయం కల్పించారు ఈ సందర్భంగా అతికారి దినేష్ మాట్లాడుతూ ఈరోజు కోనరాజు పల్లె గ్రామస్తులంతా జనసేన పార్టీ సిద్ధాంతాలు పవన్ కళ్యాణ్ గారి ఆశయాలు నచ్చి జనసేన పార్టీలో చేరడం చాలా సంతోషంగా ఉందని ఇది వైసీపీ పార్టీ పతనానికి నాంది అని బడుగు బలహీన వర్గాలకు ఈ వైసీపీ చేసింది ఏమీ లేదు అని ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు దారి మళ్లించి వారికి తీవ్ర అన్యాయం చేశారని మా ఎస్సీలు మా ఎస్టీలు మా బీసీలు అంటూ బస్సు యాత్రలు చేసిన ఈ వైసీపీ పెద్దలు దళితుల పైన పదివేల దాడులు చేసి అక్రమ కేసులు బనాయిచ్చి అనేకమంది దళిత సోదరులను హత్యలు చేయించి డోర్ డెలివరీ చేశారని ఇలాంటి అరాచక పాలన చేస్తున్న ఈ ప్రభుత్వాన్ని గద్ద దించే రోజుల దగ్గరలోనే ఉన్నాయని పార్టీలో చేరిన ప్రతి ఒక్క కార్యకర్త ఒక సైనికుడిలా పని చేసి జనసేన టిడిపి పార్టీలను బలపరిచి ప్రభుత్వ స్థాపనకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఒంటిమిట్ట మండల వీర మహిళ శ్రీమతి వరలక్ష్మి, జనసేన నాయకులు కొట్టే శ్రీహరి, పోలిశెట్టి శ్రీనివాసులు, గుగ్గిళ్ళ నాగార్జున, ఉపేంద్ర, మస్తాన్ రాయల్, నేతి వెంకటేష్, రత్నం, గుగ్గిల వెంకటేష్, సుబ్బయ్య, రమణ, సతీష్, వినయ్, తదితరులు పాల్గొన్నారు.

## చిన్న సింగన పల్లెలో గంగమ్మ తల్లికి బోనాలు

**దువ్వూరు, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని చిన్న సింగన పల్లె గ్రామంలో గంగమ్మ తల్లికి బోనాలు సమర్పించారు. ఆదివారం చిన్న సింగన పల్లె బెస్త సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున మహిళలు ఉదయం బోనాలను తల మీద పెట్టుకొని చిన్న సింగన పల్లె సమీపంలోని తెలుగంగ దగ్గర వెలసియున్న గంగమ్మ తల్లికి బోనాలను సమర్పించారు. ఈ బోనాలను సందర్భంగా గ్రామానికి చెందిన మహిళలు కోలాటం నిర్వహించారు. గంగమ్మ దేవాలయం దగ్గరికి పెద్ద ఎత్తున భక్తులు తరలి వెళ్లారు. వచ్చిన భక్తులందరికీ తీర్థ ప్రసాదాలు అందజేసినట్లు బెస్త సంఘం సభ్యులు తెలిపారు.



## పట్టణంలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి చొరవ చూపండి

**- కాంగ్రెస్ స్టేట్ ఓబీసీ అధికార ప్రతినిధి వేల్పుల శ్రీధర్ విజ్ఞప్తి**



**మదనపల్లె,మేజర్ న్యూస్ :** అన్నమయ్య జిల్లా,మదనపల్లి పట్టణంలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి ప్రజా ప్రతినిధులు,అధికారులు ప్రత్యేక చొరవ చూపాలని కాంగ్రెస్ పార్టీ స్టేట్ ఓబీసీ అధికార ప్రతినిధి వేల్పుల శ్రీధర్ విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా ఆదివారం ఆయన మాట్లాడుతూ మదనపల్లె పట్టణం శరవేగంగా అభివృద్ధి చెందుతోందని,దీనికితోడు జనాభా సైతం రెండింతల పెరిగిందన్నారు. అయితే అదేస్థాయిలో సమస్యలు సైతం పెరిగిపోయాయన్నారు.ముఖ్యంగా తాగునీటి సమస్య,ట్రాఫిక్ సమస్య,రోడ్లు గుంతలమయంగా మారడం తదితర సమస్యలు పట్టి పీడుస్తున్నాయన్నారు.ఈ సమస్యలపై అధికారులకు ప్రజలు ఎన్నిసార్లు విన్నవించినా స్పందించకపోవడం బాధాకరమన్నారు.ఇకపోతే సిల్క్ టౌనుగా ప్రసిద్ధిగాంచిన నీరుగట్టువారి పల్లెలో చేనేత రంగంపై ఆధారపడి ఎంతోమంది జీవిస్తున్నారని,వారు అనేక సమస్యలతో సతమతమవుతున్నారన్నారు.ముఖ్యంగా వారికి ఇళ్ల స్థలాలు మంజూరు చేయకపోవడం,మగ్గాలు ఏర్పాటు చేసుకునేందుకు లోన్లు మంజూరు చేయకపోవడంతో వారు అప్పుల ఊబిలో కూరుకుపోయి ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఆసియాలోనే అతిపెద్ద మదనపల్లె టమోటా మార్కెట్ యార్డుకు టమోటోలను తీసుకొచ్చే రైతులకు విశ్రాంతి భవనాలు,మౌలిక సదుపాయాలను కల్పించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు.ఇక పట్టణ శివారు ప్రాంతాలలో ఉన్న కాలనీలో సమస్యలు విలయతాండవం చేస్తున్నాయన్నారు.వర్షాకాలం వస్తే కాలనీలు బురదమయంగా మారడం,సరైన డ్రైనేజీ వ్యవస్థ లేనందువలన మురుగునీరు రోడ్డుపైనే ప్రవహిస్తుండడంతో ప్రజల రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఏర్పడుతున్నాయన్నారు.అంతేకాకుండా వీధిలైట్లు లేకపోవడంతో పిచ్చి మొక్కలు,ముళ్లపొదలు ఏపుగా పెరిగి పాములు,విష పురుగుల బెడదతో ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు.ఇప్పటికైనా పట్టణ ప్రజల శ్రేయస్సును దృష్టిలో ఉంచుకొని ఈ సమస్యలను ప్రజా ప్రతినిధులు,సంబంధిత అధికారులు వెంటనే పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు.

## పేదవారి ఇళ్లను కూలుస్తున్న అధికారులు

**బద్వేల్ మేజర్ న్యూస్ :** బద్వేల్ పట్టణంలోని క్రొత్తగా నిర్మిస్తున్నటువంటి ఆర్డిఓ ఆఫీస్ ప్రక్కన గత 20, 30 సంవత్సర నుంచి గుడిసెలు వేసుకుని రేకుల షెడ్లు వేసుకుని నివాసముంటూన్న బడుగు బలహీన వర్గాలను ముఖ్యంగా ఎస్సీ కమ్యూనిటీ వారిని భాకరాపేట ఓసి కాలనీవాసులు కొంతమంది ఈ స్థలాన్ని కబ్జా చేయాలని ఉద్దేశం తోటి ఇక్కడ ఆర్డిఓ ఆఫీస్ కొత్తగా కడుతున్నారు ఇక్కడ రేట్లు పెరుగుతాయి ఇక్కడ ఎస్సీ ఎస్టీ బీసీ వాళ్లు ఎవరు ఇక్కడ ఉండకూడదు అనే ఉద్దేశం తోటి ఈ యొక్క అగ్రకుల వ్యక్తులు అధికారులకు ఉసిగల్పుకొని 20 30 సంవత్సరాల నుంచి నివాసము ఉన్నటువంటి ఇండ్లను కూల్చివేయడం జరిగింది వారి యొక్క ఇండ్లలో ఉన్నటువంటి సామాన్లు కూడా తీసుకొనియకుండా ఇళ్లను కూల్చినటువంటి సమయం సందర్భం కనబడుతోంది ఇక్కడ ఇక్కడ నివాసం ఉంటున్నటువంటి వీరందరికీ కూడా గతంలో కొంతమందికి ఇళ్ల పట్టాలు ఇచ్చారు కొంతమందికి ఇంటి పన్ను కరెంటు బిల్లులు ఇచ్చారు అయినప్పటికీని వీరి స్థలాన్ని కాజేయాలని ఉద్దేశంతోటి వీరిపై అధికారులతో కలుసుకొని అగ్రకుల వ్యక్తులు పోలీసులతో కలిసి దాడికి దిగుతున్నారు ఈ విషయం పైన అక్కడున్నటువంటి గ్రామస్తులందరూ కలిసి ఆంధ్రప్రదేశ్ కన్జ్యూమర్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరంలో ఆశ్రయించడం జరిగింది ఈ యొక్క ఫోరమ్ తరఫున ప్రజల పక్షాన అధికారులను ప్రశ్నిస్తూ అయ్యా పేదవారు గత 30 సంవత్సరాలు నుంచి ఇంటికి వెళ్ళు కరెంట్ బిల్లు ఇంటి పన్ను ఇవన్నీ పెట్టుకొని జీవిస్తున్న వారికి ఆ స్థలము చెరువు పోరంపాకు ఈ రోజు అని మీకు కనపడిందా అదేవిధంగా ఈ మధ్యకాలంలో ఇదే చెరువునాక్రమించి ఇదే చెరువులోకి వచ్చినటువంటి వంకలను పూడిచేసి మిద్దెల మీద మిద్దెలు పిల్లర్లు ఏసి కడుతున్నారు మరి వారి దగ్గరికి ఎందుకు వెళ్ళటం లేదు మీరు మరి వారి పైన ఎందుకు కేసులు పెట్టడం లేదు మీరు మరి వారికున్న చెరువు వీరికి లేదా వీరికి ఉన్న చెరువు వారికి లేదా ఎందుకు ఈ విధంగా అధికారులు అదేపనిగా పనిగట్టుకొని ఈ బడుగు బలహీన వర్గాలు ఎవరైతే ఇక్కడ నివసిస్తున్నారో వీరికి ఎటువంటి నోటీసులు ఇవ్వకుండా వీరి ఇళ్లల్లో కూల్చడమే కాకుండా



వీరిని కొట్టను తిట్టడం కూడా జరుగుతా ఉంది ఎందుకని ఈ విధంగా ఈ యొక్క అధికారులు గానీ ఈ యొక్క అగ్రకులా వ్యక్తులు గాని ఎందుకు చేస్తున్నారు మరి ఈ విధంగా ఇక్కడున్నటువంటి పేదవారు మేము వదిలి వెళ్ళిపోతాము ఇది చెరువు పోరంపాకమైతే కానీ ఇక్కడ ఉన్నటువంటి బలహీన వర్గ బలహీనవర్గాలకే ఉన్నటువంటి ఇల్లు మాత్రమే చెరువు పోరంభాగమని మీకు కనపడిందా డబ్బున్న వ్యక్తులు బలాఢ్యులు రాజకీయ నాయకులు వీళ్ళకు ఇది చెరువు పోరంపాకు కాదా వారికి మాత్రం వేరేనా మాకు మాత్రం వేరేనా మీరు అధికారులు చెప్పినట్టు మేము పేదవారము వింటాము కానీ ఈ చెరువు పోరంపాకు ఈ కాలువలు ఆక్రమించి ఎవరైతే పెద్ద పెద్ద బిల్డింగ్ అప్పైర్ కట్టి ఉన్నారు వారి దగ్గర నుంచి మొత్తం అంత క్లీన్ చేసుకుంటారండి మేము కూడా మీకు సహకరిస్తాము అని చెప్పి ప్రజలు న్యాయం కోసం ప్రజలు తరపున మేము అధికారులను గట్టిగా ప్రశ్నిస్తున్నాము కాబట్టి ఈ విషయాన్ని ఎంత మేరకైనా తీసుకుపోయేదానికి మేము ముందుండి మా టీవీ ద్వారా న్యాయం జరిగేంతవరకు ప్రజల పక్షాన కోర్టు వెంబడి తిరిగి ఎవరైతే వీరికి అన్యాయం చేస్తున్నారో అది అధికారులు కానీ అనధికారులు గాని బలాటీలు గాని ఇతర కులస్తులు గాని వారికి శిక్ష పడే విధంగా మేము ముందుండి వెళ్తామని వారు తెలియజేశారు.



## 10 మంది జూదరులు అరెస్టు

**ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్:** ప్రొద్దుటూరు టూ టౌన్ పోలీసు స్టేషను పరిధిలో జూదమాడుతున్నారనే సమాచారంతో 10 మందిని అరెస్టు చేసి నగదు స్వాధీనం చేసుకున్నామని టూ టౌన్ సిఐ ఇబ్రహీం తెలిపారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ ప్రొద్దటూరు డిఎస్పీ ఆదేశాల మేరకు తాను, ఎస్సై తమ సిబ్బందితో కలిసి స్థానిక ఆర్టీసీ బస్టాండ్ వద్ద మంగతాయి అనే జూదం ఆడుచున్న పది మంది వ్యక్తులను అరెస్ట్ చేసి, వారి వద్ద నుండి రూ.52, 500/- లను స్వాధీనం చేసుకున్నామని వివరించారు. ఈ సందర్భముగా ప్రొద్దటూరు డిఎస్పీ మాట్లాడుతూ అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపైన కఠిన చర్యలు తీసుకుంటామని, ప్రజలు ఎవరైనా వారికి అసాంఘిక కార్యక్రమాల నిర్వహణపై సమచారం తెలిస్తే పోలీస్ వారికి అందజేయాలని కోరారు.

## ఆర్డిఓగా పదోన్నతి పొందిన తహసిల్దార్ రాంమోహన్

**రైల్వే కోడూరు మేజర్ న్యూస్:** గత కొన్ని సంవత్సరాలుగా రైల్వే కోడూరు మండలానికి తహసిల్దార్ గా పనిచేస్తున్న రాంమోహన్, పదోన్నతి కల్పిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేశారు.ఆయనకు రెవెన్యూ డివిజనల్ అధికారిగా పదోన్నతిపై తిరుపతికి వెళ్తున్న ఆయనకు రైల్వే కోడూరు రెవెన్యూ, డిప్యూటీ తహశీల్దార్ అమరేశ్వరి పూల బుకేతొ, సిబ్బంది శాలువాతో పూలమాలతో వీడ్కోలు కార్యక్రమాన్ని నిర్వహించి ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో కార్యలయ సిబ్బంది రెవెన్యూ ఇన్స్పెక్టర్ లు, సర్వేయర్స్, విఆర్ఓలు, విఆర్ఎలు రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## శాకాంబరి అవతారంలో అమ్మవారు



**లక్కిరెడ్డిపల్లి మేజర్ న్యూస్:**మండలంలోని అనంతపురం గ్రామంలో వెలసిన గంగమ్మ తల్లికి ఆదివారం భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారికి ఘనంగా పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వహణ అధికారి రవీంద్ర రాజు,ఆలయ చైర్మన్ సామల నరసింహారెడ్డిలు మాట్లాడుతూ జాతర సమీపిస్తుండడంతో అమ్మవారు ప్రతి ఆదివారం ఒక ప్రత్యేక అలంకరణం లో భక్తులకు దర్శనమిస్తున్నారు అని తెలిపారు. ఆదివారం శాకాంబరీ రూపంలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. భక్తుల సంఖ్య ప్రతివారం పెరుగుతుంది కాబట్టి దీంతో ఆలయ కమిటీ అన్ని ఏర్పాట్లు చేసి ఇలాంటి అవకాశం కలగకుండా చేస్తున్నామని తెలిపారు.ప్రతి ఆదివారం ఒక ప్రత్యేక అలంకారం చేసి భక్తులకు అమ్మవారి దర్శనం కల్పిస్తున్నామన్నారు. అమ్మవారి పారవేటి తిరుణాల సమీపిస్తుంది కావున అమ్మవారికి ప్రతివారం ప్రత్యేక అలంకారాలు చేసి పూజలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, సిబ్బంది మరియు భక్తులు పాల్గొన్నారు

## పంచాయతీ కార్యదర్శులకు పని ఒత్తిడికి గురిచేయడం తగదు

**అన్నమయ్య బ్యూరో, మేజర్ న్యూస్:** అన్నమయ్య జిల్లా లోని రాయచోటి నియోజకవర్గం లో కొన్ని మండలంలో గ్రేడ్ 2 మరియు గ్రేడ్ 3 గ్రామ పంచాయతీ ఖాళీలు ఉన్న చోట గ్రేడ్ 5 పంచాయతీ సెక్రటరీ లను ఇంచార్జి లు గా పెట్టి మండలం లోని సీనియర్ పంచాయతీ సెక్రటరీ లకు డిడిఓ ఆదికారాలు పంచాయతి బిల్స్ పెట్టె ఆదికారాలు కేటాయిచ్చి పని ఒత్తిడి మొత్తం గ్రేడ్ 5 పంచాయతీ సెక్రటరీ లకు కేటాయిస్తున్నారు. ఏది ఏమైనా ఒక పంచాయతీ నందు పంచాయతీ సెక్రటరీ లేనపుడు ఆమండలం లోని సీనియర్ పంచాయతి సెక్రటరీ లకు ఇంచార్జి బాధ్యతలు కేటాంచాలి లేదా %ఖాఔ% ఇంచార్జి ఏర్పాటు ప్రకారం పంచాయతి కార్య దర్శి లేని చోట పంచాయతి సెక్రటరీ గ్రేడ్ 6 (డిజిటల్ అసిస్టెంట్ ) వారిని ఇంచార్జి గా ఉపయోగిచుకోవాలి కానీ అన్నమయ్య జిల్లా లోని కొన్ని మండల్లాలో అధికారులు ఈ రూల్స్ అన్ని పక్కన పెట్టి గ్రేడ్ 5 పంచాయతి సెక్రటరీ ని రెండు మూడు గ్రామాలకు ఇంచార్జి లు గా పెట్టి వారిని పని ఒత్తిడి కి గురి అయేలా చేస్తున్నారనీ ఆరోపణలు వస్తున్నాయి. దీనికి సంబంధిత అధికారులు గమనించి పంచాయతీ సెక్రెటరీలకు పని భారం ఒత్తిడి లేకుండా వారి పనులు వారు చేసుకునేలా తగు చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత ఎంతైనా ఉందని పలువురు కోరుతున్నారు.

## నిరుద్యోగ యువతను దగా చేసిన జగన్

**-టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి మన్నూర్ అక్బర్**



**చెన్నూరు మేజర్ న్యూస్:** ప్రతి ఏటా జనవరిలో ఉద్యోగ ప్రకటన చేస్తానని ప్రగల్భాలు పలికి సీఎం జగన్ నిరుద్యోగ యువతను నిలువునా ముంచారని టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి మన్నూర్ అక్బర్ ఆరోపించారు.ఆదివారం ఆయన చెన్నూరులో విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రభుత్వం ఉద్యోగాలు కల్పన చేయలేక పోవటంతో యువతకు ఉద్యోగాలు రాక 1745 మంది బలవన్మరణాలకు పాల్పడ్డారన్నారు.దేశంలో 11 శాతం నిరుద్యోగ సమస్య ఉంటే వైసీపీ ప్రభుత్వంలో 24 శాతానికి ఏపిలో నిరుద్యోగ సమస్య పెరిగిందన్నారు.దేశంలో ఎక్కడ గంజాయి పట్టుబడిన దాని మూలాలు ఆంధ్రప్రదేశ్ లోనే ఉండటం ఈ ప్రభుత్వం అరాచక పాలనకు నిదర్శనమన్నారు. ఉపాధి అవకాశాలు లేఖ యువత గంజాయి మత్తులో మునిగి తెలుతున్నారని దీనిమూలంగా రాష్ట్రంలో క్రైమ్ పెరిగిందన్నారు.తెదేపా పాలనలో పెట్టుబడుల్లో ప్రథమ స్థానంలో ఉండే ఆంధ్రప్రదేశ్ నేడు వైకాపా పాలనలో స్మగ్గింగ్ లో ముందు వరుసలో నిలవడం సిగ్గుచేటన్నారు.ఈ సమావేశంలో టీడీపీ నాయకులు సుబ్రహ్మణ్యం,మంజూరు అహమ్మద్,ఖాదర్ సాహెబ్, లక్షుమయ్య,రోషన్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మార్పీఎస్ మండల కమిటీలు ఏర్పాటు

**యర్రగుంట్ల మేజర్ న్యూస్:** మండలంలోని వలస పల్లె గ్రామంలో ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు దండు వీరయ్య మాదిగ ఆదేశాల మేరకు కొమ్మల సహదేవుడు మాదిగ ఆధ్వర్యంలో గ్రామ కమిటీలు ఏర్పాటు చేశారు. ఈ కమిటీలలో భాగంగా అధ్యక్షులు బూచుపాటి రామాంజనేయులుమాదిగ మాట్లాడుతూ గ్రామ అధ్యక్షులుగా సుబ్బరాయుడు మాదిగ ఉపాధ్యక్షులుగా పుల్లయ్య మాదిగ,మహిళా అధ్యక్షురాలుగా సుమలత మాదిగ లను నియమించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జమ్మలమడుగు స్టూడెంట్ ఫెడరేషన్ అధ్యక్షులు కొమ్ము రఘురాముడు మాదిగ , మండల ఉపాధ్యక్షులు గుడిసె రామయ్య మాదిగ,ఉపాధ్యక్షుడు ప్రచార కార్యదర్శి చంద్ర ఓబులేసు మాదిగ , మాలపాడు గ్రామ అధ్యక్షులు నారాయణ మాదిగ , గంగరాజు మాదిగ ,మాతయ్య మాదిగ,సోమేశ్వరుడుమాదిగ , ప్రజలు మహిళలు విద్యార్థులు యువకులు పాల్గొన్నారు.



## నూతన టిడిపి కార్యాలయం ప్రారంభోత్సవం

**చిట్వేలి మేజర్ న్యూస్:** అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలంమండల పరిధిలోని స్థానిక కొత్త బస్టాండ్ నందు సోమవారం రైల్వేకోడూరు తెలుగుదేశంపార్టీ ఇన్చార్జి కస్తూరి విశ్వనాధ నాయుడు అధ్యక్షతన సోమవారం మధ్యాహ్నం 3.00 గంటలకు నూతన తెలుగుదేశంపార్టీ కార్యాలయం ప్రారంభోత్సవం జరగనుందని మండల తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు కె కె చౌదరి తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర యాదవ్, టిడిపి జిల్లా అధ్యక్షులు చమ్మర్తి జగన్ మోహన్ రాజు, తానా మాజీ అధ్యక్షులు వేమన సతీష్ గారు విచ్చేయుచున్నారు. అలాగే సాయంత్రం 5.00 గంటలకు జయహో బి.సి మీటింగ్ ఏర్పాటు చేయడం జరిగింది. కావున నియోజకవర్గ, మండల తెలుగుదేశం, జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ప్రతిఒక్కరూ పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపనిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి అనంతయ్య యాదవ్, రాజంపేట పార్లమెంట్ వాణిజ్య విభాగం కార్యనిర్వ హణ కార్యదర్శి బుంగటావుల రాజశేఖర్, నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు గుండాలయ్య యాదవ్, మండల సీనియర్ నాయకులు బి. సుబ్బనాగులు, దుగ్గిన వెంకటయ్య, మాచిన సుబ్బరామయ్య, బుర్రు సుబ్రమణ్యం యాదవ్, పార్లమెంట్ తెలుగుయువత అధికార ప్రతినిధి బాలకృష్ణ యాదవ్, మండల ఎస్.సి సెల్ అధ్యక్షులు దనాసి పెంచలయ్య పాల్గొన్నారు.

## టెన్త్ ప్రజ్ఞా వికాసం పరీక్షను విజయవంతం చేయండి

**ప్రొద్దుటూరు అర్బన్ మేజర్ న్యూస్:** మంగళవారం పదో తరగతి విద్యార్థులకు నిర్వహిస్తున్న ప్రజ్ఞ వికాస్ మోడల్ టెస్టు పరీక్షలను జయప్రదం చేయాలని ఎస్ఎఫ్ఐ, యుటిఎఫ్ ఆధ్వర్యంలో స్థానిక జీవన్ జ్యోతి పాఠశాల కరస్పాండెంట్ అమర్నాథ్ రెడ్డి, ఎస్ఎఫ్ఐ మాజీ రాష్ట్ర కమిటీ సభ్యులు గుర్రం డేవిడ్ రాజ్, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు రాహుల్ కరపత్రాలను విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగ, వారు మాట్లాడుతూ విద్యార్థులలో పబ్లిక్ పరీక్షలు అంటే భయం పోగొట్టేందుకు ఎస్ఎఫ్ఐ, యుటిఎఫ్ ప్రతి సంవత్సరం ప్రజ్ఞా వికాసం పరీక్షలు నిర్వహిస్తూ ఉందని, ఈ పరీక్ష పేపర్ను ప్రముఖ విద్యావేత్త కే.ఎస్ లక్ష్మణరావు తయారు చేయడం జరుగుతుంది. ఈ పరీక్ష 100 మార్కులకు ఆబ్జెక్టివ్ పద్ధతిలో ఉంటుందని తెలుగు 10, హిందీ 10, ఇంగ్లీష్ 20, మ్యాథ్స్ 20, పిఎస్ 10, ఎన్ఎస్ 10, సోషల్ 20 లకు ఉంటుంది. ఈ పరీక్ష ఫిబ్రవరి ఆరో తేదీ 2:00 నుండి 3:30 వరకు ఉంటుంది. ఈ పరీక్షల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు మండల స్థాయిలో మొదటి మూడు బహుమతులు, జిల్లా స్థాయిలో టాప్ 10



ప్రోత్సాహక బహుమతులు ఇవ్వడం జరుగుతుంది. ఈ పరీక్షకు 20 రూపాయలు ఎంట్రీ ఫీజు ఉంటుందని, జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థలలో చదివేటువంటి విద్యార్థులంతా ఈ పరీక్షలను ఉపయోగించుకొని ఈ పరీక్షలలో పాల్గొని జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు. మరిన్ని వివరాల 9502494474, 91606 14313, 82977 62173 ఈ నెంబర్లను సంప్రదించాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కిరణ్,ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

## వైసిపి మోసపూరిత మాటలు ప్రజలు నమ్మొద్దండి : మౌనిక రెడ్డి

ప్రొద్దుటూరు అర్బన్ మేజర్ న్యూస్: వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాలుగు సంవత్సరాల 11 నెలలు మోసం చేస్తూనే పాలన సాగించిందని ఎవరు వైసీపీ నాయకులు చెబుతున్న మాటలు నమ్మొద్దని టిడిపి ఇన్చార్జి సతీమణి జి. మౌనిక రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం పట్టణం లో విజయనగరం వీధి మోటు నుంచి 35 వ వార్డులో బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ప్రకటించిన మినీ మేనిఫెస్టోలోని పథకాల గురించి వివరించారు. మరో రెండు నెలల్లో జరగబోవు శాసనసభ ఎన్నికల్లో తన భర్త టిడిపి ఇన్చార్జ్ ప్రవీణ్ కుమార్ రెడ్డికి ఓటు వేసి ఎమ్మెల్యేగా గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక ఒక్క ఇల్లు కూడా నిర్మించి పేదలకు ఇవ్వలేకపోయారని తెలిపారు. అభివృద్ధిని పక్కనపెట్టి కేవలం ఓట్ల కోసమే లక్షల కోట్లు అప్పులు తెచ్చి ప్రజల పైన పథకాల పేరుతో భారం మోపుతున్నాడని , ఈ విషయాలన్నీ ప్రజలకు తెలియక ముఖ్యమంత్రి సొంత డబ్బు ఇస్తున్నారేమోనని అనుకుంటున్నారని ఇదంతా అవాస్తమని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి ఇంచార్జ్ ప్రవీణ్ కుమార్ రెడ్డి అక్క హరితా రెడ్డి, 35వ వార్డ్ సబ్బు, 37 పొట్టి పాటి గంగాధర్,41 వార్డ్ శూలం శివప్రసాద్, శూలం లక్ష్మీదేవి, మధుబాబు దేవాంగ రాష్ట్ర కమిటీ సభ్యులు, ఉమ్మడి నాగవేణి,మాజీ కౌన్సిలర్ భాగ్యమ్మ, రాష్ట్ర బిసి సెల్ కార్యదర్శి తాటి శ్రీనివాస్ యాదవ్, కడప పార్లమెంట్ అధికార ప్రతినిధి ఆవుల దస్తగిరయ్య,భగసింగ్ కాలనీ పట్నం మాబాష, గోపవరం గగ్గుటూరి గౌస్ మొహిద్దీన్, ద్వారకా నగర్ కిట్టు , గంగా సుధాకర్ యాదవ్,ఆచార్ల కాలనీ మార్తల ప్రతాపరెడ్డి, హోటల్ మధు,టిడిపి నాయకులు కార్యకర్తలు నందమూరి అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



## 250 మందికి ఉచిత వైద్య సేవలు

**సుండుపల్లె మేజర్ న్యూస్:** సుండుపల్లి మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి దగ్గర ఉన్న ప్రాథమిక పాఠశాలలో జేపీ మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి ఆధ్వర్యంలో 250 మందికి ఉచిత వైద్య సేవలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు ఈ సందర్భంగా బీపీ షుగర్ పరీక్షలతో పాటు డాక్టర్లు జయప్రకాశ్ రెడ్డి అబ్దుల్ ఘని పలు వ్యాధులకు చికిత్సలు అందించి పలు సూచనలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో మార్కెటింగ్ మేనేజర్ ప్రశాంత్ కుమార్ వైద్య సిబ్బంది పాల్గొన్నారు.






## పసుపు పంటను పరిశీలించిన ఏడీఏ

**సిద్దవటం మేజర్ న్యూస్:** సిద్దవటం మండలం పెద్దపల్లి రైతు భరోసా కేంద్రం పరిధిలోని నేకనాపురం గ్రామాలను ఏడీఏ నాగరాజు ఆదివారం సందర్శించారు. నమోదైన ఈ పంట వివరాలను తనిఖీ చేశారు. క్షేత్రస్థాయిలో పంట సాగు చేసిన వివరాలను ఆన్లైన్లో ఉన్న పంట వివరాలను పరిశీలించారు. పసుపు పంటను పరిశీలించి తెగుళ్ల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై రైతులకు సూచించారు. పసుపులో అధిక దిగుబడి సాధించేందుకు తీసుకోవాల్సిన చర్యలు గురించి తెలిపారు.

# విద్యావ్యవస్థలో పనిచేయడం సంతృప్తినిస్తోంది

### ఎంఈఓ వీరారెడ్డికి పదవి విరమణ వీడ్కోలు – వీరారెడ్డి సేవలు అభినందనీయం



**పులివెందుల మేజర్ న్యూస్ :** విద్యా వ్యవస్థలో విశేష సేవలందించి భావిభారత పౌరులను తీర్చిదిద్దే విద్యావ్యవస్థలో పనిచేసే రిటైర్డ్ కావడం ఆత్మసంతృప్తి కలిగిస్తుందని ఆదివారం జరిగినటువంటి పదవి విరమణ సందర్భంగా ఎంఈఓ వీరారెడ్డి పేర్కొన్నారు. వాటిలో భాగంగా ఆదివారం ఒక ప్రైవేట్ ఫంక్షన్ హాల్ నందు నిర్వహించినటువంటి ఎంఈఓ వీరారెడ్డి పదవి విరమణ కార్యక్రమంలో పులివెందుల వేంపల్లి వేమల మండల వ్యాప్తంగా ఉపాధ్యాయులు ఉపాధ్యాయినీలు ఎంఈఓ లు మరియు అధ్యాపక సిబ్బంది పాల్గొని ఎంఈఓ వీరారెడ్డికి ఘనంగా దుశాల్వా గజమాలతో సత్కరించి పదవి విరమణ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మున్సిపల్ ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి ఏపీ సివిల్ సప్లై గంగాధర్ రెడ్డి, కౌన్సిలర్ కోడి రమణ జే సి ఎస్ ఇంచార్జ్ పార్నపల్లి కిషోర్ లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రముఖులు మాట్లాడుతూ ఎంఈఓ వీరారెడ్డి పదవీకాలంలో ఎంతో సౌమ్యుడిగా పేరు ప్రఖ్యాతలు సాధించి, అందరి మన్ననలు పొందడం జరిగిందని, అదేవిధంగా వారి హయాంలో మండల వ్యాప్తంగా అనేక అభివృద్ధి పనులు రూపు దాల్చి ప్రారంభానికి నోచుకోని నేడు వారు కష్టించి అందిస్తున్నటువంటి ఫలాలను విద్యార్థిని విద్యార్థులు వినియోగపరచుకోవడం జరుగుతుం దని అన్నారు. వీరారెడ్డి పదవీకాలం స్వర్ణ యుగం లాంటిదని ఆయన హయాంలో పనిచేయడం అందరికీ ఆనందాన్ని కలిగిస్తోందని అన్నారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ టీచర్స్ ఫెడరేషన్ అధ్యక్షులు సి కె వెంకటనాథరెడ్డి, వారి సభ్యులు మరియు మండలాల ఎంఈఓ లు ఆధ్యాపక సిబ్బంది అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు



# రాజంపేట నియోజకవర్గంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జెండాను మరోసారి వేగర వేద్దాం



**రాజంపేట ప్రతినిధి మేజర్ న్యూస్ :** నందలూరు రాజంపేట మండలాల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులతో జిల్లా పరిషత్ చైర్మన్ ఆకేపాటి అమర్ నాథ్ రెడ్డి సోదరుడు ఆకేపాటి అనిల్ కుమార్ రెడ్డి ,శాసనసభ్యులు మేడ వెంకట మల్లికార్జున్ రెడ్డి సోదరుడు మేడ రఘునాథ్ రెడ్డి . ఆదివారం ఉదయం నందలూరు మండలం నాయకులతో ఎమ్మెల్యే కార్యాలయం నందు సమా వేశం నిర్వహించడం జరిగింది. తర్వాత రాజం పేట మండల సంబంధించిన నాయకులతో కళాం జలి గార్డెన్ యందు సమావేశం నిర్వహిం చడం జరిగింది. ఈ సందర్భంగా వాళ్లు మాట్లాడుతూ పేదవారికి మేలు జరగాలి పేదవారికి అందరికీ సంతోషంగా ఉండాలి అంటే మరోసారి జగనో ్మహన్ రెడ్డి ముఖ్యమంత్రి కావాలి ఇవాళ రాష్ట్రంలో గాని రాజంపేట నియోజకవర్గం లోని అనేక సంక్షేమ పథకాలు ద్వారా పేదలకు అండగా ఉంటున్నారు ఇవాళ అన్ని రకాల వర్గాల వారికి మేలుచేసేజగన్మోహన్ రెడ్డిని మరోసారి ముఖ్య మంత్రిగా చేసుకోవాలని అలాగే రాజంపేట నియో జకవర్గవైయస్సార్‌కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ అభ్యర్థిగా ఆకేపాటి అమర్ నాథ్ రెడ్డిని పార్లమెంట్ అభ్యర్థిగా పెద్దిరెడ్డి మిథున్ రెడ్డిని అత్యధిక భారీ మెజార్టీ గెలిపించుకొని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగ న్మోహన్‌రెడ్డికి కానుకగా ఇవ్వాలని వారు అన్నారు. ఈకార్యక్రమంలో రాజంపేట నందలూరు మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మున్సిపల్ చైర్మన్లు, మండల పరిషత్ అధ్యక్షులు, జిల్లా పరిషత్ మెం బర్లు,పార్టీ మండల అధ్యక్షులు, జెసిఎస్ కన్వీనర్లు, మున్సిపల్ కన్వీనర్లు, మున్సిపల్ కౌన్సి లర్స్,సర్పంచులు ఎంపీటీసీలు, మార్కెట్ యార్డ్ చైర్మన్లు, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్లు డీసీఎంఎస్ చైర్మన్, కార్పొరేషన్ డైరెక్టర్లు కార్య కర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



# ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ఆరోగ్యంపై అవగాహన ర్యాలీ




**చెన్నూరు మేజర్‌న్యూస్ :** మండలంలోని రామనపల్లి గ్రామంలో కోటిరెడ్డి ప్రభుత్వ మహిళా కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ వన్ ఆధ్వర్యంలో స్పెషల్ క్యాంపు నిర్వహించారు. అందులో భాగంగా ఆదివారం రామనపల్లె గ్రామంలో విద్యార్థులతో కలిసి హెల్త్ అవేర్నెస్ ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా వాలంటీర్లు గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్లి ప్రజలతో సంభాషించి వారి ఆరోగ్య సమస్యలను తెలుసుకుని మాస్కులను,ఐరన్ టాబ్లెట్లను పంచడం జరిగిందని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వి.సలీం భాష, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ జి.విజయలక్ష్మి దేవి తెలిపారు. ఈ ఆరోగ్య అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు వివిధ వ్యాధుల పట్ల తీసుకోవలసిన జాగ్రత్తల గురించి ఆహార నియమాల గురించి గ్రామీణ ప్రజలకు వివరించారు. ప్రజలు అనారోగ్య సమస్యలకు గురికాకుండా ముందు జాగ్రత్త చర్యగా వేసుకోవలసిన వ్యాధి నిరోధక టీకాల గురించి పరిసరాల పరిశుభ్రత గురించి వివరించారు.



# గ్రంథాలయానికి విద్యాసామాగ్రి వితరణ

### – దాతను ఘనంగా సన్మానించిన గ్రంథాలయ అధికారిణి

**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** పట్టణంలోనే ప్రధాన గ్రంథాలయ శాఖనందు చదవడం మాకిష్టం కార్యక్రమంలో భాగంగా ఆదివారం గ్రంథాలయ పాఠకుడైన వ్యాపారవేత్త నందకిషోర్ విద్యా సామాగ్రిని వితరణగా అంద జేశారు. ఈ సందర్భంగా నందకిషోర్ మాట్లాడుతూ రాబోవు పరీక్షలను దృష్టిలో ఉంచుకొని గ్రంథాలయానికి 50 మంది పిల్లలకు అవసరమైన జామెంట్రీ బాక్స్,బుక్స్ పెన్నులను అందించటం జరిగిందన్నారు. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథిలుగా డాక్టర్ రాధిక సైకియాట్రిస్ట్ ఆమె భర్త కిరణ్ కుమార్ మెడికల్ ఆఫీసర్,బి.కొత్తకోట హాజరుకాగా ముఖ్య అతిథిలుగా సహదేవరావు,రిటైర్డ్ కమిషనర్,తిరుపతి రావు రిటైర్డ్ బ్యాంక్ మేనేజర్,ప్రముఖ రచయిత టి.ఎస్.ఎ.కృష్ణమూర్తి,రెడ్డప్ప టీచర్,మధన్ మోహన్ టీచర్ తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా గ్రంథాలయ అధికారిణి ఆర్.వసంత కుమారి మాట్లాడుతూ గ్రంథాలయం అభివృద్ధికి దాతల సహకారం మరువలేనిదన్నారు. గ్రంథాలయానికి వచ్చే పాఠకుల కోసం మెరుగైన కల్పించడం జరిగిందన్నారు. గ్రంథాలయాన్ని పాఠకులు, నిరుద్యోగులు,విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్ర మంలో సిబ్బంది ప్రమీల,జయమ్మపాఠకులు పాల్గొన్నారు.



# మిట్స్ ఎంసీఏ విద్యార్థుల సేవా గుణం

### – వెలుగు సంస్థకు బియ్యం బస్తాలు,పుస్తకాలు వితరణ



**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** కురబలకోట మండలం,అంగళ్లు సమీపంలో గల మదనపల్లెఇనిస్టిట్యూట్‌ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (మిట్స్ కళాశాల) ఎం.సి.ఏ విభాగంలో మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థులు మదనపల్లె పట్టణం అమ్మచెరువుమిట్టనందుగలవెలుగుసంస్థకు హెల్పింగ్ హ్యాండ్స్ కార్యక్రమంలో భాగంగా కళాశాల విద్యార్థులు బియ్యం బస్తాలు,నోట్ పుస్తకాలు వితరణ గావించారు. వెలుగు పాఠశాలలో చదువుతున్న 100 మంది విద్యార్థులకు పెన్ను,మెటీరియల్స్,ఆట బొమ్మలు మొదలైనవి అందజేశారు. రూ. 18,650/– విలువైన వస్తువులను బియ్యం బస్తాలు విద్యార్థులు అందజేసినట్లు ఏం.సి.ఏ విభాగాధిపతి డాక్టర్ నవీన్ కుమార్ అన్నారు. ఇందులో భాగంగా చిన్నారులు, వృద్ధులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎం.సి.ఏ విభాగము అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ మరథముత్తు విద్యార్థులు పాల్గొన్నారు

# కాంగ్రెస్ పార్టీ పట్టణ ఉపాధ్యక్షులుగా మహ్మాద్ రఫీ



అధ్యక్షుడి చేతులమీదుగా నియామక పత్రాన్ని అందుకుంటున్న దృశ్యం

**రాయచోటి, మేజర్‌న్యూస్:** కాంగ్రెస్ పార్టీ రాయచోటి పట్టణ ఉపాధ్యక్షులుగా పట్టణానికి చెందిన సీనియర్ కార్యకర్త మహమ్మద్ రఫీ నీ నియమించిన అన్నమయ్య డిసిసి అధ్యక్షుడు షేక్ అల్లాబకష్ ఆదివారం తమ పార్టీ కార్యాలయంలో నియామక పత్రాన్ని అందించారు. గత 5 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతూ పార్టీ నిర్వహించే కార్యక్రమాల్లో పాల్గొంటూ పార్టీ బలోపేతానికి విశేష కృషి చేస్తూ పట్టణ,నియోజకవర్గ స్థాయిలలో పార్టీ అభివృద్ధి కోసం కృషి చేస్తున్న రఫీ సేవలు పార్టీకి మరింత అవసరం అని గుర్తించినపార్టీఅధ్యక్షుడుఈమేరకు నిర్ణయం తీసుకున్నారు. ఈ సందర్భంగా మహమ్మద్ రఫీ మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మీడియా చైర్మన్ తులసి రెడ్డి,రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జంగా గౌతమ్, డీసీసీ అధ్యక్షుడు షేక్ అల్లాబకష్,రాష్ట్ర మైనార్టీ విభాగం వైస్ చైర్మన్ కొత్వాల్ మహమ్మద్ రఫీ, జిల్లా మైనార్టీ చైర్మన్ ఆడిటర్ మన్సూర్ అలీ ఖాన్,జిల్లాచీఫ్‌సెక్రెటరీ అమీర్ భాష, పట్టణ అధ్యక్షుడు ఖాదర్ ఖాన్,సెక్రెటరీ బషీర్,జిల్లా జనరల్ సెక్రెటరీ మహమ్మద్ అలీ ఖాన్ లకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలుతెలియజేశారు. అలాగేతనపైనమ్మకంతోఇచ్చినఈపదవికి ఎటు వంటి విమర్శలు లేకుండా భవిష్యత్తులో పార్టీ అభివృద్ధి కోసం కృషి చేస్తానని ఆయనచెప్పారు. కార్యక్రమంలోరాష్ట్ర మహిళా సెక్రెటరీ రమణి పాల్గొన్నారు.

# వైకాపా నాయకులు చెన్నారెడ్డికి నివాళులర్పించిన ఎమ్మెల్యే రఘురామిరెడ్డి



**దువ్వూరు, మేజర్ న్యూస్:** మండల పరిధిలోని బయనపల్లె గ్రామానికి చెందిన వైకాపా నాయకులు గ్రామ సర్పంచ్ ముదిరెడ్డి నరసింహారెడ్డి తండ్రి చెన్నారెడ్డి ఆదివారం మరణం చెందారు. విషయం తెలుసుకున్న మైదుకూరు శాసనసభ్యులు శెట్టిపల్లె రఘురామిరెడ్డి బయనపల్లె గ్రామానికి వెళ్లి చెన్నారెడ్డి మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అలాగే వారి కుటుంబ సభ్యులను కలిసి మాట్లాడారు. ఎమ్మెల్యే రఘురామిరెడ్డి వెంట ఎంపీపీ కానాల జయచంద్రారెడ్డి, వైకాపా మండల కన్వీనర్ చిరాకి మహబూబ్బాషా, వైకాపా నాయకులు సానేపల్లి కిరణ్ కుమార్ రెడ్డి, శ్రీనివాసులు యాదవ్ పాల్గొన్నారు.

# వసతిగృహాలను సందర్శించిన బి.సి సంక్షేమ సంఘం నాయకులు


బీసీ గురుకుల హాస్టల్లో మెనూ పరిశీలిస్తున్న దృశ్యం

**నందలూరు (మేజర్ న్యూస్):** నందలూరు బి.సి బాలుర వసతి గృహాన్ని బి.సి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు దుడం రెడ్డి బాబు,జాతీయ బి.సి సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రచార కార్యదర్శి బద్వేలు గురుమూర్తి నందలూరు బీసీ బాలుర వసతి గృహాన్ని సందర్శించి విద్యార్థుల వసతి సౌకర్యాలను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వసతి గృహంలో విద్యార్థులు ఎవ్వరు కూడ లేకపోవడం అరకొర వసతులతో కూడిన ప్రైవేటు వసతి గృహంలో విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు.ఇన్చార్జి హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ అందుబాటులో లేకపోవడం,రాత్రులలో విద్యార్థులు వసతి గృహంలో నిద్రించకుండా ఇళ్లకు వెళ్లడం లాంటి అనేక సమస్యలు గుర్తించిఆవేదనవ్యక్తంచేశారు. సంబంధిత అధికారులు పై సమస్యల నివారణకు తగుచర్యలు తీసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో కడప నగర బి.సి సంక్షేమ సంఘం అధ్యక్షులు యస్.యం.డి యూసఫ్, పాల్గొన్నారు.

## ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి పుట్టినరోజు వేడుక


కేక్ కట్ చేస్తున్న కాంగ్రెస్ పార్టీ శ్రేణులు

**రాయచోటి, మేజర్‌న్యూస్:** ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి కె.సి. వేణుగోపాల్ పుట్టినరోజు వేడుకలను డిసిసి అధ్యక్షుడు షేక్ అల్లాబకష్ ఆదివారం తమ పార్టీ కార్యాలయంలో పార్టీ శ్రేణుల మధ్య కేక్ కట్ చేసి ఒకరికొకరు తినిపించుకొని ఎంతో ఆనందంగా, సంతోషంగా, ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేసి వేణుగోపాల్ ఆయురారోగ్యాలతో వంద పుట్టినరోజులు సుఖ సంతోషాలతో జరుపుకోవాలని కోరుకున్నారు. ఏఐసిసి కార్యదర్శి సేవలు పార్టీకి ఎంతో అవసరమని, మరిన్ని సేవలు కాంగ్రెస్ పార్టీకి అందించాలని కోరారు.రాష్ట్ర మైనార్టీ విభాగం వైస్ చైర్మన్ కొత్వాల్ మహమ్మద్ రఫీ, మహిళ విభాగం రాష్ట్ర కార్యదర్శి రమణి,జిల్లా చీఫ్ సెక్రెటరీ అమీర్ భాష, జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు చెన్న కృష్ణ, పట్టణ అధ్యక్షుడు ఖాదర్ ఖాన్,సెక్రటరీ బషీర్,జిల్లా జనరల్ సెక్రెటరీ మహమ్మద్ అలీ ఖాన్ , డీసీసీ సహాయ కార్యదర్శి చాంద్ బాషా, మండల ప్రెసిడెంట్ హాఫిజుల్లా, సద్దాం తదితరులు పాల్గొన్నారు.

# పల్లెపల్లెకి బిజెపి

### గడపగడపకు కమలంకార్యక్రమం- పోతుగుంట రమేష్‌నాయుడు

**రాజంపేట ప్రతినిధి మేజర్ న్యూస్ :** రాజంపేటలోని బిజెపి కార్యాలయంలో కార్యకర్తల సమావేశంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ,నంద్యాల జిల్లా ఇంచార్జ్ పోతు గుంట రమేష్ నాయుడు మాట్లాడుతూ ఈనెల 9,10,11 తేదీలలో పల్లెకపోదాం బిజెపి కార్యక్రమం దేశవ్యాప్తంగా నిర్వహించడం జరుగుతుందని అన్నారు దేశంలో ఉన్న బాధ్యత గల ప్రతి కార్యకర్త కూడా ఆ మూడు రోజులు వారికి కేటాయించిన గ్రామంలో లోకి వెళ్లి పనిచేయాలని ఈ సందర్భంగా వారు తెలియజేశారు నరేంద్ర మోడీ గారు గత పది సంవత్సరాల్లో చేసిన అభివృద్ధి వివిధ సంక్షేమ పథకాలు గూర్చి ప్రతి ఇంటికి వెళ్లి వివరించడమే కాకుండా కేంద్ర ప్రభుత్వం ద్వారా లబ్ధి పొందిన లబ్ధిదారులందరినీ కూడా వ్యక్తిగతంగా కలిసి మోడీ చేసిన అభివృద్ధి గురించి సంక్షేమం గురించి వారికి వివరించి రాబోవు ఎన్నికల్లో బిజెపిని గెలిపించాలని ప్రతి ఓటర్ను కోరాలని ఈ సందర్భంగా వారు తెలియజేశారు. ఇంటింటికీ మోదీ సాందేశాయి గ్రామాం అభివృద్ధి చాంద్ధతే దేశం అభివృద్ధి చెందుతుందని అన్నారు. మోదీ కల - ప్రతి గ్రామాం అభివృద్ధి చాందలినీ వారు పని చేస్తున్నారు, కావున పల్లె పల్లెకు బిజెపి ఇంటింటికి కమలం ఇదే మన ఎన్నికల నినాదంగా ప్రతి ఒక్కరు పని చేయాలని రాష్ట్రంలో ఉన్నటువంటి అవినీతి అసమర్ధ ప్రభుత్వాన్ని కుకటవేలతో ప్రకలించడానికి ప్రతి కార్యకర్త ఒక సైనికుడిగా పనిచేసి ఈ రాష్ట్రంలో ఉన్నటువంటి వైసీపీ ప్రభుత్వాన్ని ఇంటికి సాగనంపడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఈ సందర్భంగా వారు తెలియజేశారు ఈ కార్యక్రమంలో బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్రఅధికార ప్రతినిధి పట్టుపోగుల ఆదినారాయణ పట్టణ ప్రధాన కార్యదర్శి జీకే నాగరాజు పట్టణ కార్యదర్శి పెనుగొండ రమణ పార్లమెంట్ నాయకులు తోట నగేష్ బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పి సూర్యచంద్ర పాల్గొన్నారు



## స్పోర్ట్స్ లో గెలిచిన క్రీడాకారులను అభినందిస్తూ ఆర్థిక సాయం అందించిను పుట్టా సుధాకర్ యాదవ్




**మైదుకూరు మేజర్ న్యూస్ :** ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంలో చాపాడు మండలం అన్నవరం గ్రామ పంచాయతీకి చెందిన అమ్మాయి ల జట్టు ఖోఖో లో నియోజకవర్గస్థాయిలో మొదటి స్థానం ఇదే గ్రామానికి చెందిన అబ్బాయిలు జట్టు ఖోఖో పోటీలలో రెండవ స్థానం నియోజకవర్గస్థాయిలో గెలవడం జరిగినది. గెలిచిన క్రీడాకారులను ప్రోత్సహించే భాగంగా అమ్మాయిలకి నియోజకవర్గ స్థాయిలో మొదటి స్థానం వచ్చినందుకు గాను అమ్మాయి ఖోఖో క్రీడాకారులకు 25000 ఆర్థిక సహాయం అదేవిధంగా అబ్బాయిలు నియోజకవర్గ స్థాయిలో రెండవ స్థానం గెలిచినందు గాను 25 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించి క్రీడాకారులు ప్రోత్సహించారు అంతేకాకుండా భవిష్యత్తులో మరిన్ని క్రీడల్లో బాగా పాల్గొని పథకాలు పొంది నియోజకవర్గానికి మంచి పేరు సంపాదించాలని కోరారు జిల్లా స్థాయిలో రాష్ట్ర స్థాయిలో క్రీడలలో కూడా ఇదేవిధంగా మొదటి స్థానం రావాలని ఆకాంక్షచడం జరిగింది. అమ్మాయిల జట్టు అబ్బాయిల జట్టుకు అందజేసిన ప్రోత్సాహ నిధిని ఆ గ్రామపంచాయతీ లోనీ అభివృద్ధి కార్యక్రమాలకు వాడుకుంటా మని క్రీడాకారులు చెప్పడంతో సుధాకర్ యాదవ్ అభినందించడం జరిగినది. క్రీడాకారులకు ఈ సేవాదుప్పదం ఉండడం చాలా సంతోషకరమని ఇలాగేమరిన్ని బహుమతులు పొందాలని కోరడమైనది.చాపాడు మండల తెలుగుదేశం పార్టీ మండలఅధ్యక్షుడుపల్లవోలుసుధాకర్ రెడ్డి లోకేశ్వర్ రెడ్డి,దువ్వూరు మండల తెలుగుదేశం పార్టీమండల అధ్యక్షుడు బోరెడ్డి వెంకటరమణారెడ్డి పాపినేని రాంబాబు, తాహిర్ హుస్సేన్, అందే శ్రీనివాసులు, నాగేశ్వరరావు,నాగరాజుగడ్డం ప్రసాద్ పాల్గొన్నారు

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించుకోవడం సంతోషకరం



**సిద్దవటం మేజర్‌న్యూస్ :** పూర్వవిద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించుకోవడం సంతోషకరమని సిద్దవటం జెడ్పీ ఉన్నత పాఠశాల ప్రధానో పాధ్యాయుడు శ్రీరాములు అన్నారు. మండలకేంద్రమైన సిద్దవటం జెడ్పీ ఉన్నత పాఠశాలలో ఆదివారం 1994-95 బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం జరిగింది. ఈ సందర్బంగా పూర్వపు విద్యార్థులు పరిచయ కార్యక్రమం నిర్వహించి వారు వారి పిల్లల స్థితి గతులను వివరించారు. అనంతరం జెడ్పీ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీరాములు మాట్లాడుతూ గతంలో ప్రభుత్వ పాఠశాలల్లో క్రమశిక్షణతో కూడిన విద్య ఉండేదని, ఉపాధ్యాయల పట్ల విద్యార్థులకు భయం, భక్తి ఉండేదన్నారు. దీంతో ఎంతో మంది విద్యార్థులు ప్రయోజకులై గొప్ప గొప్ప పదవుల్లో, ఉన్నత స్థానాల్లో కొనసాగుతున్నారన్నారు. ప్రస్తుతం ప్రవేటు పాఠశాలలు ఎక్కువగా ఉన్నాయన్నారు. విద్యా వ్యవస్థలో ప్రస్తుతం వచ్చిన మార్పుల వల్ల విద్యార్థులను దండించలేని పరిస్థితి నెలకొందన్నారు. మారిన టెక్నాలజీ కారణంగా విద్యార్థులు సెల్ ఫోన్లు, ఇంటర్నెట్ లకు అలవాటు పడి, చెడు వ్యాసనాలకు బానిసలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తల్లిదండ్రులు సమాజంలో వారి పిల్లలను క్రమశిక్షణ నేర్పించి మంచి పౌరులుగా తీర్చి దిద్దాలన్నారు. తల్లిదండ్రులు మంచి సంబంధాలు వచ్చాయని చిన్న వయస్సులోనే బాల్య వివాహాలు చేస్తున్నారని అలా బాల్య వివాహాలు చెయ్యడం నేరమన్నారు. పూర్వపు ఉపాధ్యాయులు మర్రి రెడ్డి, సుబ్బరాయుడు, చెన్నయ్య లు మాట్లాడుతూ పూర్వపు విద్యార్థులను కలుసుకోవడం ఆనందంగా ఉందన్నారు. పూర్వపు ఉపాధ్యాయులు మర్రి రెడ్డి, సుబ్బరాయుడు, చెన్నయ్య తో పాటుగా స్థానిక ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీరాములు కు పూర్వపు విద్యార్థులు శాలువా కప్పి పూల మాలతో సన్మానించి గిఫ్ట్ ను అందజేశారు.

## పుట్టా సుధాకర్ యాదవ్ సమక్షంలో 30 కుటుంబాలు వైఎస్ఆర్సిపి నుండి తెలుగుదేశం పార్టీలోకి చేరిక



**దువ్వూరు, మేజర్ న్యూస్:**
మండల కేంద్రమైన దువ్వూరు గ్రామానికి చెందిన కోనేటి హరినాథ్ అతని అనుచరులు తిరుమల తిరుపతి దేవస్థానం మాజీ చైర్మన్, మైదుకురు తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ పుట్ట సుధాకర్ యాదవ్ ఆధ్వర్యంలో చేరారు. ఆదివారం ప్రొద్దుటూరు పట్టణంలోని పుట్ట సుధాకర్ యాదవ్ స్వగృహంలో కోనేటి హరినాథ్ తో పాటు కోనేటి విజయ్, కోనేటి పాములేటి, కోనేటి నడిపి, నరసయ్య , నాగరాజు, కోనేటి నరసింహ, కోకల హరినారాయణ ఎనమల రాజ,రాజా రమణయ్య, సొద్దల నాగేంద్ర, అబ్బిరెడ్డి గురివిరెడ్డి, చింతమాను మహానంది, ఉమ్మడి అఖిల్, సుద్దల మురళి, ఎర్రగుంట్ల గుర్రప్ప, బెల్లంకొండ సాయి, బండి రమేష్, దుర్గ మస్తాన్, పుల్లయ్య, సున్నం నరసింహులు, నరేంద్ర, కోనేటి బాలుడు ,పోకల జయన్న, పోకలు గురుశేఖర్ తో పాటువారిఅనుచర వర్గం వైఎస్ఆర్సిపి నుండి తెలుగుదేశం పార్టీలోకి చేరడం జరిగినది.ఈ కార్యక్రమంలో దువ్వూరు మండల తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు బోరెడ్డి వెంకట రమణారెడ్డి ,చాపాడు తెలుగుదేశం పార్టీ మండలఅధ్యక్షుడుపల్లవోలుసుధాకర్ రెడ్డి, పాపినేని రాంబాబు, తాహిర్ హుస్సేన్, అందే శ్రీనివాసులు,నాగేశ్వరరావు,తదితరులు పాల్గొన్నారు

## పుస్తక పఠనంతో ఉజ్వల భవిష్యత్తు సాధ్యమంటున్న రెడ్డి కొట్టాల ఉపాధ్యాయ బృందం



**కాశీనాయన మేజర్‌న్యూస్ :**
కాశినాయన మండలం రెడ్డి కొట్టాలగ్రామంలోని ప్రాథమికొన్నత పాఠశాలలోపుస్తక పఠనంతో విద్యార్థుల భవిష్యత్తు ఉజ్వలంగా ఉంటుందని రాష్ట్రపతి అవార్డు గ్రహీత దాదాపీర్,జన విజ్ఞాన వేదిక జిల్లా కార్యవర్గ సభ్యులు ఖాసీం వల్లి తెలిపారు. ఆదివారం కాశినాయన మండలంలోని రెడ్డి కొట్టాల ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యార్థులకు ఉయ్ లవ్ రీడింగ్ కార్యక్రమం నిర్వహించారు. హరిత ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ ఫణి రాజకుమార్ రెడ్డి కొట్టాల ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటుచేసిన గ్రంథాలయంలోని పుస్తకాలను విద్యార్థులు ఉత్సాహంగా చదివారు.ఈ కార్యక్ర మాన్ని జనవిజ్ఞాన వేదిక జిల్లా కార్యవర్గ సభ్యులు ఖాసీం వల్లి పరిశీలించారు. ఈ సందర్భంగా ఖాసీం వల్లి విద్యార్థులతో మాట్లాడుతూ ఉయ్ లవ్ రీడింగ్ కార్యక్రమంలో భాగంగా కథలు, పాట లు తదితర పోటీలునిర్వహించిబహుమతులు అందజేస్తానన్నారు. పుస్తక పఠనం తో సంభాషణ చాతుర్యం పెరుగుతుందన్నారు.పుస్తక పఠనంతో భవిష్యత్తులో విద్యార్థులు ట్రబుల్ షూటర్స్‌గా తయారవుతారన్నారు. హరిత ఫౌండేషన్ ఏర్పాటు చేసిన గ్రంథాలయంలోని ప్రతి పుస్తకాన్ని విద్యార్థులు చదవాలన్నారు. పాఠశాలలో గ్రంథాలయాన్ని ఏర్పాటు చేసిన హరిత ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ ఫణి రాజకుమార్ కు రాష్ట్రపతి అవార్డు గ్రహీత దాదా పీర్, విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు.

# అభివృద్ధి సంక్షేమమే జగనన్న ధ్యేయం

### – కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి

**వేంపల్లె మేజర్ న్యూస్:** అభివృద్ధి, సంక్షేమమే రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ధ్యేయమని కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం మండలంలోని రామిరెడ్డిపల్లి గ్రామంలో రూ. 9.60 కోట్ల వ్యయంతో నూతనంగా నిర్మించిన బ్రిడ్జి, బైపాస్ రోడ్డు, గ్రామ సచివాలయం, రైతు భరోసా కేంద్రం, వైయస్సార్ హెల్త్ క్లినిక్ సెంటర్ లను పాడా ఓఎస్డి అనిల్ కుమార్ రెడ్డి, ఆర్టీసీ చైర్మన్ మల్లికార్జునరెడ్డి, మాజీ డిసిసి బ్యాంకు చైర్మన్ తిరుపాల్ రెడ్డిలతో కలిసి ఎంపి ప్రారంభించారు. అనంతరం స్థానిక ఎంపీటీసీ చంద్రఓబుల్ రెడ్డి తనసొంత స్థలంలో ఏర్పాటుచేసిన వైయస్సార్ విగ్రహాన్ని వారు ఆవిష్కరించారు. ఆ గ్రామ ప్రజలు, మహిళలు హారతులు పట్టి పూలమాలలతో ఎంపి అవినాష్ రెడ్డిని ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎంపీ అవినాష్ రెడ్డి మాట్లాడుతూ గాంధీజీ కలలుగన్న గ్రామ స్వరాజ్యమే లక్ష్యంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పాలన సాగిస్తున్నారన్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా



మన రాష్ట్రంలో వాలంటీర్ల వ్యవస్థను తీసుకువచ్చి ఇంటి ముంగిటకే సంక్షేమ పథకాలు అమలు చేస్తూ దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నారన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఇంటి వద్దకే సంక్షేమ పథకాలు అందిస్తున్న ఘనత సీఎం జగన్ కు మాత్రమే దక్కిందన్నారు. గత టిడిపి ప్రభుత్వ హయాంలో జన్మభూమి కమిటీల పేరుతో ప్రభుత్వ పాలనను భ్రష్టు పట్టించారని... ప్రస్తుతం టిడిపి నేతలు వాలంటీర్ల వ్యవస్థపై లేని ఆరోపణలు చేయడం హాస్యాస్పదమన్నారు. కులమతాలకు అతీతంగా ప్రభుత్వ పథకాలాన్ని అర్హులైన పేదలందరికీ అందాలనే సదాశయంతో సీఎం జగనన్న వాలంటీర్ల వ్యవస్థను తీసుకొచ్చారన్నారు. వైఎస్ఆర్సిపి ప్రభుత్వంలో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు చూసి ఓర్వలేక పోతున్నారని.. టిడిపి నేతలు తమ ఉనికిని చాటుకునేందుకు నీచ రాజకీయాలకు పాల్పడుతున్నారని ఆయన విమర్శించారు. ప్రతిపక్షాల కుట్రలను తిప్పి కొట్టాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. అంతేకాకుండా గ్రామాల్లోని ప్రతి పేదవాడికి కార్పొరేట్ వైద్యం అందాలనే లక్ష్యంతో వైఎస్ఆర్ హెల్త్ క్లినిక్ లను ఏర్పాటు చేశారన్నారు. గత టిడిపి హయాంలో రైతులకు గిట్టుబాటు ధరలేక, దిగుబడి రాక ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి ఉండేదనీ, ఇప్పుడు అలాంటి పరిస్థితి లేదని రైతులకు ఇచ్చిన మాట ప్రకారం రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతులకు గిట్టుబాటు ధర కల్పిస్తూ.. వారికి నాణ్యమైన ఎరువులు, విత్తనాలు, పంటల బీమా,



ఇన్పుట్ సబ్సిడీ తదితర వాటిని కల్పిస్తోందన్నారు. అనంతరం ఆ గ్రామంలోని సమస్యలపై ప్రజల వద్ద నుంచి అర్జీలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటిసి ఎమ్. రవికుమార్ రెడ్డి, వైకాపా మండల కన్వీనర్లు కె.చంద్ర ఓబుల్ రెడ్డి, సాంబశివారెడ్డి, రఘునాథ్ రెడ్డి, జేసిఎస్ మండల కన్వీనర్ ఆర్.శ్రీనివాసులు, వేంపల్లె ఎంపిపి ఎన్. లక్ష్మిగాయిత్రీ, మాజీ సొసైటీ అధ్యక్షుడు యల్లారెడ్డి, సర్పంచులు రాంప్రసాద్ రెడ్డి, జగన్నాథ్ రెడ్డి, మాజీ సర్పంచ్ ఆంజనేయరెడ్డి, ఆర్ఎల్వీ ప్రసాద్ రెడ్డి, కడప ఆర్డీవో ధర్మ చంద్రారెడ్డి, ఆర్,బి ఇఇ సిద్ధారెడ్డి, వైఎస్ఆర్సిపి నాయకులు వేల్పుల రామలింగేశ్వరరెడ్డి, రాజారెడ్డి, శ్రీనివాసరెడ్డి, రాఘవరెడ్డి, రామకృష్ణారెడ్డి, ఓబుల్ రెడ్డి, వెంకటరామిరెడ్డి, భాస్కర్ రెడ్డి, మండల స్థాయి అధికారులు తదితర ఎంపీటీసీలు, నాయకులు, కార్యకర్తలు,అభిమానులుపెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## మదనపల్లెలో జయహొ బీసీ సదస్సు గ్రాండ్ సక్సెస్

### – రానున్న ఎన్నికల్లో బిసిల సత్తా చాటాలని నేతల పిలుపు



**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** అన్నమయ్య జిల్లా, మదనపల్లె పట్టణంలో ఆదివారం జరిగిన జయహొ బిసి కార్యక్రమం జయప్రదమైంది. తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో బిసిలు కదం తొక్కారు.స్థానిక చౌడేశ్వరి సర్కిల్ నుండి మదనపల్లె నియోజకవర్గ టిడిపి కార్యాలయం వరకు జయహొ బీసీ కార్యక్రమంలో భాగంగా నియోజక వర్గం ఇంచార్జి మాజీ ఎమ్మెల్యే దొమ్మలపాటి రమేష్ ఆధ్వర్యంలో భారీ సంఖ్యలో బిసిలు ప్రదర్శనగా సమావేశానికి చేరుకొన్నారు. ఆదివారం మదనపల్లి నియోజకవర్గ కార్యాలయం నందు మదనపల్లె రూరల్ మండలం,మదనపల్లె పట్టణ జయహొ బీసీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మదనపల్లె మాజీ శాసనసభ్యులు,నియోజకవర్గ ఇంచార్జి దొమ్మలపాటి రమేష్,యువ నాయకులు దొమ్మలపాటి యశశ్వి రాజ్,జనసేన నాయకులు శ్రీరామ రామాంజనేయులు,దారం హరిప్రసాద్, టిడిపి బిసి సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు తులసి తుల సిధర్ నాయుడు,మోడెం సిద్ధప్ప,అన్నమయ్య జిల్లా అధ్యక్షులు సురేంద్ర యాదవ్, మదనపల్లి నియోజకవర్గం అధ్యక్షులు ముసలికుంట నాగయ్య,బెస్త సాధి కార సమితి జిల్లా అధ్యక్షులు దుర్గాప్రసాద్, మదనపల్లి పట్టణ అధ్యక్షులు భవాని ప్రసాద్, ఉపాధ్యక్షులు యర్రబల్లి వెంకటరమణ రెడ్డి,చేనేత సంఘం నాయకులు బొమ్మిశెట్టి పురుషోత్తం,డ్యాన్స్ రెడ్డెన్న,ముద్ధిమడుగు రామ్మూర్తి,కంచెర్ల మల్లికా ర్జున నాయుడు,తట్టి వేణుగోపాల్ రెడ్డి,గురునాథ్ యాదవ్,చెంద్రాయుడు,సికిందర్ తదితరులు హాజరయ్యారు.ఈ సందర్భంగా దొమ్మలపాటి రమేష్ మాట్లాడుతూ బిసిలందరు ఐకమత్యంగా ఏకతాటిపైకి వచ్చి తెలుగుదేశం పార్టీని రానున్న ఎన్నికల్లో గెలిపించుకోవాలనిపిలుపునిచ్చారు.తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి బీసీలకు వెన్ను దన్నుగా నిలిచిందని గుర్తు చేశారు.రాష్ట్ర ప్రభుత్వం నేటికీ 13 లక్షల కోట్లు అప్పులు చేసి కొంత భాగం మాత్రమే పేదలకు పంచి మిగిలినది పక్కదారి పట్టించారని విమర్శించారు.దేశంలో రాజధాని లేని రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ మాత్రమేన న్నారు.రానున్న 70 రోజుల్లో ప్రతి ఒక్క కార్యకర్త సైనికుడై పార్టీ కోసం శ్రమించాలని,అప్పుడే పార్టీ విజయం సాధించిఅధికారంలోకి వస్తుందన్నారు. అనంతరం జనసేన నాయకులు శ్రీరామ రామాం జనేయులు మాట్లాడుతూవైకాపాపాలనలో బీసీలకు ఒరిగిందేమీ లేదన్నారు.బీసీలను అణగ దొక్కిన త్వరలో జరగబోయే ఎన్నికల్లో వైకాపా ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని,టిడిపి-జనసేనఓటమిఅభ్యర్థి గెలుపునకు కృషి చేయాలని పిలుపునిచ్చారు.బిసి నాయకులు మాట్లాడుతూ బీసీలు అంటే బ్యాక్వర్డ్ కాస్ట్ కాదని బ్యాక్‌బోన్ క్యాస్ట్ అని స్పష్టం చేశారు. తెలుగుదేశం పార్టీ అంటే బీసీలని,బీసీలు వుండే పార్టీతెలుగు దేశంమాత్రమేనన్నారు.బీసీల సంక్షేమం అభివృద్ధి చేసే ఏకైక పార్టీ తెలుగుదేశం మాత్రమే నని,చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయితేనే బీసీలకలలుసాకారంఅవుతాయని పేర్కొ న్నారు.ఈ కార్యక్రమంలో పెద్దఎత్తున మదనపల్లె రూరల్‌మం డలం పట్టణబీసీనాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# భావితరాలకు మార్గదర్శకుడు చంద్రబాబు

### ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి చంద్రబాబు తోనే సాధ్యం – బీటెక్ రవికి ఘనస్వాగతంతో పలికిన అక్కుల గారి విజయ్ కుమార్

**పులివెందుల రూరల్ మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ అభివృద్ధితో భావితరాలకు మార్గదర్శకంగా నిలిచేది చంద్రబాబు మాత్రమేనని వైకాపా హయాంలో అన్ని రంగాలు అధోగతి పాలు కావడం జరిగిందని బాబుకి షూరిటీ భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమంలో పులివెందుల టిడిపి ఇంచార్జ్ బీటెక్ రవి పేర్కొన్నారు. ఆదివారం పులివెందుల పట్టణ పరిధిలోని రోటరీ పురం నందు బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమాల్లో భాగంగా రోటరీ పురానికి చేరుకున్నటువంటి టిడిపి ఇన్చార్జి బీటెక్ రవికి తెలుగుదేశం ప్రధాన కార్యదర్శి అక్కులు గారి విజయ్ విజయ్ ఆధ్వర్యంలో ఘనస్వాగతం



పలికారుఈకార్యక్రమాల్లోభాగంగా టిడిపి మేనిఫెస్టోను ఇంటింటికి తిరుగుతూ ప్రస్తుత ప్రభుత్వ తీరును వాటి వైఫల్యాలను తెలియజేస్తూనే తెలుగుదేశం అధికారంలోకి వస్తే చేపట్టబోయే అభివృద్ధి పనుల గురించి మరి ముఖ్యంగా అమ్మకు వందనంకార్యక్రమంద్వారా మహిళలను ప్రాధాన్యతనిస్తూ చేపట్టబోయే సంక్షేమ పథకాలను వివరిస్తూ రానున్న సార్వత్ర ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ సైకిల్ గుర్తుకు ఓటు వేసి పట్టం కట్టి వైకాపా అసమర్ధ పాలనకు చరమగీతం పాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బ్రాహ్మణపల్లి వెంకట్రామిరెడ్డి, నల్లగారి భాస్కర్ రెడ్డి, నాగరాజు, మా భాష, కొరియర్ ప్రసాద్, ఖాసిం వలి, తూగుట్ల మధు ,తూగుట్ల రాఘవరెడ్డి, ఇతర టిడిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు

## బలిజ కులస్తులు ఆర్థికంగా, సామాజికంగా, విద్యాపరంగా ముందుకు ఎదగాలి

### ఏపీ స్టేట్ కాపునాడు రాష్ట్ర అధ్యక్షులు విపి. నారాయణస్వామి రాయల్



**కడప మేజర్ న్యూస్ :** గ్రేటర్ రాయలసీమ లో బలిజ కులస్తులు దాదాపు 36 లక్షల మంది ఉన్నారు.ఈ బలిజ కులస్తులు ఆర్థికంగా, సామాజికంగా, విద్యాపరంగా ఎంతో వెనుకబడి ఉన్నారు.వారందరు ముందుకు ఎదగాలని ఆంధ్రప్రదేశ్ కాపునాడు రాష్ట్ర అధ్యక్షులు విపీ. నారాయణస్వామి అన్నారు.ఆదివారం ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ ఈ ఆరు జిల్లాల బలిజలందరూ త్వరలో ఒక సమావేశం జరుపుటకు నిశ్చయించు ఉన్నామన్నారు. అలాగే ఏపీ స్టేట్ కాపునాడు తన కమిటీని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఇందులో భాగంగా గ్రేటర్ రాయల సీమ అధ్యక్షులుగా గాజులపల్లి సుబ్బరాయుడు, గ్రేటర్ రాయలసీమ ప్రధాన కార్యదర్శిగా అబ్బిశెట్టి వెంకటేశ్వర్లు, వైయస్సార్ కడప జిల్లాకు అధ్యక్షులుగా నాగేల్ల సుబ్బనరసింహులు లకు నియామక పత్రాలు అందజేయడం జరిగిందన్నారు. ఈ ఆరు జిల్లాల అధ్యక్షులు కలుపుకొని గ్రామ, మండల, జిల్లా అధ్యక్షుల తో గ్రేటర్ రాయలసీమ మహాసభ ను జరుపుటకు త్వరలో నిర్ణయిస్తామని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో కాను పూరి కృష్ణమూర్తి, యు. వెంకటసుబ్బయ్య, అను గోలు సురేష్ పాల్గొన్నారు

## ప్రజలందరికి గంగమ్మ తల్లి ఆశీస్సులు నిండుగా కలగాలి



**వీరబల్లి మేజర్‌న్యూస్ :** అన్నమయ్య జిల్లా వీరబల్లి మండలం మట్లి పంచాయితీ మట్లి వడ్డీ పల్లెలో శ్రీ గంగమ్మ తల్లి కి ఆదివారం గ్రామస్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ పూజా కార్యక్రమాలకు ఆ గ్రామ సర్పంచ్ నాగార్జున ఆచారి తో పాటు నాయకులు కార్యకర్తలు భక్తులు. పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు అదేవిధంగా ప్రతి ఏడాది ఫిబ్రవరి నెలలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తామని గ్రామస్తులు తెలిపారు ఈ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన వారికి అమ్మవారి ఆశీస్సులు అన్నివేళలా ఉంటాయని అనుకున్న కోరికలు తక్షణమే తీరుతాయని కావున ప్రతి ఒక్కరు అమ్మవారిని దర్శించుకుని కోరికలు తీర్చుకోవాలని గ్రామస్తులు తెలిపారు అదే విధంగా ఆలయ అభివృద్ధి కోసం ఎవరైనాదాతలు సహకారం ఎంతో ముఖ్యమని తెలిపారు ఆదివారం ఉదయం నుండిఅమ్మవారికివేదపండితులచే ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం విచ్చేసిన భక్తులకు అన్నదాన కార్యక్రమాలు కూడా ఏర్పాటు చేశారు అమ్మవారి దర్శనం కోసం వందలాది మంది అమ్మవారిని దర్శించుకున్నారు.

## మనిషికి ఆకలి తీర్చడం పుణ్యకార్యం

### శ్రీ వెంకటలక్ష్మి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అన్నదానం..

**కడప మేజర్‌న్యూస్ :** కొంతమందికైనా ఆకలి తీర్చాలి అనే గొప్ప సంకల్పంతో కాజీపేటలో గుడి, చర్చి, మసీదుల దగ్గర ఉన్న అభాగ్యులకు శ్రీ వెంకటలక్ష్మి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అన్నదానం చేయడం జరిగింది, వారం వారం అన్నదాన కార్యక్రమంలో భాగంగా ఆదివారం మహమ్మద్ హుస్సేన్, వీర ప్రసాద్, శివారెడ్డి, సునీల్, నవనీశ్వర్ రెడ్డి, సుదర్శన్ రెడ్డి, పెంచలయ్య సభ్యులతో కలిసి శ్రీ వెంకటలక్ష్మి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కూన ఈశ్వర్ రెడ్డి అన్నం ప్యాకెట్స్ పంచడం జరిగిందని తెలిపారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి మనిషి కష్టపడేది ఆకలి కోసమే కానీ అభాగ్యులైన వారి పరిస్థితి ఎలా అని, కొంతమందికైనా ఆకలి తీర్చాలి అని మా ట్రస్ట్ శ్రీ వెంకటలక్ష్మి చారిటబుల్ తరపున అన్నదానం చేయడం జరిగిం దన్నారు, సేవ దృక్పథంతో కార్యక్రమాల్లో భాగంగా అన్నదాన కార్యక్రమం చేయడం జరిగిందని పేర్కొన్నారు, ప్రతి ఒక్కరూ మనకున్న దాంట్లో మరొకరికి సహాయపడాలని ఆయన తెలిపారు, అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి నా అభినందనలు కృతజ్ఞతలు అన్నారు..







## రానున్న ఎన్నికలలో వైసిపికి ఓటమి తప్పదు

### -భూపేష్ రెడ్డి

**యర్రగుంట్ల మేజర్ న్యూస్:** మండల పరిధిలోని ఎం వి రాయలసీమ థర్మల్ పవర్ ప్రాజెక్ట్ నందు ఆదివారం బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించిన జమ్మలమడుగు తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి రామిరెడ్డి నాయకులు యువకులతో కలిసి ప్రతి ఇంటికి వెళ్లి ఆప్యాయంగా పలకరిస్తూ చంద్రబాబు ప్రవేశపెట్టిన మినీ మేనిఫెస్టోలోని అంశాలను వివరిస్తూ కరపత్రాలను అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సీఎం జగన్మోహన్ రెడ్డి రాష్ట్ర ప్రజలకు ఏమి చేయకపోగా ఎన్నికలు సమీపిస్తున్న ఏదో రకంగా ప్రజలను మభ్యపెట్టి కోట్లు దండుకోవాలని సిద్ధం పేరుతో సభలు నిర్వహిస్తున్నారని, ఎన్ని చేసినా రాష్ట్ర ప్రజలు వైసిపి ప్రభుత్వాన్ని తరిమి కొట్టి తెలుగుదేశం జనసేన పార్టీలతో కూడిన ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు సంసిద్ధంగా ఉందన్నారు. ఎన్నికలలో ముద్దులు పెట్టి అందలమెక్కిన జగన్మోహన్ రెడ్డి కి రానున్న ఎన్నికలలో పిడుగులు తప్పన్నారు. జమ్మలమడుగు నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ జెండాను ఎగరవేసి చంద్రబాబుకు గిఫ్టుగా ఇచ్చి నా సత్తా చాటేందుకు సంసిద్ధంగా ఉన్నామన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఇంచార్జ్ జయరాం రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి రమణారెడ్డి, మండల తెలుగుదేశం పార్టీ బాధ్యులు మోహన్ రెడ్డి,సుధాకర్ రెడ్డి, జనసేన పార్టీ కన్వీనర్ జగదీష్ సుబ్బరాయుడు, రంగనాయకులు శ్రీనివాసులు, రమణయ్య (మాజీ ఎంపీటీసీ) తెలుగుదేశం పార్టీ జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## వందల మంది ఒకేసారి వస్తే రిజిస్ట్రేషన్ ఎలా చేస్తారు

### -సర్వర్ పని చేయక టిక్కెట్లు -సబ్ రిజిస్టర్ గురుస్వామి



**అన్నమయ్య బ్యూరో, మేజర్ న్యూస్:** అన్నమయ్య జిల్లా రాయచోటిలోని సబ్ రిజిస్టర్ కార్యాలయం వద్ద ఆదివారం జగనన్న కాలనీలోని లబ్ధిదారులు ఒక్కసారిగా రిజిస్ట్రేషన్ కోసం రావడంతో కార్యాలయం ఒక్క సారిగా దద్దరిల్లి పోయింది. రాష్ట్ర ప్రభుత్వం జగనన్న కాలనీ వాసులకు రిజిస్ట్రేషన్లు చేయాలని ఆదేశాలు ఇవ్వడంతో గ్రామపంచాయతీ, గ్రామాల్లోని వార్డులోని సచివాలయాలలో రిజిస్ట్రేషన్ చేయాల్సి ఉండగా అక్కడ సచివాలయాల్లో కొందరికి అవగాహన లోపం కారణంగా రిజిస్ట్రేషన్లు చేయలేకపోవడంతో అందరిని రాయచోటిలోని సబ్ రిజిస్టర్ కార్యాలయం వద్దకు వెళ్ళమని చెప్పడంతో ఒక్కసారిగా వందలాదిమంది లబ్ధిదారులు కార్యాలయం చుట్టూ ముట్టారు దీంతో సబ్ రిజిస్టర్ కార్యాలయంలో సిబ్బంది ఏమీ చేయలేక వచ్చిన లబ్ధిదారులను చూసి అవాక్కయ్యారు. ఇంత మందికి ఒకేసారి చేయాలంటే ఎలా చేస్తారు విడతల వారీగా రావచ్చు కదా అని సబ్ రిజిస్టర్ సిబ్బంది చెప్తున్నారు. రోజుకు కొందరు చొప్పున వచ్చినా చేసేవారని దీనికి తోడు సర్వర్ కూడా పని చేయకపోవడం లబ్ధిదారులకు శాపంగా మారింది. ఏది ఏమైనా సెలవుదినం రోజు సిబ్బంది ఇబ్బందులు తప్పలేదు రాయచోటి సబ్ రిజిస్టర్ కార్యాలయం వద్ద నెలకొన్న ఉద్రిక్తత వాతావరణం స్థలాల రిజిస్ట్రేషన్ కోసం సబ్ రిజిస్టర్ కార్యాలయాన్ని చుట్టుముట్టిన జగనన్న కాలనీల లబ్ధిదారులు. వందలాది మంది లబ్ధిదారుల కార్యాలయానికి చేరుకోవడంతో కిక్కిరిసిపోయిన కార్యాలయ ఆవరణ%శీ% చంటి బిడ్డల తోవచ్చిన తల్లులు వాలంటరీల తప్పిదం వల్ల తలెత్తిన సమస్య సక్రమంగా పనిచేయని సర్వర్లు తలలు పట్టుకుంటున్న సబ్ రిజిస్ట్రారు కార్యాలయ సిబ్బంది.

### సూర్య పాఠకులకు విజ్ఞప్తి

సూర్య పత్రికకు ప్రజలే మార్గదర్శకులు. నేటి దినపత్రిక సూర్యలో ప్రచురితమయ్యే కథనాలు, వార్తలు మీకు నచ్చిన, నచ్చని అంశాలను ఎప్పటికప్పుడు మా దృష్టికి తీసుకువస్తే మేము వార్తలను మరింత ఆసక్తికరంగా తీర్చిదిద్దడానికి వీలవుతుంది.

9885404140 ఫోన్ నెంబర్‌కు ప్రతి రోజూ ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల మధ్య మీ అభిప్రాయాలు తెలియజేయవచ్చు. మీరు చెప్పేది క్లుప్తంగా సూటిగా పద్ధతిగా వుండాలి. ఇప్పటికే చాలా మంది పంపుతున్న విమర్శలు, సూచనలు మాకు బాగా ఉపయోగప డుతున్నాయి. వారందరికీ కృతజ్ఞతలు.

అభిప్రాయాలు పంపదలిస్తే...

**ప్రజా స్పందన, నేటి దినపత్రిక సూర్య**
వైఎస్ఆర్ కడప, అన్నమయ్య జిల్లాలు
8074010854,9885404140
ఈ నెంబర్లకు సంప్రదించండి


# విలేఖరులు కావలెను

17 సంవత్సరాలుగా వెలువడుతున్న ప్రముఖ తెలుగు దినపత్రికలో పనిచేయడానికి మండల, నియోజకవర్గ, జిల్లా స్థాయిలో విలేఖరి, ఆర్.సి. ఇన్‌చార్జి, స్టాఫ్ రిపోర్టర్‌గా పని చేయడానికి వెంటనే దరఖాస్తు చేసుకోండి.

**కడప జిల్లా**
**కడప నియోజకవర్గంలో**
కడప సిటీ, క్రైం
టౌన్, అర్బన్
**జమ్మలమడుగు నియోజకవర్గంలో**
జమ్మలమడుగు అర్బన్,
మైలవరం,
పెద్దముడియం

**ప్రొద్దుటూరు నియోజకవర్గంలో**
ప్రొద్దుటూరు రూరల్, అర్బన్
**మైదుకూరు నియోజకవర్గంలో**
చాపాడు, ఖాజీపేట,
బీ మఠం
**బద్వేలు నియోజకవర్గంలో**
బద్వేలు ఆర్సీ ఇన్‌చార్జ్
బద్వేలు టౌన్

**అన్నమయ్య జిల్లా**
**రాయచోటిలో**
రాయచోటి క్రైం, సంబేపల్లి
**పీలేరు నియోజకవర్గంలో**
గుర్రంకొండ
**రాజంపేట నియోజకవర్గంలో**
ఒంటిమిట్ట, వీరబల్లి
ఓబులవారిపల్లి, పెనగలూరు

**మదనపల్లి నియోజకవర్గంలో**
మదనపల్లి రూరల్, అర్బన్, క్రైం,
రామసముద్రం
**తంబళ్లపల్లె నియోజకవర్గంలో**
పిటియం
కడప వైఎస్సార్, అన్నమయ్య జిల్లాలలో అన్ని కేంద్రాల్లో పని చేయడానికి ఆసక్తి కలిగిన అనుభవజ్ఞులైన వారు సంప్రదించ వచ్చును.

సూర్య
**యన్.ఆరీఫ్ అలి** రీజినల్ మేనేజర్
**ఇర్షాద్ బేగ్** బ్రాంచ్ మేనేజర్
సెల్ :
80740 10854
98854 04140
76720 42522


## మాజీ ఎమ్మెల్యే ఆధ్వర్యంలో రైతు సదస్సు



**ప్రొద్దుటూరు అర్బన్ మేజర్ న్యూస్:** రాజుపాలెం మండలం వెల్లాల గ్రామంలో వెల్లాల దేవస్థానం కళ్యాణ మండపం నందు నంద్యాల వరదరాజుల రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం రాజకీయ పార్టీలకు అతీతంగా జరిగిన రైతు సదస్కు పెద్ద సంఖ్యలో రైతులు హాజం య్యారు. ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే నంద్యాల వరద రాజుల రెడ్డి, సాగునీటి సాధన సమితి అధ్యక్షులు బొజ్జ దశతరామిరెడ్డి, మాజీ ఎంపీపీ నంద్యాల రఘువ రెడ్డి రాయలసీమ సాగునీటి సాధన సమితి కన్వీనర్ సి భాస్కర్ రెడ్డి, భారతీయ కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు సహదేవ రెడ్డి, మాజీ జడ్పిటిసి తోట మహేష్ రెడ్డి వీరు ఈ సమావేశంలో మాట్లాడుతూ ఏ ప్రాంతమైన నివాస యోగ్యంగా ఉండాలంటే, విద్య వైద్య సదుపాయాలు విస్తృతంగా అభివృద్ధి చెందాలంటే, పరిశ్రమల ఏర్పాటు కావాలంటే ఉపాధి ఉద్యోగవకాశాలు యువత పొందాలంటే మనకు నేటి సదుపాయం చాలా ముఖ్యమన్నారు, ఈ అంశం మహిళలు యువత విద్యార్థులు ఉద్యోగస్తులు వ్యాపారస్తులు, ఈ సమాజంలో ప్రతి ఒక్కరు తెలుసుకోవాలి, రైతుల కోసమే నీళ్లు , సంబంధించిన అనుకుంటారు, అన్ని రంగాలకు నీరు అందరికీ అవసరమని సమాజం గుర్తు పెట్టుకోవాలన్నారు. రాయలసీమ సాగునీటి ఇబ్బందులకు పకృతి సహకరించకపోవడం కంటే, రాజకీయ నాయకుల నిర్లక్ష్యంతోనే ఎక్కువ నష్టం జరుగుతుందన్నారు, స్వతంత్ర భారతదేశంలో రాయలసీమకు ఎన్నడు జరుగునంత ద్రోహం కేంద్ర ప్రభుత్వం నిర్ణయాల వల్ల జరుగుతున్నాయని తెలిపారు. నీటి పైన ప్రజా ప్రతినిధులు ఎవరు నోరు మెదప లేదన్నారు, ఎవరో వస్తారని, ఎదురుచూసి మోసపోవడం కంటే ప్రతిఒక్క రాయలసీమ స్వచ్ఛందంగా ప్రతిరైతు ముందుకు రావాలన్నారు, ఇకనైనా ఆలోచిద్దాం రండి.. మన సమస్యల కోల్పోతున్న హక్కుల గురించి ఆలోచించు కొనే బాధ్యత మనందరి పైన ఉన్నది, రాజకీయ పార్టీలు రాయలసీమ సాగునీటి ప్రాజెక్టుల కోసం, వ్యవసాయం ప్రజల బతుకుల పైన రాజకీయ గొడుగు చీకట్లో ఉందన్నారు. నీటి కోసం, నీటి హక్కుల గురించి, తెలుసుకొని కనీసం ఎవరి స్థాయిలో వారు ప్రశ్నించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో రాజుపాలెం, ప్రొద్దుటూరు మండలాల, రైతులు, ప్రజా ప్రతినిధులు, రైతు కూలీలు, తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

## ప్రపంచ శాంతి కోసం ప్రత్యేక ప్రార్థనలు

**కడప మేజర్ న్యూస్:** డివిజన్ కృపా కాలనీలో గల న్యూ నేటివ్ కృపా చర్చిలో ఆదివారం దైవజనులు పాస్టర్ పి.మహేష్, సిస్టర్ శాంతమ్మలు భక్తులతో కలిసి విశ్వశాంతి కోసం ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాస్టర్ పి.మహేష్ మాట్లాడుతూ ప్రపంచంలో ప్రజలంతా ఆధ్యాత్మికంగా ఎదుగుతూ, ఐకమత్యంగా ఆత్మీయంగా ఉండాలని, యువతీ యువకులు చెడు వ్యసనాలకు దూరమై మంచి అలవాట్లతో ఉన్నతంగా ఎదుగుతూ, తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని, దైవచింతనతో ముందుకుపోతూ యేసు క్రీస్తు ఆశీస్సులు పొందుకోవాలని సూచించారు. అదే విధంగా ఆనాటి భక్తులు బైబిల్ లో మోషే, దావీదు, పౌలు, తిమోతి, ఏలీయా లు కూడా ప్రజల కొరకు దేవుణ్ణి ప్రార్థించారని మనం కూడా ప్రార్ధనలు చేస్తూ శాంతి సమాజం నెలకొల్పాలని దైవ వర్తమానం అందించారు. ఈ ప్రార్ధనలకు నగర నలుమూలల నుంచి అనేక మంది భక్తులు హాజరై రాజుల కొరకు, అధికారుల కొరకు, ప్రపంచ ప్రజల క్షేమం కొరకు, వెన్నెముక యైన రైతు సంక్షేమం కొరకు, ఎలాంటి ఘర్షణ వాతావరణం లేకుండా అందరూ మత సామరస్యతతో కలిసి మెలసి జీవించాలని ప్రత్యేక ప్రార్థనలు చేస్తూ సకాలంలో వర్షాలు కురవాలని దేవుని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో పి.రవితేజ, శాంతిరాజు, ఏ.రవి, మహిమ నిరీక్షణ, ఆగస్టీన్, భవనమ్మ, శివమ్మ, చిట్టెమ్మ, ఏ.లీలావతి, పి.రోజా అనేక మంది విశ్వాసులు పాల్గొని ప్రపంచ శాంతి కోసం ప్రత్యేక ప్రార్ధనలు చేశారు.



# విద్యావ్యవస్థలో పనిచేయడం సంతృప్తినిస్తోంది

## ఎంఈఓ వీరారెడ్డికి పదవి విరమణ వీడ్కోలు – వీరారెడ్డి సేవలు అభినందనీయం



**పులివెందుల మేజర్ న్యూస్ :** విద్యా వ్యవస్థలో విశేష సేవలందించి భావిభారత పౌరులను తీర్చిదిద్దే విద్యావ్యవస్థలో పనిచేసే రిటైర్డ్ కావడం ఆత్మసంతృప్తి కలిగిస్తుందని ఆదివారం జరిగినటువంటి పదవి విరమణ సందర్భంగా ఎంఈఓ వీరారెడ్డి పేర్కొన్నారు. వాటిలో భాగంగా ఆదివారం ఒక ప్రైవేట్ ఫంక్షన్ హాల్ నందు నిర్వహించినటువంటి ఎంఈఓ వీరారెడ్డి పదవి విరమణ కార్యక్రమంలో పులివెందుల వేంపల్లి వేమల మండల వ్యాప్తంగా ఉపాధ్యాయులు ఉపాధ్యాయినీలు ఎంఈఓ లు మరియు అధ్యాపక సిబ్బంది పాల్గొని ఎంఈఓ వీరారెడ్డికి ఘనంగా దుశాల్వా గజమాలతో సత్కరించి పదవి విరమణ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మున్సిపల్ ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి ఏపీ సివిల్ సప్లై గంగాధర్ రెడ్డి, కౌన్సిలర్ కోడి రమణ జే సి ఎస్ ఇంచార్జ్ పార్నపల్లి కిషోర్ లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రముఖులు మాట్లాడుతూ ఎంఈఓ వీరారెడ్డి పదవీకాలంలో ఎంతో సౌమ్యుడిగా పేరు ప్రఖ్యాతలు సాధించి, అందరి మన్ననలు పొందడం జరిగిందని, అదేవిధంగా వారి హయాంలో మండల వ్యాప్తంగా అనేక అభివృద్ధి పనులు రూపు దాల్చి ప్రారంభానికి నోచుకోని నేడు వారు కష్టించి అందిస్తున్నటువంటి ఫలాలను విద్యార్థిని విద్యార్థులు వినియోగపరచుకోవడం జరుగుతుందని అన్నారు. వీరారెడ్డి పదవీకాలం స్వర్ణ యుగం లాంటిదని ఆయన హయాంలో పనిచేయడం అందరికీ ఆనందాన్ని కలిగిస్తోందని అన్నారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ టీచర్స్ ఫెడరేషన్ అధ్యక్షులు సి కె వెంకటనాథరెడ్డి, వారి సభ్యులు మరియు మండలాల ఎంఈఓ లు ఆధ్యాపక సిబ్బంది అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు



# రాజంపేట నియోజకవర్గంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జెండాను మరోసారి వేగర వేద్దాం



**రాజంపేట ప్రతినిధి మేజర్ న్యూస్ :** నందలూరు రాజంపేట మండలాల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులతో జిల్లా పరిషత్ చైర్మన్ ఆకేపాటి అమర్ నాథ్ రెడ్డి సోదరుడు ఆకేపాటి అనిల్ కుమార్ రెడ్డి ,శాసనసభ్యులు మేడ వెంకట మల్లికార్జున్ రెడ్డి సోదరుడు మేడ రఘునాథ్ రెడ్డి . ఆదివారం ఉదయం నందలూరు మండలం నాయకులతో ఎమ్మెల్యే కార్యాలయం నందు సమావేశం నిర్వహించడం జరిగింది. తర్వాత రాజంపేట మండల సంబంధించిన నాయకులతో కళాంజలి గార్డెన్ యందు సమావేశం నిర్వహిం చడం జరిగింది. ఈ సందర్భంగా వాళ్లు మాట్లాడుతూ పేదవారికి మేలు జరగాలి పేదవారికి అందరికీ సంతోషంగా ఉండాలి అంటే మరోసారి జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి కావాలి ఇవాళ రాష్ట్రంలో గాని రాజంపేట నియోజకవర్గం లోని అనేక సంక్షేమ పథకాలు ద్వారా పేదలకు అండగా ఉంటున్నారు ఇవాళ అన్ని రకాల వర్గాల వారికి మేలుచేసేజగన్మోహన్ రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిగా చేసుకోవాలని అలాగే రాజంపేట నియోజకవర్గవైయస్సార్‌కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ అభ్యర్థిగా ఆకేపాటి అమర్ నాథ్ రెడ్డిని పార్లమెంట్ అభ్యర్థిగా పెద్దిరెడ్డి మిథున్ రెడ్డిని అత్యధిక భారీ మెజార్టీ గెలిపించుకొని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డికి కానుకగా ఇవ్వాలని వారు అన్నారు. ఈకార్యక్రమంలో రాజంపేట నందలూరు మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మున్సిపల్ చైర్మన్లు, మండల పరిషత్ అధ్యక్షులు, జిల్లా పరిషత్ మెం బర్లు,పార్టీ మండల అధ్యక్షులు, జెసిఎస్ కన్వీనర్లు, మున్సిపల్ కన్వీనర్లు, మున్సిపల్ కౌన్సి లర్స్,సర్పంచులు ఎంపీటీసీలు, మార్కెట్ యార్డ్ చైర్మన్లు, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్లు డీసీఎంఎస్ చైర్మన్, కార్పొరేషన్ డైరెక్టర్లు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



# ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ఆరోగ్యంపై అవగాహన ర్యాలీ




**చెన్నూరు మేజర్‌న్యూస్ :** మండలంలోని రామనపల్లి గ్రామంలో కోటిరెడ్డి ప్రభుత్వ మహిళా కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ వన్ ఆధ్వర్యంలో స్పెషల్ క్యాంపు నిర్వహించారు. అందులో భాగంగా ఆదివారం రామనపల్లె గ్రామంలో విద్యార్థులతో కలిసి హెల్త్ అవేర్నెస్ ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా వాలంటీర్లు గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్లి ప్రజలతో సంభాషించి వారి ఆరోగ్య సమస్యలను తెలుసుకుని మాస్కులను,ఐరన్ టాబ్లెట్లను పంచడం జరిగిందని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వి.సలీం భాష, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ జి.విజయలక్ష్మి దేవి తెలిపారు. ఈ ఆరోగ్య అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు వివిధ వ్యాధుల పట్ల తీసుకోవలసిన జాగ్రత్తల గురించి ఆహార నియమాల గురించి గ్రామీణ ప్రజలకు వివరించారు. ప్రజలు అనారోగ్య సమస్యలకు గురికాకుండా ముందు జాగ్రత్త చర్యగా వేసుకోవలసిన వ్యాధి నిరోధక టీకాల గురించి పరిసరాల పరిశుభ్రత గురించి వివరించారు.



# గ్రంథాలయానికి విద్యాసామాగ్రి వితరణ

## – దాతను ఘనంగా సన్మానించిన గ్రంథాలయ అధికారిణి

**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** పట్టణంలోనే ప్రధాన గ్రంథాలయ శాఖనందు చదవడం మాకిష్టం కార్యక్రమంలో భాగంగా ఆదివారం గ్రంథాలయ పాఠకుడైన వ్యాపారవేత్త నందకిషోర్ విద్యా సామాగ్రిని వితరణగా అందజేశారు. ఈ సందర్భంగా నందకిషోర్ మాట్లాడుతూ రాబోవు పరీక్షలను దృష్టిలో ఉంచుకొని గ్రంథాలయానికి 50 మంది పిల్లలకు అవసరమైన జామెంట్రీ బాక్స్,బుక్స్ పెన్నులను అందించటం జరిగిందన్నారు. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథిలుగా డాక్టర్ రాధిక సైకియాట్రిస్ట్ ఆమె భర్త కిరణ్ కుమార్ మెడికల్ ఆఫీసర్,బి.కొత్తకోట హాజరుకాగా ముఖ్య అతిథిలుగా సహదేవరావు,రిటైర్డ్ కమిషనర్,తిరుపతి రావు రిటైర్డ్ బ్యాంక్ మేనేజర్,ప్రముఖ రచయిత టి.ఎస్.ఎ.కృష్ణమూర్తి,రెడ్డప్ప టీచర్,మధన్ మోహన్ టీచర్ తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా గ్రంథాలయ అధికారిణి ఆర్.వసంత కుమారి మాట్లాడుతూ గ్రంథాలయం అభివృద్ధికి దాతల సహకారం మరువలేనిదన్నారు. గ్రంథాలయానికి వచ్చే పాఠకుల కోసం మెరుగైన కల్పించడం జరిగిందన్నారు. గ్రంథాలయాన్ని పాఠకులు, నిరుద్యోగులు,విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది ప్రమీల,జయమ్మపాఠకులు పాల్గొన్నారు.



# మిట్స్ ఎంసీఏ విద్యార్థుల సేవా గుణం

## – వెలుగు సంస్థకు బియ్యం బస్తాలు,పుస్తకాలు వితరణ



**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** కురబలకోట మండలం,అంగళ్లు సమీపంలో గల మదనపల్లెఇనిస్టిట్యూట్ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (మిట్స్ కళాశాల) ఎం.సి.ఏ విభాగంలో మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థులు మదనపల్లె పట్టణం అమ్మచెరువుమిట్టనందుగలవెలుగుసంస్థకు హెల్పింగ్ హ్యాండ్స్ కార్యక్రమంలో భాగంగా కళాశాల విద్యార్థులు బియ్యం బస్తాలు,నోట్ పుస్తకాలు వితరణ గావించారు. వెలుగు పాఠశాలలో చదువుతున్న 100 మంది విద్యార్థులకు పెన్ను,మెటీరియల్స్,ఆట బొమ్మలు మొదలైనవి అందజేశారు. రూ. 18,650/- విలువైన వస్తువులను బియ్యం బస్తాలు విద్యార్థులు అందజేసినట్లు ఏం.సి.ఏ విభాగాధిపతి డాక్టర్ నవీన్ కుమార్ అన్నారు. ఇందులో భాగంగా చిన్నారులు, వృద్ధులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎం.సి.ఏ విభాగము అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ మరథముత్తు విద్యార్థులు పాల్గొన్నారు

# కాంగ్రెస్ పార్టీ పట్టణ ఉపాధ్యక్షులుగా మహ్మద్ రఫీ



అధ్యక్షుడి చేతులమీదుగా నియామక పత్రాన్ని అందుకుంటున్న దృశ్యం

**రాయచోటి, మేజర్‌న్యూస్:** కాంగ్రెస్ పార్టీ రాయచోటి పట్టణ ఉపాధ్యక్షులుగా పట్టణానికి చెందిన సీనియర్ కార్యకర్త మహమ్మద్ రఫీ నీ నియమించిన అన్నమయ్య డిసిసి అధ్యక్షుడు షేక్ అల్లాబకష్ ఆదివారం తమ పార్టీ కార్యాలయంలో నియామక పత్రాన్ని అందించారు. గత 5 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతూ పార్టీ నిర్వహించే కార్యక్రమాల్లో పాల్గొంటూ పార్టీ బలోపేతానికి విశేష కృషి చేస్తూ పట్టణ,నియోజకవర్గ స్థాయిలలో పార్టీ అభివృద్ధి కోసం కృషి చేస్తున్న రఫీ సేవలు పార్టీకి మరింత అవసరం అని గుర్తించినపార్టీఅధ్యక్షుడుఈమేరకు నిర్ణయం తీసుకున్నారు. ఈ సందర్భంగా మహమ్మద్ రఫీ మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మీడియా చైర్మన్ తులసి రెడ్డి,రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జంగా గౌతమ్, డీసీసీ అధ్యక్షుడు షేక్ అల్లాబకష్,రాష్ట్ర మైనార్టీ విభాగం వైస్ చైర్మన్ కొత్వాల్ మహమ్మద్ రఫీ, జిల్లా మైనార్టీ చైర్మన్ ఆడిటర్ మన్సూర్ అలీ ఖాన్,జిల్లాచీఫ్‌సెక్రెటరీ అమీర్ భాష, పట్టణ అధ్యక్షుడు ఖాదర్ ఖాన్,సెక్రటరీ బషీర్,జిల్లా జనరల్ సెక్రెటరీ మహమ్మద్ అలీ ఖాన్ లకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలుతెలియజేశారు. అలాగెతనపైనమ్మకంతోఇచ్చినఈపదవికి ఎటువంటి విమర్శలు లేకుండా భవిష్యత్తులో పార్టీ అభివృద్ధి కోసం కృషి చేస్తానని ఆయనచెప్పారు. కార్యక్రమంలోరాష్ట్ర మహిళా సెక్రెటరీ రమణి పాల్గొన్నారు.

# వైకాపా నాయకులు చెన్నారెడ్డికి నివాళులర్పించిన ఎమ్మెల్యే రఘురామిరెడ్డి



**దువ్వూరు, మేజర్ న్యూస్:** మండల పరిధిలోని బయనపల్లె గ్రామానికి చెందిన వైకాపా నాయకులు గ్రామ సర్పంచ్ ముదిరెడ్డి నరసింహారెడ్డి తండ్రి చెన్నారెడ్డి ఆదివారం మరణం చెందారు. విషయం తెలుసుకున్న మైదుకూరు శాసనసభ్యులు శెట్టిపల్లె రఘురామిరెడ్డి బయనపల్లె గ్రామానికి వెళ్లి చెన్నారెడ్డి మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అలాగే వారి కుటుంబ సభ్యులను కలిసి మాట్లాడారు. ఎమ్మెల్యే రఘురామిరెడ్డి వెంట ఎంపీపీ కానాల జయచంద్రారెడ్డి, వైకాపా మండల కన్వీనర్ చిరాకి మహబూబ్బాషా, వైకాపా నాయకులు సానేపల్లి కిరణ్ కుమార్ రెడ్డి, శ్రీనివాసులు యాదవ్ పాల్గొన్నారు.

# వసతిగృహాలను సందర్శించిన బి.సి సంక్షేమ సంఘం నాయకులు

**నందలూరు (మేజర్ న్యూస్):** నందలూరు బి.సి బాలుర వసతి గృహాన్ని బి.సి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు దుడం రెడ్డి బాబు,జాతీయ బి.సి సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రచార కార్యదర్శి బద్వేలు గురుమూర్తి నందలూరు బీసీ బాలుర వసతి గృహాన్ని సందర్శించి విద్యార్థుల వసతి సౌకర్యాలను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వసతి గృహంలో విద్యార్థులు ఎవ్వరు కూడ లేకపోవడం అరకొర వసతులతో కూడిన ప్రైవేటు వసతి గృహంలో విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు.ఇన్చార్జి హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ అందుబాటులో లేకపోవడం,రాత్రులలో విద్యార్థులు వసతి గృహంలో నిద్రించకుండా ఇళ్లకు వెళ్లడం లాంటి అనేక సమస్యలు గుర్తించిఆవేదనవ్యక్తంచేశారు. సంబంధిత అధికారులు పై సమస్యల నివారణకు తగుచర్యలు తీసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో కడప నగర బి.సి సంక్షేమ సంఘం అధ్యక్షులు యస్.యం.డి యూసఫ్, పాల్గొన్నారు.


బీసీ గురుకుల హాస్టల్లో మెనూ పరిశీలిస్తున్న దృశ్యం

## ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి పుట్టినరోజు వేడుక


కేక్ కట్ చేస్తున్న కాంగ్రెస్ పార్టీ శ్రేణులు

**రాయచోటి, మేజర్‌న్యూస్:** ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి కె.సి. వేణుగోపాల్ పుట్టినరోజు వేడుకలను డిసిసి అధ్యక్షుడు షేక్ అల్లాబకష్ ఆదివారం తమ పార్టీ కార్యాలయంలో పార్టీ శ్రేణుల మధ్య కేక్ కట్ చేసి ఒకరికొకరు తినిపించుకొని ఎంతో ఆనందంగా, సంతోషంగా, ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేసి వేణుగోపాల్ ఆయురారోగ్యాలతో వంద పుట్టినరోజులు సుఖ సంతోషాలతో జరుపుకోవాలని కోరుకున్నారు. ఏఐసిసి కార్యదర్శి సేవలు పార్టీకి ఎంతో అవసరమని, మరిన్ని సేవలు కాంగ్రెస్ పార్టీకి అందించాలని కోరారు.రాష్ట్ర మైనార్టీ విభాగం వైస్ చైర్మన్ కొత్వాల్ మహమ్మద్ రఫీ, మహిళ విభాగం రాష్ట్ర కార్యదర్శి రమణి,జిల్లా చీఫ్ సెక్రెటరీ అమీర్ భాష, జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు చెన్న కృష్ణ, పట్టణ అధ్యక్షుడు ఖాదర్ ఖాన్,సెక్రటరీ బషీర్,జిల్లా జనరల్ సెక్రెటరీ మహమ్మద్ అలీ ఖాన్ , డీసీసీ సహాయ కార్యదర్శి చాంద్ బాషా, మండల ప్రెసిడెంట్ హాఫిజుల్లా, సద్దాం తదితరులు పాల్గొన్నారు.

# పల్లెపల్లెకి బిజెపి

### గడపగడపకు కమలంకార్యక్రమం- పోతుగుంట రమేష్‌నాయుడు

**రాజంపేట ప్రతినిధి మేజర్ న్యూస్ :** రాజంపేటలోని బిజెపి కార్యాలయంలో కార్యకర్తల సమావేశంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ,నంద్యాల జిల్లా ఇంచార్జ్ పోతు గుంట రమేష్ నాయుడు మాట్లాడుతూ ఈనెల 9,10,11 తేదీలలో పల్లెకపోదాం బిజెపి కార్యక్రమం దేశవ్యాప్తంగా నిర్వహించడం జరుగుతుందని అన్నారు దేశంలో ఉన్న బాధ్యత గల ప్రతి కార్యకర్త కూడా ఆ మూడు రోజులు వారికి కేటాయించిన గ్రామంలో లోకి వెళ్లి పనిచేయాలని ఈ సందర్భంగా వారు తెలియజేశారు నరేంద్ర మోడీ గారు గత పది సంవత్సరాల్లో చేసిన అభివృద్ధి వివిధ సంక్షేమ పథకాలు గూర్చి ప్రతి ఇంటికి వెళ్లి వివరించడమే కాకుండా కేంద్ర ప్రభుత్వం ద్వారా లబ్ధి పొందిన లబ్ధిదారులందరినీ కూడా వ్యక్తిగతంగా కలిసి మోడీ చేసిన అభివృద్ధి గురించి సంక్షేమం గురించి వారికి వివరించి రాబోవు ఎన్నికల్లో బిజెపిని గెలిపించాలని ప్రతి ఓటర్ను కోరాలని ఈ సందర్భంగా వారు తెలియజేశారు. ఇంటింటికీ మోదీ సాందేశాయి గ్రామాం అభివృద్ధి చాంద్ధతే దేశం అభివృద్ధి చెందుతుందని అన్నారు. మోదీ కల - ప్రతి గ్రామాం అభివృద్ధి చాందలినీ వారు పని చేస్తున్నారు, కావున పల్లె పల్లెకు బిజెపి ఇంటింటికి కమలం ఇదే మన ఎన్నికల నినాదంగా ప్రతి ఒక్కరు పని చేయాలని రాష్ట్రంలో ఉన్నటువంటి అవినీతి అసమర్ధ ప్రభుత్వాన్ని కుకటవేలతో ప్రకలించడానికి ప్రతి కార్యకర్త ఒక సైనికుడిగా పనిచేసి ఈ రాష్ట్రంలో ఉన్నటువంటి వైసీపీ ప్రభుత్వాన్ని ఇంటికి సాగనంపడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఈ సందర్భంగా వారు తెలియజేశారు ఈ కార్యక్రమంలో బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్రఅధికార ప్రతినిధి పట్టుపోగుల ఆదినారాయణ పట్టణ ప్రధాన కార్యదర్శి జీకే నాగరాజు పట్టణ కార్యదర్శి పెనుగొండ రమణ పార్లమెంట్ నాయకులు తోట నగేష్ బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పి సూర్యచంద్ర పాల్గొన్నారు



## స్పోర్ట్స్ లో గెలిచిన క్రీడాకారులను అభినందిస్తూ ఆర్థిక సాయం అందించిను పుట్టా సుధాకర్ యాదవ్




**మైదుకూరు మేజర్ న్యూస్ :** ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంలో చాపాడు మండలం అన్నవరం గ్రామ పంచాయతీకి చెందిన అమ్మాయి ల జట్టు ఖోఖో లో నియోజకవర్గస్థాయిలో మొదటి స్థానం ఇదే గ్రామానికి చెందిన అబ్బాయిలు జట్టు ఖోఖో పోటీలలో రెండవ స్థానం నియోజకవర్గస్థాయిలో గెలవడం జరిగినది. గెలిచిన క్రీడాకారులను ప్రోత్సహించే భాగంగా అమ్మాయిలకి నియోజకవర్గ స్థాయిలో మొదటి స్థానం వచ్చినందుకు గాను అమ్మాయి ఖోఖో క్రీడాకారులకు 25000 ఆర్థిక సహాయం అదేవిధంగా అబ్బాయిలు నియోజకవర్గ స్థాయిలో రెండవ స్థానం గెలిచినందు గాను 25 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించి క్రీడాకారులు ప్రోత్సహించారు అంతేకాకుండా భవిష్యత్తులో మరిన్ని క్రీడల్లో బాగా పాల్గొని పథకాలు పొంది నియోజకవర్గానికి మంచి పేరు సంపాదించాలని కోరారు జిల్లా స్థాయిలో రాష్ట్ర స్థాయిలో క్రీడలలో కూడా ఇదేవిధంగా మొదటి స్థానం రావాలని ఆకాంక్షచడం జరిగింది. అమ్మాయిల జట్టు అబ్బాయిల జట్టుకు అందజేసిన ప్రోత్సాహ నిధిని ఆ గ్రామపంచాయతీ లోనీ అభివృద్ధి కార్యక్రమాలకు వాడుకుంటా మని క్రీడాకారులు చెప్పడంతో సుధాకర్ యాదవ్ అభినందించడం జరిగినది. క్రీడాకారులకు ఈ సేవాదుప్రదం ఉండడం చాలా సంతోషకరమని ఇలాగేమరిన్ని బహుమతులు పొందాలని కోరడమైనది.చాపాడు మండల తెలుగుదేశం పార్టీ మండలఅధ్యక్షుడుపల్లవోలుసుధాకర్ రెడ్డి లోకేశ్వర్ రెడ్డి,దువ్వూరు మండల తెలుగుదేశం పార్టీమండల అధ్యక్షుడు బోరెడ్డి వెంకటరమణారెడ్డి పాపినేని రాంబాబు, తాహిర్ హుస్సేన్, అందే శ్రీనివాసులు, నాగేశ్వరరావు,నాగరాజుగడ్డం ప్రసాద్ పాల్గొన్నారు

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించుకోవడం సంతోషకరం



**సిద్దవటం మేజర్‌న్యూస్ :** పూర్వవిద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించుకోవడం సంతోషకరమని సిద్దవటం జెడ్పీ ఉన్నత పాఠశాల ప్రధానో పాధ్యాయుడు శ్రీరాములు అన్నారు. మండలకేంద్రమైన సిద్దవటం జెడ్పీ ఉన్నత పాఠశాలలో ఆదివారం 1994–95 బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం జరిగింది. ఈ సందర్బంగా పూర్వపు విద్యార్థులు పరిచయ కార్యక్రమం నిర్వహించి వారు వారి పిల్లల స్థితి గతులను వివరించారు. అనంతరం జెడ్పీ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీరాములు మాట్లాడుతూ గతంలో ప్రభుత్వ పాఠశాలల్లో క్రమశిక్షణతో కూడిన విద్య ఉండేదని, ఉపాధ్యాయల పట్ల విద్యార్థులకు భయం, భక్తి ఉండేదన్నారు. దీంతో ఎంతో మంది విద్యార్థులు ప్రయోజకులై గొప్ప గొప్ప పదవుల్లో, ఉన్నత స్థానాల్లో కొనసాగుతున్నారన్నారు. ప్రస్తుతం ప్రవేటు పాఠశాలలు ఎక్కువగా ఉన్నాయన్నారు. విద్యా వ్యవస్థలో ప్రస్తుతం వచ్చిన మార్పుల వల్ల విద్యార్థులను దండించలేని పరిస్థితి నెలకొందన్నారు. మారిన టెక్నాలజీ కారణంగా విద్యార్థులు సెల్ ఫోన్లు, ఇంటర్నెట్ లకు అలవాటు పడి, చెడు వ్యాసనాలకు బానిసలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తల్లిదండ్రులు సమాజంలో వారి పిల్లలను క్రమశిక్షణ నేర్పించి మంచి పౌరులుగా తీర్చి దిద్దాలన్నారు. తల్లిదండ్రులు మంచి సంబంధాలు వచ్చాయని చిన్న వయస్సులోనే బాల్య వివాహాలు చేస్తున్నారని అలా బాల్య వివాహాలు చెయ్యడం నేరమన్నారు. పూర్వపు ఉపాధ్యాయులు మర్రి రెడ్డి, సుబ్బరాయుడు, చెన్నయ్య లు మాట్లాడుతూ పూర్వపు విద్యార్థులను కలుసుకోవడం ఆనందంగా ఉందన్నారు. పూర్వపు ఉపాధ్యాయులు మర్రి రెడ్డి, సుబ్బరాయుడు, చెన్నయ్య తో పాటుగా స్థానిక ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీరాములు కు పూర్వపు విద్యార్థులు శాలువా కప్పి పూల మాలతో సన్మానించి గిఫ్ట్ ను అందజేశారు.

## పుట్టా సుధాకర్ యాదవ్ సమక్షంలో 30 కుటుంబాలు వైఎస్ఆర్సిపి నుండి తెలుగుదేశం పార్టీలోకి చేరిక



**దువ్వూరు, మేజర్ న్యూస్:** మండల కేంద్రమైన దువ్వూరు గ్రామానికి చెందిన కోనేటి హరినాథ్ అతని అనుచరులు తిరుమల తిరుపతి దేవస్థానం మాజీ చైర్మన్, మైదుకురు తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ పుట్ట సుధాకర్ యాదవ్ ఆధ్వర్యంలో చేరారు. ఆదివారం ప్రొద్దుటూరు పట్టణంలోని పుట్ట సుధాకర్ యాదవ్ స్వగృహంలో కోనేటి హరినాథ్ తో పాటు కోనేటి విజయ్, కోనేటి పాములేటి, కోనేటి నడిపి, నరసయ్య , నాగరాజు, కోనేటి నరసింహ, కోకల హరినారాయణ ఎనమల రాజ,రాజా రమణయ్య, సొద్దల నాగేంద్ర, అబ్బిరెడ్డి గురివిరెడ్డి, చింతమాను మహానంది, ఉమ్మడి అఖిల్, సుద్దల మురళి, ఎర్రగుంట్ల గుర్రప్ప, బెల్లంకొండ సాయి, బండి రమేష్, దుర్గ మస్తాన్, పుల్లయ్య, సున్నం నరసింహులు, నరేంద్ర, కోనేటి బాలుడు ,పోకల జయన్న, పోకలు గురుశేఖర్ తో పాటువారిఅనుచర వర్గం వైఎస్ఆర్సిపి నుండి తెలుగుదేశం పార్టీలోకి చేరడం జరిగినది.ఈ కార్యక్రమంలో దువ్వూరు మండల తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు బోరెడ్డి వెంకట రమణారెడ్డి ,చాపాడు తెలుగుదేశం పార్టీ మండలఅధ్యక్షుడుపల్లవోలుసుధాకర్ రెడ్డి, పాపినేని రాంబాబు, తాహిర్ హుస్సేన్, అందే శ్రీనివాసులు,నాగేశ్వరరావు,తదితరులు పాల్గొన్నారు

## పుస్తక పఠనంతో ఉజ్వల భవిష్యత్తు సాధ్యమంటున్న రెడ్డి కొట్టాల ఉపాధ్యాయ బృందం



**కాశీనాయన మేజర్‌న్యూస్ :** కాశినాయన మండలం రెడ్డి కొట్టాలగ్రామంలోని ప్రాథమికొన్నత పాఠశాలలోపుస్తక పఠనంతో విద్యార్థుల భవిష్యత్తు ఉజ్వలంగా ఉంటుందని రాష్ట్రపతి అవార్డు గ్రహీత దాదాపీర్,జన విజ్ఞాన వేదిక జిల్లా కార్యవర్గ సభ్యులు ఖాసీం వల్లి తెలిపారు. ఆదివారం కాశినాయన మండలంలోని రెడ్డి కొట్టాల ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యార్థులకు ఉయ్ లవ్ రీడింగ్ కార్యక్రమం నిర్వహించారు. హరిత ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ ఫణి రాజకుమార్ రెడ్డి కొట్టాల ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటుచేసిన గ్రంథాలయంలోని పుస్తకాలను విద్యార్థులు ఉత్సాహంగా చదివారు.ఈ కార్యక్ర మాన్ని జనవిజ్ఞాన వేదిక జిల్లా కార్యవర్గ సభ్యులు ఖాసీం వల్లి పరిశీలించారు. ఈ సందర్భంగా ఖాసీం వల్లి విద్యార్థులతో మాట్లాడుతూ ఉయ్ లవ్ రీడింగ్ కార్యక్రమంలో భాగంగా కథలు, పాట లు తదితర పోటీలునిర్వహించిబహుమతులు అందజేస్తానన్నారు. పుస్తక పఠనం తో సంభాషణ చాతుర్యం పెరుగుతుందన్నారు.పుస్తక పఠనంతో భవిష్యత్తులో విద్యార్థులు ట్రబుల్ షూటర్స్‌గా తయారవుతారన్నారు. హరిత ఫౌండేషన్ ఏర్పాటు చేసిన గ్రంథాలయంలోని ప్రతి పుస్తకాన్ని విద్యార్థులు చదవాలన్నారు. పాఠశాలలో గ్రంథాలయాన్ని ఏర్పాటు చేసిన హరిత ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ ఫణి రాజకుమార్ కు రాష్ట్రపతి అవార్డు గ్రహీత దాదా పీర్, విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు.

# అభివృద్ధి సంక్షేమమే జగనన్న ధ్యేయం

## – కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి

**వేంపల్లె మేజర్ న్యూస్:** అభివృద్ధి, సంక్షేమమే రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ధ్యేయమని కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం మండలంలోని రామిరెడ్డిపల్లి గ్రామంలో రూ. 9.60 కోట్ల వ్యయంతో నూతనంగా నిర్మించిన బ్రిడ్జి, బైపాస్ రోడ్డు, గ్రామ సచివాలయం, రైతు భరోసా కేంద్రం, వైయస్సార్ హెల్త్ క్లినిక్ సెంటర్ లను పాడా ఓఎస్డి అనిల్ కుమార్ రెడ్డి, ఆర్టీసీ చైర్మన్ మల్లికార్జునరెడ్డి, మాజీ డిసిసి బ్యాంకు చైర్మన్ తిరుపాల్ రెడ్డిలతో కలిసి ఎంపి ప్రారంభించారు. అనంతరం స్థానిక ఎంపీటీసీ చంద్రఓబుల్ రెడ్డి తనసొంత స్థలంలో ఏర్పాటుచేసిన వైయస్సార్ విగ్రహాన్ని వారు ఆవిష్కరించారు. ఆ గ్రామ ప్రజలు, మహిళలు హారతులు పట్టి పూలమాలలతో ఎంపి అవినాష్ రెడ్డిని ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎంపీ అవినాష్ రెడ్డి మాట్లాడుతూ గాంధీజీ కలలుగన్న గ్రామ స్వరాజ్యమే లక్ష్యంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పాలన సాగిస్తున్నారన్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా మన రాష్ట్రంలో వాలంటీర్ల వ్యవస్థను తీసుకువచ్చి ఇంటి ముంగిటకే సంక్షేమ పథకాలు అమలు చేస్తూ దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నారన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఇంటి వద్దకే సంక్షేమ పథకాలు అందిస్తున్న ఘనత సీఎం జగన్ కు మాత్రమే దక్కిందన్నారు. గత టిడిపి ప్రభుత్వ హయాంలో జన్మభూమి కమిటీల పేరుతో ప్రభుత్వ పాలనను భ్రష్టు పట్టించారని... ప్రస్తుతం టిడిపి నేతలు వాలంటీర్ల వ్యవస్థపై లేని ఆరోపణలు చేయడం హాస్యాస్పదమన్నారు. కులమతాలకు అతీతంగా ప్రభుత్వ పథకాలాన్ని అర్హులైన పేదలందరికీ అందాలనే సదాశయంతో సీఎం జగనన్న వాలంటీర్ల వ్యవస్థను తీసుకొచ్చారన్నారు. వైఎస్ఆర్సిపి ప్రభుత్వంలో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు చూసి ఓర్వలేక పోతున్నారని.. టిడిపి నేతలు తమ ఉనికిని చాటుకునేందుకు నీచ రాజకీయాలకు పాల్పడుతున్నారని ఆయన విమర్శించారు. ప్రతిపక్షాల కుట్రలను తిప్పి కొట్టాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. అంతేకాకుండా గ్రామాల్లోని ప్రతి పేదవాడికి కార్పొరేట్ వైద్యం అందాలనే లక్ష్యంతో వైఎస్ఆర్ హెల్త్ క్లినిక్ లను ఏర్పాటు చేశారన్నారు. గత టిడిపి హయాంలో రైతులకు గిట్టుబాటు ధరలేక, దిగుబడి రాక ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి ఉండేదనీ, ఇప్పుడు అలాంటి పరిస్థితి లేదని రైతులకు ఇచ్చిన మాట ప్రకారం రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతులకు గిట్టుబాటు ధర కల్పిస్తూ.. వారికి నాణ్యమైన ఎరువులు, విత్తనాలు, పంటల బీమా, ఇన్పుట్ సబ్సిడీ తదితర వాటిని కల్పిస్తోందన్నారు. అనంతరం ఆ గ్రామంలోని సమస్యలపై ప్రజల వద్ద నుంచి అర్జీలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటిసి ఎమ్. రవికుమార్ రెడ్డి, వైకాపా మండల కన్వీనర్లు కె.చంద్ర ఓబుల్ రెడ్డి, సాంబశివారెడ్డి, రఘునాథ్ రెడ్డి, జేసిఎస్ మండల కన్వీనర్ ఆర్.శ్రీనివాసులు, వేంపల్లె ఎంపిపి ఎన్. లక్ష్మిగాయిత్రీ, మాజీ సొసైటీ అధ్యక్షుడు యల్లారెడ్డి, సర్పంచులు రాంప్రసాద్ రెడ్డి, జగన్నాథ్ రెడ్డి, మాజీ సర్పంచ్ ఆంజనేయరెడ్డి, ఆర్ఎల్వీ ప్రసాద్ రెడ్డి, కడప ఆర్డీవో ధర్మ చంద్రారెడ్డి, ఆర్,బి ఇఇ సిద్ధారెడ్డి, వైఎస్ఆర్సిపి నాయకులు వేల్పుల రామలింగేశ్వరరెడ్డి, రాజారెడ్డి, శ్రీనివాసరెడ్డి, రాఘవరెడ్డి, రామకృష్ణారెడ్డి, ఓబుల్ రెడ్డి, వెంకటరామిరెడ్డి, భాస్కర్ రెడ్డి, మండల స్థాయి అధికారులు తదితర ఎంపీటీసీలు, నాయకులు, కార్యకర్తలు,అభిమానులుపెద్ద ఎత్తున పాల్గొన్నారు.





# మదనపల్లెలో జయహో బీసీ సదస్సు గ్రాండ్ సక్సెస్

## – రానున్న ఎన్నికల్లో బిసిల సత్తా చాటాలని నేతల పిలుపు



**మదనపల్లె,మేజర్న్యూస్ :** అన్నమయ్య జిల్లా, మదనపల్లె పట్టణంలో ఆదివారం జరిగిన జయహో బిసి కార్యక్రమం జయప్రదమైంది. తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో బిసిలు కదం తొక్కారు.స్థానిక చౌడేశ్వరి సర్కిల్ నుండి మదనపల్లె నియోజకవర్గ టిడిపి కార్యాలయం వరకు జయహో బీసీ కార్యక్రమంలో భాగంగా నియోజక వర్గం ఇంచార్జి మాజీ ఎమ్మెల్యే దొమ్మలపాటి రమేష్ ఆధ్వర్యంలో భారీ సంఖ్యలో బిసిలు ప్రదర్శనగా సమావేశానికి చేరుకొన్నారు. ఆదివారం మదనపల్లి నియోజకవర్గ కార్యాలయం నందు మదనపల్లె రూరల్ మండలం,మదనపల్లె పట్టణ జయహో బీసీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మదనపల్లె మాజీ శాసనసభ్యులు,నియోజకవర్గ ఇంచార్జి దొమ్మలపాటి రమేష్,యువ నాయకులు దొమ్మలపాటి యశశ్వి రాజ్,జనసేన నాయకులు శ్రీరామ రామాంజనేయులు,దారం హరిప్రసాద్, టిడిపి బిసి సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు తులసి తుల సిధర్ నాయుడు,మోడెం సిద్ధప్ప,అన్నమయ్య జిల్లా అధ్యక్షులు సురేంద్ర యాదవ్, మదనపల్లి నియోజకవర్గం అధ్యక్షులు ముసలికుంట నాగయ్య,బెస్త సాధి కార సమితి జిల్లా అధ్యక్షులు దుర్గాప్రసాద్, మదనపల్లి పట్టణ అధ్యక్షులు భవాని ప్రసాద్, ఉపాధ్యక్షులు యర్రబల్లి వెంకటరమణ రెడ్డి,చేనేత సంఘం నాయకులు బొమ్మిశెట్టి పురుషోత్తం,డ్యాన్స్ రెడ్డెన్న,ముద్దిమడుగు రామ్మూర్తి,కంచెర్ల మల్లికా ర్జున నాయుడు,తట్టి వేణుగోపాల్ రెడ్డి,గురునాథ్ యాదవ్,చెంద్రాయుడు,సికిందర్ తదితరులు హాజరయ్యారు.ఈ సందర్భంగా దొమ్మలపాటి రమేష్ మాట్లాడుతూ బిసిలందరు ఐకమత్యంగా ఏకతాటిపైకి వచ్చి తెలుగుదేశం పార్టీని రానున్న ఎన్నికల్లో గెలిపించుకోవాలనిపిలుపునిచ్చారు.తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి బీసీలకు వెన్ను దన్నుగా నిలిచిందని గుర్తు చేశారు.రాష్ట్ర ప్రభుత్వం నేటికీ 13 లక్షల కోట్లు అప్పులు చేసి కొంత భాగం మాత్రమే పేదలకు పంచి మిగిలినది పక్కదారి పట్టించారని విమర్శించారు.దేశంలో రాజధాని లేని రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ మాత్రమేన న్నారు.రానున్న 70 రోజుల్లో ప్రతి ఒక్క కార్యకర్త సైనికుడై పార్టీ కోసం శ్రమించాలని,అప్పుడే పార్టీ విజయం సాధించిఅధికారంలోకి వస్తుందన్నారు. అనంతరం జనసేన నాయకులు శ్రీరామ రామాం జనేయులు మాట్లాడుతూవైకాపాపాలనలో బీసీలకు ఒరిగిందేమీ లేదన్నారు.బీసీలను అణగ దొక్కిన త్వరలో జరగబోయే ఎన్నికల్లో వైకాపా ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని,టిడిపి–జనసేనఓటమిఅభ్యర్థి గెలుపునకు కృషి చేయాలని పిలుపునిచ్చారు.బిసి నాయకులు మాట్లాడుతూ బీసీలు అంటే బ్యాక్వర్డ్ కాస్ట్ కాదని బ్యాక్బోన్ క్యాస్ట్ అని స్పష్టం చేశారు. తెలుగుదేశం పార్టీ అంటే బీసీలని,బీసీలు వుండే పార్టీతెలుగు దేశంమాత్రమేనన్నారు.బీసీల సంక్షేమం అభివృద్ధి చేసే ఏకైక పార్టీ తెలుగుదేశం మాత్రమే నని,చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయితేనే బీసీలకలలుసాకారంఅవుతాయని పేర్కొ న్నారు.ఈ కార్యక్రమంలో పెద్దఎత్తున మదనపల్లె రూరల్మం డలం పట్టణబీసీనాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# భావితరాలలకు మార్గదర్శకుడు చంద్రబాబు

## ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి చంద్రబాబు తోనే సాధ్యం – బీటెక్ రవికి ఘనస్వాగతంతో పలికిన అక్కుల గారి విజయ్ కుమార్



**పులివెందుల రూరల్ మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ అభివృద్ధితో భావితరాలకు మార్గదర్శకంగా నిలిచేది చంద్రబాబు మాత్రమేనని వైకాపా హయాంలో అన్ని రంగాలు అధోగతి పాలు కావడం జరిగిందని బాబుకి షూరిటీ భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమంలో పులివెందుల టిడిపి ఇంచార్జ్ బీటెక్ రవి పేర్కొన్నారు. ఆదివారం పులివెందుల పట్టణ పరిధిలోని రోటరీ పురం నందు బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమాల్లో భాగంగా రోటరీ పురానికి చేరుకున్నటువంటి టిడిపి ఇన్చార్జి బీటెక్ రవికి తెలుగుదేశం ప్రధాన కార్యదర్శి అక్కులు గారి విజయ్ విజయ్ ఆధ్వర్యంలో ఘనస్వాగతం పలికారుఈకార్యక్రమాల్లోభాగంగా టిడిపి మేనిఫెస్టోను ఇంటింటికి తిరుగుతూ ప్రస్తుత ప్రభుత్వ తీరును వాటి వైఫల్యాలను తెలియజేస్తూనే తెలుగుదేశం అధికారంలోకి వస్తే చేపట్టబోయే అభివృద్ధి పనుల గురించి మరి ముఖ్యంగా అమ్మకు వందనంకార్యక్రమంద్వారా మహిళలను ప్రాధాన్యతనిస్తూ చేపట్టబోయే సంక్షేమ పథకాలను వివరిస్తూ రానున్న సార్వత్ర ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ సైకిల్ గుర్తుకు ఓటు వేసి పట్టం కట్టి వైకాపా అసమర్ధ పాలనకు చరమగీతం పాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బ్రాహ్మణపల్లి వెంకట్రామిరెడ్డి, నల్లగారి భాస్కర్ రెడ్డి, నాగరాజు, మా భాష, కొరియర్ ప్రసాద్, ఖాసిం వలి, తూగుట్ల మధు ,తూగుట్ల రాఘవరెడ్డి, ఇతర టిడిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు

# బలిజ కులస్తులు ఆర్థికంగా, సామాజికంగా, విద్యాపరంగా ముందుకు ఎదగాలి

## ఏపీ స్టేట్ కాపునాడు రాష్ట్ర అధ్యక్షులు విపి. నారాయణస్వామి రాయల్



**కడప మేజర్ న్యూస్ :** గ్రేటర్ రాయలసీమ లో బలిజ కులస్తులు దాదాపు 36 లక్షల మంది ఉన్నారు.ఈ బలిజ కులస్తులు ఆర్థికంగా, సామాజికంగా, విద్యాపరంగా ఎంతో వెనుకబడి ఉన్నారు.వారందరు ముందుకు ఎదగాలని ఆంధ్రప్రదేశ్ కాపునాడు రాష్ట్ర అధ్యక్షులు విపీ. నారాయణస్వామి అన్నారు.ఆదివారం ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ ఈ ఆరు జిల్లాల బలిజలందరూ త్వరలో ఒక సమావేశం జరుపుటకు నిశ్చయించు ఉన్నామన్నారు. అలాగే ఏపీ స్టేట్ కాపునాడు తన కమిటీని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఇందులో భాగంగా గ్రేటర్ రాయల సీమ అధ్యక్షులుగా గాజులపల్లి సుబ్బరాయుడు, గ్రేటర్ రాయలసీమ ప్రధాన కార్యదర్శిగా అబ్బిశెట్టి వెంకటేశ్వర్లు, వైయస్సార్ కడప జిల్లాకు అధ్యక్షులుగా నాగేల్ల సుబ్బనరసింహులు లకు నియామక పత్రాలు అందజేయడం జరిగిందన్నారు. ఈ ఆరు జిల్లాల అధ్యక్షులు కలుపుకొని గ్రామ, మండల, జిల్లా అధ్యక్షుల తో గ్రేటర్ రాయలసీమ మహాసభ ను జరుపుటకు త్వరలో నిర్ణయిస్తామని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో కాను పూరి కృష్ణమూర్తి, యు. వెంకటసుబ్బయ్య, అను గోలు సురేష్ పాల్గొన్నారు

# ప్రజలందరికి గంగమ్మ తల్లి ఆశీస్సులు నిండుగా కలగాలి



**వీరబల్లి మేజర్న్యూస్ :** అన్నమయ్య జిల్లా వీరబల్లి మండలం మట్లి పంచాయితీ మట్లి వడ్డీ పల్లెలో శ్రీ గంగమ్మ తల్లి కి ఆదివారం గ్రామస్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ పూజా కార్యక్రమాలకు ఆ గ్రామ సర్పంచ్ నాగార్జున ఆచారి తో పాటు నాయకులు కార్యకర్తలు భక్తులు. పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు అదేవిధంగా ప్రతి ఏడాది ఫిబ్రవరి నెలలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తామని గ్రామస్తులు తెలిపారు ఈ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన వారికి అమ్మవారి ఆశీస్సులు అన్నివేళలా ఉంటాయని అనుకున్న కోరికలు తక్షణమే తీరుతాయని కావున ప్రతి ఒక్కరు అమ్మవారిని దర్శించుకుని కోరికలు తీర్చుకోవాలని గ్రామస్తులు తెలిపారు అదే విధంగా ఆలయ అభివృద్ధి కోసం ఎవరైనాదాతలు సహకారం ఎంతో ముఖ్యమని తెలిపారు ఆదివారం ఉదయం నుండిఅమ్మవారికివేదపండితులచే ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం విచ్చేసిన భక్తులకు అన్నదాన కార్యక్రమాలు కూడా ఏర్పాటు చేశారు అమ్మవారి దర్శనం కోసం వందలాది మంది అమ్మవారిని దర్శించుకున్నారు.

# మనిషికి ఆకలి తీర్చడం పుణ్యకార్యం

## శ్రీ వెంకటలక్ష్మి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అన్నదానం..

**కడప మేజర్న్యూస్ :** కొంతమందికైనా ఆకలి తీర్చాలి అనే గొప్ప సంకల్పంతో కాజీపేటలో గుడి, చర్చి, మసీదుల దగ్గర ఉన్న అభాగ్యులకు శ్రీ వెంకటలక్ష్మి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అన్నదానం చేయడం జరిగింది, వారం వారం అన్నదాన కార్యక్రమంలో భాగంగా ఆదివారం మహమ్మద్ హుస్సేన్, వీర ప్రసాద్, శివారెడ్డి, సునీల్, నవనీశ్వర్ రెడ్డి, సుదర్శన్ రెడ్డి, పెంచలయ్య సభ్యులతో కలిసి శ్రీ వెంకటలక్ష్మి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కూన ఈశ్వర్ రెడ్డి అన్నం ప్యాకెట్స్ పంచడం జరిగిందని తెలిపారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి మనిషి కష్టపడేది ఆకలి కోసమే కానీ అభాగ్యులైన వారి పరిస్థితి ఎలా అని, కొంతమందికైనా ఆకలి తీర్చాలి అని మా ట్రస్ట్ శ్రీ వెంకటలక్ష్మి చారిటబుల్ తరపున అన్నదానం చేయడం జరిగిం దన్నారు, సేవ దృక్పథంతో కార్యక్రమాల్లో భాగంగా అన్నదాన కార్యక్రమం చేయడం జరిగిందని పేర్కొన్నారు, ప్రతి ఒక్కరూ మనకున్న దాంట్లో మరొకరికి సహాయపడాలని ఆయన తెలిపారు, అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి నా అభినందనలు కృతజ్ఞతలు అన్నారు..







# రానున్న ఎన్నికలలో వైసిపికి ఓటమి తప్పదు

## -భూపేష్ రెడ్డి

**యర్రగుంట్ల మేజర్ న్యూస్:** మండల పరిధిలోని ఎం వి రాయలసీమ ధర్మల్ పవర్ ప్రాజెక్ట్ నందు ఆదివారం బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించిన జమ్మలమడుగు తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి రామిరెడ్డి నాయకులు యువకులతో కలిసి ప్రతి ఇంటికి వెళ్లి ఆప్యాయంగా పలకరిస్తూ చంద్రబాబు ప్రవేశపెట్టిన మినీ మేనిఫెస్టోలోని అంశాలను వివరిస్తూ కరపత్రాలను అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సీఎం జగన్మోహన్ రెడ్డి రాష్ట్ర ప్రజలకు ఏమి చేయకపోగా ఎన్నికలు సమీపిస్తున్న ఏదో రకంగా ప్రజలను మభ్యపెట్టి కోట్లు దండుకోవాలని సిద్ధం పేరుతో సభలు నిర్వహిస్తున్నారని, ఎన్ని చేసినా రాష్ట్ర ప్రజలు వైసిపి ప్రభుత్వాన్ని తరిమి కొట్టి తెలుగుదేశం జనసేన పార్టీలతో కూడిన ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు సంసిద్ధంగా ఉందన్నారు. ఎన్నికలలో ముద్దులు పెట్టి అందలమెక్కిన జగన్మోహన్ రెడ్డి కి రానున్న ఎన్నికలలో పిడుగులు తప్పన్నారు. జమ్మలమడుగు నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ జెండాను ఎగరవేసి చంద్రబాబుకు గిఫ్టుగా ఇచ్చి నా సత్తా చాటెందుకు సంసిద్ధంగా ఉన్నామన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఇంచార్జ్ జయరాం రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి రమణారెడ్డి, మండల తెలుగుదేశం పార్టీ బాధ్యులు మోహన్ రెడ్డి,సుధాకర్ రెడ్డి, జనసేన పార్టీ కన్వీనర్ జగదీష్ సుబ్బరాయుడు, రంగనాయకులు శ్రీనివాసులు, రమణయ్య (మాజీ ఎంపీటీసీ) తెలుగుదేశం పార్టీ జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# వందల మంది ఒకేసారి వస్తే రిజిస్ట్రేషన్ ఎలా చేస్తారు

## -సర్వర్ పని చేయక టిక్కెట్లు -సబ్ రిజిస్టర్ గురుస్వామి



**అన్నమయ్య బ్యూరో, మేజర్ న్యూస్:** అన్నమయ్య జిల్లా రాయచోటిలోని సబ్ రిజిస్టర్ కార్యాలయం వద్ద ఆదివారం జగనన్న కాలనీలోని లబ్ధిదారులు ఒక్కసారిగా రిజిస్ట్రేషన్ కోసం రావడంతో కార్యాలయం ఒక్క సారిగా దద్దరిల్లి పోయింది. రాష్ట్ర ప్రభుత్వం జగనన్న కాలనీ వాసులకు రిజిస్ట్రేషన్లు చేయాలని ఆదేశాలు ఇవ్వడంతో గ్రామపంచాయతీ, గ్రామాల్లోని వార్డులోని సచివాలయాలలో రిజిస్ట్రేషన్ చేయాల్సి ఉండగా అక్కడ సచివాలయాల్లో కొందరికి అవగాహన లోపం కారణంగా రిజిస్ట్రేషన్లు చేయలేకపోవడంతో అందరిని రాయచోటిలోని సబ్ రిజిస్టర్ కార్యాలయం వద్దకు వెళ్ళమని చెప్పడంతో ఒక్కసారిగా వందలాదిమంది లబ్ధిదారులు కార్యాలయం చుట్టూ ముట్టారు దీంతో సబ్ రిజిస్టర్ కార్యాలయంలో సిబ్బంది ఏమీ చేయలేక వచ్చిన లబ్ధిదారులను చూసి అవాక్కయ్యారు. ఇంత మందికి ఒకేసారి చేయాలంటే ఎలా చేస్తారు విడతల వారీగా రావచ్చు కదా అని సబ్ రిజిస్టర్ సిబ్బంది చెప్తున్నారు. రోజుకు కొందరు చొప్పున వచ్చినా చేసేవారని దీనికి తోడు సర్వర్ కూడా పని చేయకపోవడం లబ్ధిదారులకు శాపంగా మారింది. ఏది ఏమైనా సెలవుదినం రోజు సిబ్బంది ఇబ్బందులు తప్పలేదు రాయచోటి సబ్ రిజిస్టర్ కార్యాలయం వద్ద నెలకొన్న ఉద్రిక్తత వాతావరణం స్థలాల రిజిస్ట్రేషన్ కోసం సబ్ రిజిస్టర్ కార్యాలయాన్ని చుట్టుముట్టిన జగనన్న కాలనీల లబ్ధిదారులు. వందలాది మంది లబ్ధిదారుల కార్యాలయానికి చేరుకోవడంతో కిక్కిరిసిపోయిన కార్యాలయ ఆవరణ%శీ% చంటి బిడ్డల తోవచ్చిన తల్లులు వాలంటరీల తప్పిదం వల్ల తలెత్తిన సమస్య సక్రమంగా పనిచేయని సర్వర్లు తలలు పట్టుకుంటున్న సబ్ రిజిస్ట్రారు కార్యాలయ సిబ్బంది.

సూర్య
పాఠకులకు విజ్ఞప్తి

సూర్య పత్రికకు ప్రజలే మార్గదర్శకులు. నేటి దినపత్రిక సూర్యలో ప్రచురితమయ్యే కథనాలు, వార్తలు మీకు నచ్చిన, నచ్చని అంశాలను ఎప్పటికప్పుడు మా దృష్టికి తీసుకువస్తే మేము వార్తలను మరింత ఆసక్తికరంగా తీర్చిదిద్దడానికి వీలవుతుంది.

9885404140 ఫోన్ నెంబర్‌కు ప్రతి రోజూ ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల మధ్య మీ అభిప్రాయాలు తెలియజేయవచ్చు. మీరు చెప్పేది క్లుప్తంగా సూటిగా పద్ధతిగా వుండాలి. ఇప్పటికే చాలా మంది పంపుతున్న విమర్శలు, సూచనలు మాకు బాగా ఉపయోగప డుతున్నాయి. వారందరికీ కృతజ్ఞతలు.

అభిప్రాయాలు పంపదలిస్తే...

ప్రజా స్పందన, నేటి దినపత్రిక సూర్య
వైఎస్ఆర్ కడప, అన్నమయ్య జిల్లాలు
8074010854,9885404140
ఈ నెంబర్లకు సంప్రదించండి

విలేఖరులు కావలెను

17 సంవత్సరాలుగా వెలువడుతున్న ప్రముఖ తెలుగు దినపత్రికలో పనిచేయడానికి మండల, నియోజకవర్గ, జిల్లా స్థాయిలో విలేఖరి, ఆర్.సి. ఇన్‌చార్జి, స్టాఫ్ రిపోర్టర్‌గా పని చేయడానికి వెంటనే దరఖాస్తు చేసుకోండి.

కడప జిల్లా
కడప నియోజకవర్గంలో
కడప సిటీ, క్రైం
టౌన్, అర్బన్
జమ్మలమడుగు నియోజకవర్గంలో
జమ్మలమడుగు అర్బన్,
మైలవరం,
పెద్దముడియం

ప్రొద్దుటూరు నియోజకవర్గంలో
ప్రొద్దుటూరు రూరల్, అర్బన్
మైదుకూరు నియోజకవర్గంలో
చాపాడు, ఖాజీపేట,
బీ మఠం
బద్వేలు నియోజకవర్గంలో
బద్వేలు ఆర్సీ ఇన్‌చార్జ్
బద్వేలు టౌన్

అన్నమయ్య జిల్లా
రాయచోటిలో
రాయచోటి క్రైం, సంబేపల్లి
పీలేరు నియోజకవర్గంలో
గుర్రంకొండ
రాజంపేట నియోజకవర్గంలో
ఒంటిమిట్ట, వీరబల్లి
ఓబులవారిపల్లి, పెనగలూరు

మదనపల్లి నియోజకవర్గంలో
మదనపల్లి రూరల్, అర్బన్, క్రైం,
రామసముద్రం
తంబళ్లపల్లె నియోజకవర్గంలో
పిటియం
కడప వైఎస్సార్, అన్నమయ్య జిల్లాలలో
అన్ని కేంద్రాల్లో
పని చేయడానికి ఆసక్తి కలిగిన
అనుభవజ్ఞులైన వారు సంప్రదించ వచ్చును.

సూర్య
యన్.ఆరీఫ్ అలి రీజినల్ మేనేజర్
ఇర్షాద్ బేగ్ బ్రాంచ్ మేనేజర్
సెల్ :
80740 10854
98854 04140
76720 42522

# మాజీ ఎమ్మెల్యే ఆధ్వర్యంలో రైతు సదస్సు



**ప్రొద్దుటూరు అర్బన్ మేజర్ న్యూస్:** రాజుపాలెం మండలం వెళ్లాల గ్రామంలో వెళ్లాల దేవస్థానం కళ్యాణ మండపం నందు నంద్యాల వరదరాజుల రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం రాజకీయ పార్టీలకు అతీతంగా జరిగిన రైతు సదస్సు పెద్ద సంఖ్యలో రైతులు హాజం య్యారు. ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే నంద్యాల వరద రాజుల రెడ్డి, సాగునీటి సాధన సమితి అధ్యక్షులు బొజ్జ దశరథరామిరెడ్డి, మాజీ ఎంపీపీ నంద్యాల రఘువ రెడ్డి రాయలసీమ సాగునీటి సాధన సమితి కన్వీనర్ సి భాస్కర్ రెడ్డి, భారతీయ కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు సహదేవ రెడ్డి, మాజీ జడ్పిటిసి తోట మహేష్ రెడ్డి వీరు ఈ సమావేశంలో మాట్లాడుతూ ఏ ప్రాంతమైన నివాస యోగ్యంగా ఉండాలంటే, విద్య వైద్య సదుపాయాలు విస్తృతంగా అభివృద్ధి చెందాలంటే, పరిశ్రమల ఏర్పాటు కావాలంటే ఉపాధి ఉద్యోగవకాశాలు యువత పొందాలంటే మనకు నేటి సదుపాయం చాలా ముఖ్యమన్నారు, ఈ అంశం మహిళలు యువత విద్యార్థులు ఉద్యోగస్తులు వ్యాపారస్తులు, ఈ సమాజంలో ప్రతి ఒక్కరు తెలుసుకోవాలి, రైతుల కోసమే నీళ్లు , సంబంధించిన అనుకుంటారు, అన్ని రంగాలకు నీరు అందరికీ అవసరమని సమాజం గుర్తు పెట్టుకోవాలన్నారు. రాయలసీమ సాగునీటి ఇబ్బందులకు పకృతి సహకరించకపోవడం కంటే, రాజకీయ నాయకుల నిర్లక్ష్యంతోనే ఎక్కువ నష్టం జరుగుతుందన్నారు, స్వతంత్ర భారతదేశంలో రాయలసీమకు ఎన్నడు జరుగునంత ద్రోహం కేంద్ర ప్రభుత్వం నిర్ణయాల వల్ల జరుగుతున్నాయని తెలిపారు. నీటి పైన ప్రజా ప్రతినిధులు ఎవరు నోరు మెదప లేదన్నారు, ఎవరో వస్తారని, ఎదురుచూసి మోసపోవడం కంటే ప్రతిఒక్క రాయలసీమ స్వచ్ఛందంగా ప్రతిరైతు ముందుకు రావాలన్నారు, ఇకనైనా ఆలోచిద్దాం రండి.. మన సమస్యల కోల్పోతున్న హక్కుల గురించి ఆలోచించు కొనే బాధ్యత మనందరి పైన ఉన్నది, రాజకీయ పార్టీలు రాయలసీమ సాగునీటి ప్రాజెక్టుల కోసం, వ్యవసాయం ప్రజల బతుకుల పైన రాజకీయ గొడుగు చీకట్లో ఉందన్నారు. నీటి కోసం, నీటి హక్కుల గురించి, తెలుసుకొని కనీసం ఎవరి స్థాయిలో వారు ప్రశ్నించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో రాజుపాలెం, ప్రొద్దుటూరు మండలాల, రైతులు, ప్రజా ప్రతినిధులు, రైతు కూలీలు, తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

# ప్రపంచ శాంతి కోసం ప్రత్యేక ప్రార్థనలు

**కడప మేజర్ న్యూస్:**డివిజన్ కృపా కాలనీలో గల న్యూ నేటివ్ కృపా చర్చిలో ఆదివారం దైవజనులు పాస్టర్ పి.మహేష్, సిస్టర్ శాంతమ్మలు భక్తులతో కలిసి విశ్వశాంతి కోసం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాస్టర్ పి.మహేష్ మాట్లాడుతూ ప్రపంచంలో ప్రజలంతా ఆధ్యాత్మికంగా ఎదుగుతూ, ఐకమత్యంగా ఆత్మీయంగా ఉండాలని, యువతీ యువకులు చెడు వ్యసనాలకు దూరమై మంచి అలవాట్లతో ఉన్నతంగా ఎదుగుతూ, తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని, దైవచింతనతో ముందుకుపోతూ యేసు క్రీస్తు ఆశీస్సులు పొందుకోవాలని సూచించారు. అదే విధంగా ఆనాటి భక్తులు బైబిల్ లో మోషే, దావీదు, పౌలు, తిమోతి, ఏలీయా లు కూడా ప్రజల కొరకు దేవుణ్ణి ప్రార్థించారని మనం కూడా ప్రార్థనలు చేస్తూ శాంతి సమాజం నెలకొల్పాలని దైవ వర్తమానం అందించారు. ఈ ప్రార్థనలకు నగర నలుమూలల నుంచి అనేక మంది భక్తులు హాజరై రాజుల కొరకు, అధికారుల కొరకు, ప్రపంచ ప్రజల క్షేమం కొరకు, వెన్నెముక యైన రైతు సంక్షేమం కొరకు, ఎలాంటి ఘర్షణ వాతావరణం లేకుండా అందరూ మత సామరస్యతతో కలిసి మెలసి జీవించాలని ప్రత్యేక ప్రార్థనలు చేస్తూ సకాలంలో వర్షాలు కురవాలని దేవుని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో పి.రవితేజ, శాంతిరాజు, ఏ.రవి, మహిమ నిరీక్షణ, ఆగస్టీన్, భవనమ్మ, శివమ్మ, చిట్టెమ్మ, ఏ.లీలావతి, పి.రోజా అనేక మంది విశ్వాసులు పాల్గొని ప్రపంచ శాంతి కోసం ప్రత్యేక ప్రార్థనలు చేశారు.



## వృద్ధురాలికి అంత్యక్రియలు నిర్వహించిన మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్



**జమ్మలమడుగు మేజర్ న్యూస్:** జమ్మలమడుగు మండల పరిధిలోని పెద్దండలూర్ గ్రామంలో నివాసం ఉంటున్న చెన్నమ్మ(70) అనే వృద్ధురాలు మరణించగా అంత్యక్రియలు నిర్వహించడానికి బంధువులు ఎవరు రాకపోవడంతో స్థానికులు మే ఐ హెల్ప్ ఫౌండేషన్ ఫౌండర్ లక్ష్మణ్ రావు ని సంప్రదించగా వారు వెంటనే స్పందించి ఆదివారం ఉదయం 11:30 లకు హిందు స్మశాన వాటికలో హిందూ సంప్రదాయం ప్రకారంగా అంతిమ సంస్కరణలు నిర్వహించారు. ఇటువంటి గొప్ప కార్యక్రమానికి చేయూత అందించిన ఫౌండేషన్ ఫౌండర్ మోరే లక్ష్మణ్ రావు, సిఇఓ మల్లికార్జున, (ఫౌండేషన్ టౌన్ ప్రెసిడెంట్)సుబహాన్, మునింధ్ర,శ్రీకాంత్, వల్లి తదితరులకు కృతజ్ఞతలు తెలిపారు. మా శ్రీఅమ్మ శరణాలయం లోని వృద్ధులకు సహాయం చేయదలచిన ఎవరైనా దాతలు ఉంటే తమను సంప్రదించ వలసిందిగా కోరుచున్నాము.

## సుబ్బారెడ్డి మరణం అత్యంత బాధాకరం



**మైదుకూరు మేజర్ న్యూస్:** తెలంగాణ రాష్ట్రంలోని మిర్యాలగూడ సాగర్ సిమెంట్ సీనియర్ జనరల్ మేనేజర్,చాపాడు మండలం, లక్ష్మిపేటకు చెందిన దువ్వూరు మండలం చల్ల బసాయపల్లె కు చెందిన మాజీ సర్పంచ్ సంఘన హరినాథ్ రెడ్డి (హరి ) భావ మాజీ సర్పంచ్ సంఘన లక్ష్మి రెడ్డి (చల్ల భసాయపల్లె లక్ష్మనుడు)అల్లుడు భూమిరెడ్డి సుబ్బారెడ్డి శనివారం మిర్యాలగూడ లో గుండె జబ్బు తో ఆకస్మికంగా మృతి చెందారు. భూమిరెడ్డి సుబ్బారెడ్డి మృతదేహాన్ని చల్లబసాయపల్లెలోని వారి స్వగృహానికి తీసుకొచ్చారు. వెంకటసుబ్బారెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, దువ్వూరు మండలం సింగిల్ విండో మాజీ అధ్యక్షుడు తుమ్మల మస్తాన్ రెడ్డి లు చల్ల బసాయి పల్లెలోని వారి స్వగృహంలో సుబ్బారెడ్డి మృతదేహం పై పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటించి తీవ్ర సంతాపం వ్యక్తపరిచారు. కుటుంబం సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పి ఓదార్చారు. మంచి మనిషి నిగర్వి సుబ్బారెడ్డి మరణస్త్ర అత్యంత బాధాకరమని వ్యాఖ్యానిస్తూవారి కుటుంబానికి కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి ధైర్యం, స్థైర్యాన్ని, మనోనిబ్బరాన్ని ఇవ్వాలని రెడ్య%శీ% సోదరులు ప్రార్థించినట్లు తెలిపారు.

## వీసీకే పార్టీ ఆధ్వర్యంలో సామాజిక సత్యాగ్రహం

**- సంఘీభావం తెలిపిన వివిధ పార్టీల నాయకులు**



**మదనపల్లె,మేజర్ న్యూస్ :** పట్టణంలోని స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట వీసీకే పార్టీ నాయకులు పీటీఎం శివప్రసాద్ ఆధ్వర్యంలో సామాజిక సత్యాగ్రహం నిర్వహించారు. ఈ సత్యాగ్రహానికి టిడిపి నాయకులు షాజహాన్ బాషా,ఆర్.జె.వెంకటేష్, నాదెళ్ల విద్యాసాగర్,నాగూర్ వలి,గండికోట గణేష్,జనసేన నాయకులు గంగారపు రాందాస్ చౌదరి,అడపా సురేంద్ర,కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎస్.రెడ్డి సాహెబ్,వై.సురేంద్ర రెడ్డి,మహబూబ్ పీర్,మీనా కుమారి,వాల్మీకి సంఘం ఏపీ అధ్యక్షులు పులి శ్రీనివాసులు,సిపిఐ నాయకులు కే.మురళి,సిపిఎం నాయకులు పి.శ్రీనివాసులు తదితరులు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వ పాలనలో అన్నివర్గాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ఎస్సీ,ఎస్టీ,బడుగు,బలహీన వర్గాలకు తీవ్ర అన్యాయం జరిగిందన్నారు. పేదల భవిష్యత్తు కోసం పెత్తందారీ ప్రభుత్వంపై నిరసన పేరిట పీటీఎం శివప్రసాద్ సత్యాగ్రహం చేపట్టడం మంచి పరిణామమన్నారు. ఆయన స్వతహాగా రాజకీయాలపై ఎంత అవగాహన కలిగిన నాయకుడన్నారు. ఆయన వేటి కోసం సత్యాగ్రహం నిరసన చేపట్టారో అవన్నీ న్యాయపరమైన సమస్యలేనన్నారు.

## మత్స్యకార సొసైటీ ఉమ్మడి జిల్లాల అధ్యక్షులుగా జీవి రత్నం

**- శుభాకాంక్షలు తెలిపిన బెస్త సాధికార కమిటీ జిల్లా అధ్యక్షుడు దుర్గాప్రసాద్**

మదనపల్లె,మేజర్ న్యూస్ : మత్స్యకార సొసైటీ ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షులుగా మూడవసారి ఎకగ్రీవంగా ఎన్నికైన అధ్యక్షులు జీవి రత్నంకు బెస్త సాధికార కమిటీ అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు దుర్గాప్రసాద్ శుభాకాంక్షలు తెలిపారు. ఆదివారం అయన మదనపల్లిలో బెస్త సాధికార కుటుంబ సభ్యులతో కలసి ఆయన మాట్లాడుతూ ప్రతి ఎన్నికల్లో బెస్తల సంక్షేమం,అభివృద్ధికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తూ మూడవసారి ఏకగ్రీవంగా విజయం సాధించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఇదే స్ఫూర్తితో బెస్తల సంక్షేమానికి అత్యధిక ప్రాధాన్యత ఇవ్వడమే కాకుండా వారి అభివృద్ధికి పెద్దపేట వేయాలని ఆకాంక్షించారు. మత్స్యకార సొసైటీలలో మచ్చలేని నాయకుడిగా గుర్తింపు పొందిన ఈయన భవిష్యత్తులో మరిన్ని పదవులు అలంకరించా లన్నారు. ఇదే విధంగా రానున్న ఎన్నికల్లో తెలుగు దేశం పార్టీ విజయం కోసం చంద్రబాబును ముఖ్యమంత్రిని చేసు కోవడానికి సమన్వయంతో పని చేద్దామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు చుక్క విజయ్ కుమార్, ముదిమడుగు రామ్మూర్తి, భాస్కర్,రెడ్డప్ప, జయకుమార్, మల్లికార్జున,మురళి, కృష్ణ మూర్తితోపాటు బెస్త సాధికార కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



# గణేష్ రాయల్స్ ఎంసిసి క్రికెట్ ట్రోఫీ ప్రొద్దుటూరు కైవసం





**మైదుకూరు మేజర్ న్యూస్:** మైదుకూరు పట్టణంలోని పెప్సీ గ్రౌండ్స్ లో మైదుకూరు క్రికెట్ క్లబ్ గణేష్ రాయల్స్ వారి ఆధ్వర్యంలో జనవరి 21 నుండి ఏర్పాటుచేసిన ఉమ్మడి కడప జిల్లా స్థాయి క్రికెట్ పోటీలలో ఎంసిసి క్రికెట్ ట్రోఫీని ప్రొద్దుటూరు పట్టణానికి చెందిన సుశాంత్ లెవెన్ జట్టు కైవసం చేసుకుంది. ఉమ్మడి కడప జిల్లా నుండి 36 టీములు ఈ పోటీలలో పాల్గొనగా ప్రొద్దుటూరు సుశాంత్ లెవెన్ జట్టు మైదుకూరు డ్రింకర్స్ లెవెన్ జట్టు ఫైనల్ కు చేరుకోగా ఆదివారం జరిగిన ఫైనల్ మ్యాచ్ లో ప్రొద్దుటూరు ప్రశాంత్ లెవెన్ జట్టు విజయం సాధించి ట్రోఫీని కైవసం చేసుకుంది. ఫైనల్లో మ్యాచ్లో విజయం సాధించి ట్రోఫీని పొందిన ప్రొద్దుటూరు సుశాంత్ లెవెన్ జట్టుకు 50వేల 16 రూపాయలను మైదుకూరు ఆర్యవైశ్య సభ అధ్యక్షులు సూరిశెట్టి ప్రసాద్ గుప్తా 50వేల రూపాయలను అందించగా ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయ మాజీ డైరెక్టర్ ఏపీ రవీంద్ర విజేతలకు అందించారు. రన్నర్స్‌గా నిలిచిన మైదుకూరు డ్రింకర్స్ లెవెన్ జట్టుకు ధనపాల సందీప్ రాయల్ 30 వేల 16 రూపాయలను అందించారు. ఈక్రికెట్ పోటీలను విజయవంతంగా జరగడానికి సహకరించిన ప్రముఖ న్యాయవాది కామనూరు శ్రీనివాసులు, ఏపీ గ్రంథాలయ మాజీ డైరెక్టర్ ఏపీ రవీంద్ర, పాశం మారుతి లను మైదుకూరు క్రికెట్ క్లబ్ క్రికెట్ ట్రోఫీ నిర్వాహకులు సునీల్,నారాయణ, గోవిందు, గంగులు, రాజా, భాష,జస్వంత్‌లు సత్కరించారు.

## ఫెస్టివల్ అవార్డు లో ఉత్తమ దర్శకుడుగా జాకట్ రమేష్

**కడప మేజర్ న్యూస్ :** తిరుపతి మహతి ఆడిటోరియం నందు ఇంటర్నేషనల్ ఫిలిం ఫెస్టివల్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ తిరుపతి 2024 ఫిలిం ఫెస్టివల్ అవార్డ్స్ లో ఉత్తమ దర్శకుడు విభాగంలో నందమూరి తారకరత్న హీరోగా నటించిన సారధి చిత్రంకు గాను దర్శకుడు జాకట రమేష్ ప్రముఖుల చేత అత్యున్నత పురస్కారాన్ని ఆదివారం అందుకున్నారు. దర్శకుడు జాకట రమేష్ మాట్లాడుతూ నేను తీసుకున్న ఈ అవార్డు వెనకాల నందమూరి తారకరత్న కష్టం ఎంతో ఉందని, నేను కొత్త డైరెక్టర్ అయినప్పటికీ ఆయన ప్రోత్సాహం మాటల్లో చెప్పలేనని, ఆయన ఈరోజు మా మధ్య ఉన్నంటే ఎంతో సంతోషపడేవారని, ఎంతో బాధపడుతూ చెప్పారు. అలాగే ఈ సినిమాలో నటించిన నటీనటులు మరియు టెక్నీషియన్లు,కూడా వారి శక్తికి మించి ఈ సినిమాకు సపోర్ట్ చేశారు ,వారి అందరికి కూడా కృతజ్ఞుండని చెప్పుకొచ్చారు. మా ప్రతిభ ను గుర్తించిన ఇఫ్మా కమిటీ అధ్యక్షులకుప్రత్యేక ధ్యవాదాలు. దర్శకుడు జాకట రమేష్ చిన్నచిన్న లఘు చిత్రాలను తీస్తూ ఎన్నో అవార్డును కూడా సొంతం చేసుకొని ఈరోజు జిల్లాలోని చాలామంది కళాకారులతో పాటు నందమూరి వంశంలో అయినటువంటి తారకరత్న ని హీరోగా పెట్టి సారధి అనే స్పోర్ట్స్ కథాంశంతో ఈ సినిమాను తెరకెక్కించారుఈ చిత్రంలో ప్రస్తుత పాఠశాల పరిస్థితులకు చదువు ఒక్కటే ముఖ్యం కాదు, గేమ్స్, స్పోర్ట్స్ కూడా చాలా అవసరం అని చక్కటి కథాంశాన్ని ఎంచుకొని ఎంతోమంది విమర్శకుల ప్రశంసలు అందుకున్నాడు. 2020 సంవత్సరంలో కడప జిల్లా 72 మంది కళాకారులతో రదేరా అనే చిత్రం ను అతి తక్కువ బడ్జెట్లో చిత్రీకరించి ఎన్నో వడి దుడుకుల మధ్య సినిమా రిలీజ్ చేసి ప్రముఖ రచయిత, దర్శకుడు ఎస్ఎస్ రాజమౌళి తండ్రి విజయేంద్ర ప్రసాద్ చేతుల మీదుగా ప్రశంసలు కూడా అందుకున్నాడు తను తీసిన సినిమాలకు తనతో పాటు తన స్నేహితులు, నరేష్ యాదవ్, కృష్ణమూర్తి ,సిద్దేశ్వర రావు నిర్మాతలుగా ప్రోత్సహించడంతో జిల్లాలోని ఎంతో మంది కళాకారులకు సినిమా రంగంలో ఒక స్థానం కల్పిస్తున్నందుకు ఎంతో మంది హర్షం వ్యక్తం చేశారు. తొందర్లోనే సారధి చిత్రం ఒక ప్రముఖ ఓటీటీ కంపెనీతో విడుదల చేయడానికి చర్చలు జరుగుతున్నాయి.




## మిట్టా చెన్నారెడ్డిని పరామర్శించిన రెడ్యం సోదరులు

**మైదుకూరు మేజర్ న్యూస్:** మైదుకూరు నియోజకవర్గం లోని దువ్వూరు మండలం, గుడిపాడు లోని మా సమీప బంధువు మిట్టా చెన్నారెడ్డి తీవ్ర అనారోగ్యం తో వివిధ ఆసుపత్రులలో చికిత్స పొంది గుడిపాడు లోని వారి స్వగృహం లో విశ్రాంతి తీసుకుంటున్నారు. వెంకట సుబ్బారెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, దువ్వూరు సింగల్ విండో మాజీ అధ్యక్షులు తుమ్మల మస్తాన్ రెడ్డి లు గుడిపాడులోని వారి స్వగృహం లో చెన్నారెడ్డి ని పరామర్శించి ఆరోగ్య పరిస్థితి ని అడిగి తెలుసుకున్నారు. త్వరిత గతిన కోలుకోవాలని వారు ఆకాంక్షించారు.



## అధికారుల తప్పిదమా? విలేకర్ల అత్యుత్సాహమా?

**-ఓట్లు మార్పులు చేర్పులు చేయకముందే కొందరి విలేకరుల అత్యుత్సాహమా...!**

**కడప మేజర్ న్యూస్:** ఆదివారం ఒక పత్రికలో "తప్పులకు చోటు – మృతులకు ఓట్లు" అనే హెడ్లైన్ తో ప్రచురితమైన ఒక వార్తలో తన పేరు తన భార్య పేరు రావడంపై సీకే దీన్నే మండలం కొత్త రోడ్డులోని మదరస వద్ద నివాసం ఉంటున్న సయ్యద్ మోహిద్దీన్ తీవ్రంగా విరుచుకుపడ్డారు. గతంలో తాము కడప పట్టణం రవీంద్ర నగర్ లోని తన అక్క బావల ఇంటిలోనే నివాసం ఉండే వారమని అక్కడే చాలా సంవత్సరాలు నివాసం ఉంటూ రవీంద్ర నగర్ లోని తాను తన భార్య జకియాబీ రవీంద్ర నగర్ లోనే ఓటు హక్కు కలిగి ఉండేవారమని వారు తెలిపారు కానీ గత కొన్ని సంవత్సరాలుగా రవీంద్ర నగర్ లోని తన అక్క బావల ఇంటి నుండే బయటికి వచ్చేసి సీకే దీన్నే మండలం కొత్త రోడ్డులోని మదరస వద్ద నివాసం ఉంటున్నామని అందువలన తాము ఫారం–8 ని ద్వారా రవీంద్ర నగర్ లోని తమ ఓటుని సీకే దీన్నే మండలంలోకి మార్చుకోవడం జరిగిందని తెలిపారు. ఫారం–8 ద్వారా తాము తమ ఓటుని సీకే దీన్నే మండలంలోకి మార్చుకున్నాము అనడానికి రుజువుగా తమ సయ్యద్ మొహిద్దిన్ రిఫరెన్స్ నెంబర్ s0113008c2401241200033 అని, తన భార్య జగియాభి ఫారం–8 రిఫరెన్స్ నెంబర్ s0112608c2312231200008 అని ఎవరైనా తాము చెప్పేది అబద్ధమని అనిపిస్తే వెళ్లి పరిశీలించుకోవచ్చని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇది అధికారుల తప్పిదమా లేక కొందరి విలేఖరుల అత్యుత్సాహమో తెలియదు గాని చేర్పులు చేయకముందే కొందరు విలేకరులు ఇలా తన పేరు తన భార్య పేరు రాసి దొంగ ఓట్లు అని చెప్పడం ఏంటని వారు ప్రశ్నించారు. పేపర్లో రాసేముందు గమనించాలి కొత్త లిస్టా పాత లిష్ట ఇది అని తర్వాత పేపర్లో ప్రకటన ఇవ్వాలి ఎవరో చెప్పారు ఇచ్చేశారు అంటే సరియైన కాదు. రెవెన్యూ అధికారులకు ఎలక్షన్ అధికారులకు ఇచ్చే ముందు ఆలోచించాలి ఏ లిస్టు ఇస్తున్నాము విలేకరులకు అని ఆలోచించాలి ప్రజలు చెప్పేస్తేనే పాత లిస్టు పెట్టడం పెద్ద పని కాదు ఆలోచించి పెట్టాలి ఏ పేపర్ అయినా కూడా. సాక్షదారులతో పెట్టాలి ప్రతి ప్రకటనలు వార్తలు ఏదైనా గాని, దీనిపైన ముఖ్యంగా అధికారులు గమనించాలి ప్రజల మాట విని మోసపోవద్దండి దయచేసి.